సంపుటము - I
నెం. 6

24 మార్చి, 1998,
మంగళవారము,
(శక సం. 1920,
చైత్రం - 3).

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక


| | | | పేజీ నెం. |
|---|---|---|---|
| 1. | ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు. | .. | 547 |
| 2. | జీరో అవర్. | .. | 573 |
| 3. | సభా సమక్షంలో ఉంచిన పత్రములు. | .. | 613 |
| 4. | అర్జీల సమర్పణ. | .. | 614 |
| 5. | ముఖ్యమంత్రిగారి ప్రకటన : మైక్రోసాఫ్ట్ వేర్ డెవలప్ మెంటు సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పరచుట గురించి. | .. | 617 |


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ
ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది
1998.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | |
|---|---|
| సభాపతి | : శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : శ్రీ పి. చంద్రశేఖర్ |
| | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| | శ్రీ కర్రా సుబ్బారెడ్డి |
| | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : శ్రీ సి. వెంకటేశన్ |
| కార్యదర్శి | : శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| సంయుక్త కార్యదర్శులు | : శ్రీ బి.వి. శర్మ |
| | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |
| ఉప కార్యదర్శులు | : శ్రీ కె. తుల్జానందసింగ్ |
| | శ్రీ అహమద్ అతావుల్లా |
| | శ్రీమతి టి. అంజనిబాయి |
| | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | శ్రీ డి.వి. డెవిడ్ జ్ఞానకన్ |
| సహాయ కార్యదర్శులు | : శ్రీ ఖాజా మొయినుద్దీన్ |
| | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | శ్రీ షైకూర్ రెహమాన్ అన్సారి |
| | శ్రీ ఆర్. అంజయ్య |
| | శ్రీ సయ్యద్ అహమద్ |
| | శ్రీ ఎస్.వి. రామిరెడ్డి |
| | శ్రీమతి వి. జయకుమారి |
| | శ్రీమతి ఇందిరాగాంధి |
| | శ్రీ పి. కాశిరాజు |
| | శ్రీ కె. హరినారాయణరావు |
| | శ్రీ పి. వెంకటరామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : శ్రీ ఎస్. రాజ సదారామ్ |

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

### (పదమూడవ సమావేశము : ఆరవ రోజు)

---

మంగళవారము, మార్చి 24, 1998

---

(సభ ఉదయం 9·00 గంటలకు సమావేశమైనది)

(గౌ॥ ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

### ప్రశ్నలు — వాగ్రూప సమాధానములు

### శ్రీకాకుళం జిల్లాలోని సంగం గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుట

51—

*7181— సర్వశ్రీ టి· భద్రయ్య (పాలకొండ), డి· అమృతరామయ్య,(ఇచ్ఛాపురం), సూర్యనారాయణ (శ్రీకాకుళం):— పర్యాటక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) శ్రీకాకుళం జిల్లా, వీరఘట్టం మండలంలోని సంగం గ్రామం వద్ద మూడు నదులు కలియుచున్న విషయం వాస్తవమేనా;

(ఆ) పుణ్య క్షేత్రమైన సంగం వద్ద శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయం వున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఆ ప్రదేశాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధిపరచాలను ప్రతిపాదన ఏదైనా కలదా; ఈ విషయమై తీసుకున్న చర్యలెవ్వి?

సమాచార, పౌర సంబంధాల శాఖమంత్రి (శ్రీ టి· సీతారాం):— (అ) అవునండి·

(ఆ) అవునండి·

(ఇ) అన్ని జిల్లా కలక్టర్ల ఆధిపత్యంలో జిల్లా పర్యాటక అభివృద్ధి సంఘాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సంఘం ఒక యాక్షన్ ప్లాన్‌ను రూపొందించి గుర్తించిన ప్రదేశాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుంది. శ్రీకాకుళం జిల్లాలోని వంగర మండలం, సంగంను కూడా యాక్షన్ ప్లాన్‌లో పొందుపరచడం జరిగింది. ఈ ప్రాంతం వేగావతి, స్వర్ణముఖి, నాగావళి అనే మూడు నదుల మధ్యకలదు. అందుకే దీనిని సంగం అని పిలుస్తారు. ఇక్కడ సంగమేశ్వర స్వామి ఆలయం కలదు. శివరాత్రి సందర్భంగా ఇక్కడ పెద్ద ఉత్సవం జరుగుతుంది. జిల్లా కలక్టర్ నుండి రిపోర్ట్ వచ్చిన వెంటనే సంగం గ్రామం పర్యాటక స్థలంగా అభివృద్ధి చేయబడును.

శ్రీ టి. భద్రయ్య:— అధ్యక్షా, మీద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. గతంలో కూడా 1985 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు బాబూఖాన్‌గారు పర్యాటక శాఖమంత్రిగా వున్నారు. అప్పుడు కూడా మా జిల్లాలో పర్యాటక కేంద్రాలుగా గుర్తింపబడిన వాటిని అభివృద్ధి చేయలేదు. వంగర గ్రామంలో మూడు నదుల కలయిక అయిన సంగం ఉంది. ప్రతి సంవత్సరం అక్కడకు జిల్లా నలుమూలలనుండి ప్రజలు వచ్చి అక్కడి సంగమేశ్వర స్వామిని దర్శించుకొంటారు. మొన్న జరిగిన బడ్జెట్ సెషన్లో కూడా ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి తెచ్చాను. శ్రీకాకుళం జిల్లాలో అనేక పర్యాటక స్థలాలు వున్నప్పటికీ వాటిని గుర్తించి అభివృద్ధి చేయలేదు. ఈ బడ్జెట్‌లో పర్యాటక శాఖకు 45 కోట్లు కేటాయించామని అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో వున్న పర్యాటక కేంద్రాలన్నింటిని 1998-99 యాక్షన్ ప్లాన్‌లో చేర్చారా అని మంత్రిగారిని మీద్వారా అడుగుతున్నాను.

శ్రీ టి. సీతారాం:— అధ్యక్షా, పర్యాటక రంగానికి మునుపు ఎన్నడూ ఇవ్వనంత ప్రాధాన్యత ఈ ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. దీంట్లో భాగంగానే బడ్జెట్‌లో అధిక మొత్తం కేటాయించడం జరిగింది. ఇంతవరకు జిల్లావారీగా టూరిజంకు సంబంధించి ఎటువంటి ఎడ్మినిస్ట్రేటివ్ చెక్ లేకుండా పోయింది. కనుకనే జిల్లా కలక్టర్లను కమిటీ ఛైర్మన్లుగా పెడుతూ జిల్లాలో వున్న టూరిజం బ్యాక్‌గ్రౌండ్‌తో మొత్తం రిపోర్టు సబ్మిట్ చేయాలని కోరాము. శ్రీకాకుళం జిల్లాలోని సంగంను కూడా యాక్షన్ ప్లాన్‌లో చేర్చాము. వీటికి మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని మొట్టమొదటగా మా ప్రభుత్వం కోరడం జరిగింది. యాక్షన్ ప్లాన్ అమలుచేసే చోట బ్యాక్‌గ్రౌండ్ అడిగాము. శ్రీకాకుళం జిల్లానుండి ఇంకా రిపోర్టు రావలసి ఉంది. వచ్చిన వెంటనే అభివృద్ధి చేయడానికి అన్ని విధాలా చర్యలు తీసుకొంటామని తెలియచేస్తున్నాను.

శ్రీ డి. అచ్యుత రామయ్య:— అధ్యక్షా, ఈ సంగం గ్రామంలో ఒక శివాలయం ఉంది. ఈ సంగమేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికోసం ఏమయినా గ్రాంటు ఇస్తున్నారా? తెలుకుంచి గ్రామానికి స్పైబీరియా నుండి పక్షులు రావడం జరుగుతుంది కాబట్టి దీనిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తారా అని మీద్వారా అడుగుతున్నాను.

శ్రీ టి. సీతారాం:- అధ్యక్షా, సంగమేశ్వర స్వామి టెంపుల్ అభివృద్ధి అంటే అది ఎండోమెంట్స్ క్రిందకు వస్తుంది. అది పవిత్రమయిన స్థలం, అరుదయిన ప్రదేశం మూడు నదులు అక్కడ కలుస్తాయి. ఎంతో పవిత్రత ఉంద కాబట్టి ఆ స్థలాన్ని దేశ విదేశాలనుండి వచ్చి సందర్శిస్తున్నారు. దానిని టూరిజం క్రింద అభివృద్ధి చేస్తాము. సంగమేశ్వర స్వామి దేవస్థానాన్ని ఎండోమెంట్స్ వారు టేకప్ చేయాలి. ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని తేలుకుంచికి సైబీరియా నుండి పక్షులు రావడం జరుగుతుంది. టూరిజం యాక్షన్ ప్లాన్‌లో బర్డ్ శాంక్చుయరీ ఏర్పాటు చేస్తున్నాము కాబట్టి ఇది కూడా ఇన్‌క్లూడ్ చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ:- అధ్యక్షా, ఎంప్లాయిమెంట్ ఇన్‌కం జనరేషన్ పొటెన్షియాలిటీ పెంచడానికి to enhance the living standards of that area సంబంధించి 47 కోట్లు కేటాయించి జిల్లా కలక్టర్లను రిపోర్టు అడిగామని అన్నారు. వారు ప్రభుత్వానికి గైడ్‌లైన్స్ ఇచ్చారా? ఆ జిల్లాలో కళింగపట్నం పాతపోర్టు ఉండేది. శ్రీకాకుళం జిల్లాలో అనేకరకాలయిన పర్యాటక స్థలాలు ఉన్నాయి. హ్యూవాన్ స్వాంగ్ సాలిహుండం వచ్చారు. ఈ ప్రాజెక్టును తయారుచేసి చర్యలు తీసుకొంటున్న సందర్భంగా శ్రీకాకుళం జిల్లాకు తీసుకొన్న చర్యలు ఏమిటి?

శ్రీ టి. సీతారాం:- అధ్యక్షా, మనం టూరిజంను ఒక ఇండస్ట్రీగా గుర్తించడం జరిగింది. దీనిని ప్రయారిటీ సెక్టారుగా కూడా గుర్తించడం జరిగింది. దీంట్లో భాగంగా టూరిజంను కొన్ని సర్క్యూట్లుగా డివైడ్ చేశాము. హోలీ సర్క్యూట్, బుద్ధిస్ట్ సర్క్యూట్, పోర్ట్స్, మాన్యుమెంట్స్ ఒక సర్క్యూట్‌గాను, బర్డ్స్ శాంక్చుయరీ, వైల్డ్ యానిమల్ శాంక్చుయరీ, న్యాచురల్ బ్యూటీ, వాటర్ ఫాల్స్ లేక్స్ ఒక సర్క్యూట్‌గా డివైడ్ చేశాము. శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి వారు అడిగిన సాలిహుండం బుద్ధిస్ట్ సర్క్యూట్ క్రిందకు వస్తుంది. దేశవిదేశాలనుండి ఎంతోమంది బౌద్ధ భిక్షువులు ఈ స్థలాన్ని సందర్శించడం జరిగింది. ప్రభుత్వం దీనిని కొంత అభివృద్ధి చేస్తే బుద్ధిస్టులనుండి కొంత సహాయం అందచేయగలమని వారు అన్నారు. మన రాష్ట్రంలో వున్న అన్ని బుద్ధిస్ట్ కేంద్రాలను అభివృద్ధి చేయడం జరుగుతుంది. అందులో సాలిహుండం కూడా ఉంది. కళింగపట్నం పోర్టు చాలా పురాతనమయినది. దీనికి టూరిజంనుండి నిధులు కేటాయిస్తున్నాము. డిటైల్డ్ మోడల్స్‌కు పర్టిక్యులర్స్ అడిగాము. వచ్చిన వెంటనే దీనిమీద కూడా చర్య తీసుకుంటాము. అరసవెల్లి, శ్రీకూర్మం, శ్రీముఖలింగం దేవస్థానాలను కూడా హోలీ సర్క్యూట్‌లో చేర్చడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తమద్వారా మనవిచేస్తున్నాను.

## చలనచిత్ర పరిశ్రమ తరలింపు

52-

*6397- సర్వశ్రీ మాకినేని పెదరత్తయ్య (పత్తిపాడు), ముక్కు కాశిరెడ్డి (కనిగిరి), పి. కేశవ్ (ఉరవకొండ):- హోం, సినిమాటోగ్రఫీ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) చలనచిత్ర పరిశ్రమ మద్రాసునుండి మన రాష్ట్రానికి పూర్తిగా తరలివచ్చినదా;

(ఆ) లేనిచో, అందుకు గల కారణములెవ్వి?

హోం, సినిమాటోగ్రఫీ శాఖమంత్రి (శ్రీ ఎ. మాధవరెడ్డి):– (అ) అవునండి.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి (వనపర్తి):– అధ్యక్షా, ఫిలిం ఇండస్ట్రీ హైదరాబాదుకు తరలివచ్చిందా అంటే అవును అన్నారు. ఇటీవల భారతదేశంలోని బొంబేలో ఫిలిం ఇండస్ట్రీ కొంత అన్‌రెస్ట్‌గా వుందని మనకు తెలుస్తోంది. అటువంటి పరిస్థితిలో మరి ఫిలిం ఇండస్ట్రీ బొంబేనుండి హైదరాబాదుకు తరలివచ్చే అవకాశం ఉందా? ఇప్పుడు వున్న స్టూడియోలలో రామోజీ ఫిలిం స్టూడియో చాలా అద్భుతమైనది. దీనితోపాటు స్టూడియో నిర్మాణానికి పర్మిషన్ కోరుతూ ఎవరయినా అప్లికేషన్ పెట్టుకున్నారా? షూటింగ్‌లకు పర్మిషన్ విషయంలో ఇబ్బందిగా ఉందని తరచు పత్రికలలో వస్తున్నది. దీనిని లిబరలైజ్ చేయాలని ప్రభుత్వానికి ఏదయినా అప్లికేషన్ వచ్చిందా? ఎటువంటి కంప్లయింట్ అయినా
9-10 ఉ. ఉందా? ఇతర స్టేట్స్‌లో వున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కాని, ఇన్‌సెంటివ్ కానీ మన రాష్ట్రంలో కంపేర్ చేస్తే మనం ఎక్కువ ఇస్తున్నామా, లేక తక్కువ ఇస్తున్నామా అనేది తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు చంద్రశేఖరరెడ్డిగారు చెప్పినట్లుగా, హిందీ పిక్చర్స్ కూడా మన రాష్ట్రంలో ప్రొడ్యూస్ చేయడానికి ముందుకు వస్తున్నారు. అదే విధంగా దేశవ్యాప్తంగా చూస్తే అన్ని రాష్ట్రాలకంటే మన ఆంధ్ర రాష్ట్రంలోనే ఫిలిమ్స్ ఎక్కువ ప్రొడ్యూస్ చేయడం జరుగుతోంది. ఫిలిమ్ ప్రొడ్యూస్ చేయడానికి కావలసిన వసతుల గురించి అడిగారు. మన రాష్ట్రంలో అటువంటి వసతులున్నాయి. స్టూడియోలు 6 వున్నాయి, ఔట్ డోర్ యూనిట్స్ 13, డబ్బింగ్ థియేటర్లు 8, రికార్డింగ్ అండ్ రీ-రికార్డింగ్ థియేటర్లు 3, లాబొరేటరీలు 3, ఎడిటింగ్ యూనిట్లు 16, వున్నాయి. రామోజీ స్టూడియో చాలా పెద్దఎత్తున రావడం, మన రాష్ట్రానికి అది ఒక మాన్యుమెంటు. ఏది ఏమైనా రాయితీల విషయానికి వచ్చినపుడు ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క పద్ధతిలో వున్నాయి. మన రాష్ట్రంలో రాయితీలు ఈనాడే కాదు, 1975 నుండి కూడా ఇస్తున్నాము. ఫిలిమ్ ఇండస్ట్రీ మన రాష్ట్రంలో వున్న పరిస్థితి చూసినట్లయితే, గతంలో మద్రాసు వెళ్ళి ప్రొడ్యూస్ చేసే పరిస్థితి వుండేది. అప్పుడు ఫెసిలిటీస్ ఇక్కడ ఏమీ లేవు. ప్రొడ్యూసర్స్‌ని, డైరక్టర్స్‌ని – వీరందరినీ అట్రాక్ట్ చేయడానికి నిర్ణయాలు తీసుకున్నాము. గత 24 సంవత్సరాలుగా సబ్సిడీలు ఇవ్వడం జరుగుతోంది.

ఈ సంవత్సరం 1-1-1996 నుండి బిగ్ బడ్జెట్ ఫిలిమ్స్ 24 ప్రింట్ల కంటే ఎక్కువ తీసేవాటికి సబ్సిడీ లేదు కాని ఎంటర్‌టైన్‌మెంట్ టాక్సు 14 శాతం, ఔటాఫ్ స్టేట్స్‌కు

సంబంధించిన వాటికి 24 శాతం వుంటుంది. లో బడ్జెట్ పిక్చర్స్ మినిమమ్ 3 ప్రింట్స్ వున్న వాటికి రూ. 10.00 లక్షల క్యాష్ సబ్సిడీ ఇస్తున్నాం. ఎంటర్‌టైన్‌మెంట్ టాక్సు 14 శాతం వుంది. ఒక ఫిలిమ్ అయితే అదనంగా రూ. 5.00 లక్షలు ఇవ్వడం జరుగుతోంది. గత కొన్ని సంవత్సరాలుగా చూస్తే, ఈనాడు మన రాష్ట్రంలో ఎక్కువ పిక్చర్స్ ప్రొడ్యూస్ చేస్తున్నాము. హిందీ చలన చిత్రాలు కూడా ఇక్కడకు రావాలంటే వాటికి మనం 24 శాతం ఎంటర్‌టైన్‌మెంట్ టాక్సు ఇస్తున్నాము. ఇతర రాష్ట్రాల వారు ఇక్కడ సినిమాలు తీస్తున్నారు, వారికి కూడా రాయితీలు ఇస్తే, డైరెక్టుగా కాని, ఇన్‌డైరెక్టుగా కాని చాలా మందికి ఎంప్లాయిమెంట్ ప్రొవైడ్ చేయవచ్చునని ఎఫ్.డి.సి. వారు నిర్ణయాలు తీసుకున్నారు, అవి పరిశీలనలో వున్నాయి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్):– అధ్యక్షా, ఈ చలనచిత్ర పరిశ్రమ మద్రాసునుండి మన రాష్ట్రానికి తరలి వచ్చిందా అంటే 'అవునండి' అన్నారు. మీద్వారా మంత్రిగారిని అడిగేది, ఈ పరిశ్రమ మన రాష్ట్రానికి తరలి రావాలనే ఉద్దేశ్యంతో గతంలో ప్రభుత్వం కొద్ది మంది ఫిలిమ్ యాక్టర్లకు కాని, ప్రొడ్యూసర్లకు కాని స్థలాలను కేటాయించడం జరిగింది. ఫిలిమ్ నగర్‌లో జూనియర్ ఆర్టిస్టులకు 1993 లో స్థలాలను కేటాయించడం జరిగింది. అవి ఇప్పుడు జూనియర్ ఆర్టిస్టులకు డిస్ట్రిబ్యూషన్ చేసారా, వర్క్ స్టార్ట్ అయిందా, కాలేదా? ఫిలిమ్‌నగర్‌లో ప్రొడ్యూసర్స్, డైరెక్టర్స్, యాక్టర్లకు స్థలాలను ఇచ్చారు. ఫిలిమ్ ఫీల్డ్‌లో సంబంధం లేనివారు అక్కడ వున్న విషయం వాస్తవమేనా? వుంటే, దానిమీద ఏమి చర్య తీసుకుంటున్నారు?

ఫైటర్లు రిహార్సల్స్ చేసుకునేందుకు వీలుగా ఫైటర్స్ అసోసియేషన్ వారికి ఎఫ్.డి.సి. వారు ఒక షెడ్ కట్టుకునేందుకు 5 ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగింది. కాని వారికి పొసెషన్ ఇవ్వలేదు. దాని గురించి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటోంది? జూనియర్ ఆర్టిస్టులు, ఫైటర్లు ఆర్థికంగా వెనుకబడిన వారు. వారు సినిమాలలో బాగా కనపడతారు కాని నిజజీవితంలో చాలా కష్టాలలో వుంటారు. అటువంటి వారికి స్థలాలు ఇవ్వడం విషయంలో మీరు ఏమి చర్య తీసుకుంటున్నారు? ఎఫ్.డి.సి. వారితో మాట్లాడి చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు జనార్ధన్‌రెడ్డిగారు కొన్ని విషయాలు అడిగారు. అందులో, ఈ స్టూడియోలకు అయితేనేమి, థియేటర్లు, రికార్డింగు, రీ–రికార్డింగ్ థియేటర్లకు కాని కొన్ని స్థలాలను ఇవ్వడం జరిగింది. వాటిలో వారు కన్‌స్ట్రక్షన్స్ చేశారు. అంతే కాకుండా ఫిలిమ్ ఇండస్ట్రీకు సంబంధించిన వారికి, ఔట్ స్పైడర్స్‌కు కూడా ఇవ్వడం జరిగింది. ఫిలిమ్ నగర్ కోపరేటివ్ సొసైటీ 98 ఎకరాల ల్యాండ్ కూడా ఇచ్చారు. గత 10, 15 సంవత్సరాలుగా జరుగుతూ వస్తున్నది. టెక్నీషియన్లు, ఫైటర్లు, ఇండస్ట్రీలో పనిచేస్తున్నవారు ఇంకా ఎంతోమంది వున్నారు. వారికి వసతులు కల్పించాలి. అకామడేషన్ ఇవ్వాలని కోరారు. ఏది ఏమైనప్పటికీ గత ప్రభుత్వ హయాంలో హైదరాబాదుకు బయట కొన్ని స్థలాలను కేటాయించడం జరిగింది. ఆ మధ్య డిస్కషన్స్ కూడా అయ్యాయి. టెక్నీషియన్స్‌కు ల్యాండ్ ఇవ్వవలసిన అవసరం ఉంది. అలా ఇస్తేనే వారు

స్థిరపడడానికి అవకాశాలుంటాయని ప్రభుత్వం గతంలో డిస్కస్ చేసింది. ఇది ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

చంద్రశేఖర్‌రెడ్డిగారు అడిగిన షూటింగ్ పర్మిషన్ విషయానికి వచ్చినపుడు కొన్ని సమస్యలు వస్తున్నాయి. షూటింగ్ పర్మిషన్ సింగిల్ విండోగా అనుకున్నాం. ఎఫ్.డి.సి. ద్వారా ఇస్తున్నాము. కొన్ని డిపార్ట్‌మెంట్లు ఇబ్బందులు పెడుతున్న మాట నిజం. ఎఫ్.డి.సి. ద్వారా పర్మిషన్లు ఇచ్చి, వారికి ఇబ్బందులు జరగకుండా చేయడం జరుగుతుందని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, నేను మీద్వారా మంత్రిగారిని కోరిందేమిటంటే, ఫిలిమ్‌నగర్ కోఆపరేటివ్ సొసైటీ ఉంది. అందులో ఫిలిమ్ ఫీల్డ్‌కు సంబంధం లేనివారు కూడా వున్నారు. అది మీ దృష్టికి వచ్చిందా? వస్తే దాని మీద ఏమి చర్య తీసుకున్నారు? మరికొండ ఏరియాలో కొన్ని స్థలాలు కేటాయించడం జరిగింది. జూనియర్ ఆర్టిస్టులకు ఎన్ని స్థలాలు ఇచ్చారు, ఎప్పుడు ఇచ్చారు? ఎలాట్‌మెంట్ చేశారా, లేదా?

ఫైటర్స్ విషయంలో, మద్రాసునుంచి వచ్చే ఫైటర్లకు, హైదరాబాదులో వుండే ఫైటర్లకు మాటిమాటికీ గొడవ జరుగుతోంది. ఇక్కడ వున్న ఫైటర్లు వారిని తీసుకోవడం లేదనే ఉద్దేశ్యంతో మద్రాసు వారు ప్రొటెస్టు చేసినపుడు మేము అక్కడకు రామని చెప్పి హైదరాబాదు వారు సమ్మె చేయడం జరిగింది. దీనిపైన ఇక్కడ వున్న ఫైటర్లకు ట్రయినింగు వచ్చి, మద్రాసు వారిపైన ఆధారపడకుండా వుండడానికి చర్యలు తీసుకుంటారా? వారికి స్థలాలను కేటాయించాలని నిర్ణయించడం జరిగిన తరువాత ఎందుకు కేటాయించ లేదని అడుగుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– ఫైటర్లకు కాని, డ్యాన్సర్లకు కాని, టెక్నిషియన్లకు కాని కొంత షార్టేజ్ వుంది. ఎందుకంటే మనకు మద్రాసు నుండి కొంతమంది వస్తున్నారు. ఇక్కడ వున్న కొంతమంది ఫైటర్లు, డ్యాన్సర్లు, టెక్నిషియన్లను ఉపయోగించుకోవడం జరుగుతున్నది. అసోసియేషన్లు కూడా వున్నాయి. వారు కాంప్రమైజ్ చేసుకుంటున్నారు. ఒక పిక్చర్‌కు మద్రాసు వారిని ఎంతమందిని తీసుకోవాలి, మనవారిని ఎంతమందిని తీసుకోవాలనేది ఆలోచించుకుని ముందుకు వెళుతున్నారు.

టెక్నిషియన్ల షార్టేజ్ వుంది. వారిని తయారు చేయవలసిన అవసరం ఉంది. ట్రయినింగు కూడా ఇవ్వవలసిన అవసరం ఉంది. ఎఫ్.డి.సి. ద్వారా ఎకామడేషన్ కల్పించాము, టెక్నిషియన్లకు ట్రయినింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఫైటర్లు, డ్యాన్సర్లు, టెక్నిషియన్లకు గత ప్రభుత్వం కొంత ల్యాండ్‌ను ఇవ్వడం జరిగింది. ఆ ల్యాండ్ బాగోలేదు, డెవలప్ చేయాలంటే సమస్యలున్నాయని వారు చెప్పడం జరిగింది. ఆ విషయం పరిశీలించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఫిల్మ్ ఇండస్ట్రీకి సంబంధించి

9·20 ఉ· ఫిల్మ్‌నగర్ సొసైటీలో ల్యాండ్ ఇవ్వడం జరిగింది. అది కాకుండా మిగతావారు ఎవరయినా ఉన్నారా అని అడుగుతున్నారు· చాలామంది ఫిల్మ్ ఇండస్ట్రీకి సంబంధించిన వారు ఉన్నారు· ఆ విషయంలో ఎంక్వయిరీ జరుగుతోంది· గతంలో శాసనసభలో ఈ ప్రశ్న వచ్చింది· ఎంక్వయిరీ ఉందని కూడా మనవి చేస్తున్నాను· మణికొండలో 60 ఎకరాల భూమిని వారికి కేటాయించడం జరిగింది· ఆ మధ్యన ఆ భూమి బాగలేదని నాతో వారు చర్చకూడా చేశారు·

శ్రీ కె· సుబ్బరాజు (విజయవాడ–వెస్ట్):– ఈ చలనచిత్ర పరిశ్రమను మద్రాసు నుండి హైదరాబాదుకు తరలించాలనే ఉద్దేశ్యంలో భాగంగా గతంలో రాష్ట్ర ప్రభుత్వం, ఈ రాష్ట్రంలో నిర్మించిన చిత్రాలకు సబ్సిడీ ప్రకటించిన విషయం వాస్తవం· ఈనాటివరకూ నిర్మించిన చిత్రాలలో కొన్నింటికి సబ్సిడీ ఇవ్వలేదనే పద్ధతిలో అనేకమంది ఇబ్బందులకు గురవుతున్నారు· అది వాస్తవమా? ఈరోజు ఎంతోమంది వృద్ధ కళాకలరులు, సీనియర్ కళాకారులు ఆర్థికపరమయిన అనేక ఇబ్బందులతో సతమతమవుతున్నారు· వారిని ప్రోత్సహించడానికి చలనచిత్రాభివృద్ధి సంస్థ ఏమయినా చర్యలు తీసుకుంటోందా? అదే విధంగా, ఈ రోజు పెరుగుతున్న టి·వి· ఛానల్స్ ద్వారా రోజుకు రెండు, మూడు సినిమాలు టి·వి·లో ప్రసారం అవుతున్నాయి· ఆ కారణంగా చలనచిత్ర సంస్థ తీవ్ర సంక్షోభానికి గురవుతున్న మాట వాస్తవమా? వీటిమీద చర్యలు ఏమయినా తీసుకుంటున్నారా?

శ్రీ ఎ· మాధవరెడ్డి:– వారంతా చెప్పినట్లు ఈనాడు కాదు· గత 24 సంవత్సరాలుగా చిత్ర పరిశ్రమ మద్రాసునుండి ఇక్కడికి రావడం కోసం కొన్ని సబ్సిడీలు ఇస్తున్నా, వారు అన్నట్లుగా కొన్ని సబ్సిడీలు పెండింగ్‌లో వున్నాయి· రూ· 3 లక్షల చొప్పున 100 సినిమాలకు ఈనాడు సబ్సిడీ చెల్లించవలసిన అవసరం ఉంది· అదే విధంగా, సబ్సిడీని రూ· 10 లక్షలు చేశాము· దాని ప్రకారంగా 27 సినిమాలకు ఇంకా చెల్లించవలసి ఉంది· షుమారుగా 5 కోట్ల 70 లక్షలు ఈనాడు చిత్రాలకు సబ్సిడీ ఇవ్వవలసిన అవసరం ఉంది· వృద్ధ కళాకారుల గురించి అడిగారు· ఏది ఏమయినప్పటికీ చలనచిత్ర పరిశ్రమ నటీనటులు ఒక అసోసియేషన్ పెట్టుకున్నారు· వారి సమస్యలను పరిష్కరించడం కోసం సదరు అసోసియేషన్ ఉంది·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):– ఈ చలనచిత్ర పరిశ్రమ మద్రాసునుండి మన రాష్ట్రానికి పూర్తిగా తరలివచ్చిందా? ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం షుమారుగా 40 సంవత్సరాలనుండి ప్రయత్నం చేస్తోంది· నందమూరి తారక రామారావుగారు సారధి స్టూడియోలో 'కలసి ఉంటే కలదు సుఖం' అనే చిత్రం తీసినప్పటినుండి, ఇప్పటివరకూ ఈ తెలుగు చిత్రపరిశ్రమ పూర్తిగా ఇక్కడికి తరలిరాకపోవడం దురదృష్టం అవునా, కాదా? 'ఆసియా'లో రామోజీరావు ఫిల్మ్ స్టూడియో భూలోక స్వర్గంగా నిర్మించినప్పటికీ ఈ చలనచిత్ర పరిశ్రమ ఇక్కడ ఎందుకు అభివృద్ధి చెందడం లేదు· దానికి కారణాలు మంత్రిగారు పూర్తిగా వివరించలేదు· పోలీస్ డిపార్ట్‌మెంట్, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్, ఇతర డిపార్ట్‌మెంట్స్ ఈ ఫిల్మ్ షూటింగ్ విషయంలో ఫిల్మ్ ప్రొడ్యూసర్స్‌కి షూటింగ్స్ తీయడానికి అనుమతి

ఇవ్వడంలో కూడా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మద్రాసు, బొంబాయిలో వారికి అందుకుగాను రూ. 1,000/– ఖర్చు అయితే మన వద్ద ఒక లక్ష రూపాయలు ఇందుకుగాను ఖర్చు అవుతుందనే ఆరోపణ ఒకటి ఉంది. ప్రొడ్యూజర్స్ నన్ను కలిసినప్పుడు చెప్పిన మాట ఇది. ఈ విషయంలో ప్రభుత్వం తీసుకునే చర్యలు ఏమిటి? వారికి ప్రోత్సాహం కల్పించడం లేదు. అందుకుగాను ఏమయినా ప్రయత్నం చేయడం జరుగుతుందా? జనార్ధన్ రెడ్డిగారు చెప్పినట్లు 'మాదాపూర్'లో 1,000 ఎకరాలు జూనియర్ ఆర్టిస్టులకు ఇచ్చారు. వారికి ఆ స్థలం కేటాయించడంలో ఎందుకు జాప్యం జరుగుతోంది. ఇది అన్యాయం. వారికి ఎప్పుడు కేటాయిస్తారు. ఫిల్మ్ ఇండస్ట్రీ డెవలప్‌మెంట్‌వల్ల మన రాష్ట్రానికి ఆర్థికంగా లాభం చేకూరుతుంది. మన రాష్ట్రంలో 'నంది' అవార్డు చలనచిత్రాలకు సంబంధించి ఇవ్వడం జరుగుతుంది. 'అన్నమయ్య' చిత్రానికి 10 అవార్డులు ఇచ్చారు. చాలా హర్షించ దగిన విషయం. కాని ప్రొడ్యూజర్స్‌కి దాదాపు రూ. 5 కోట్లు, 10 కోట్ల వరకూ నష్టం వస్తుంది కాబట్టి వారికి ఒక కోటి రూపాయలు ఇవ్వమని రాష్ట్ర ప్రభుత్వాన్ని అడగడం జరిగింది. అలాంటి చిత్ర నిర్మాత అన్నమయ్య భక్తుని బాధ వినకపోతే ఎలా? ఇలా అయితే చిత్ర పరిశ్రమని ఏ విధంగా ప్రోత్సహిస్తున్నారు? అటువంటి చిత్రాలు కల్పించేవారికి నమ్మకం కల్పించే విధంగా ఉండాలి. గతంలో రూ. 5 లక్షలు, 10 లక్షలతో సినిమాలు తీసేవారు. ఈనాడు కోట్లాది రూపాయలతో తీస్తున్నారు. ఆ సబ్సిడీని ఎందుకు పెంచడం లేదు. ఆదాయం వస్తున్నప్పుడు సబ్సిడీని పెంచాలి. మద్యపాన నిషేధం వల్ల రూ. 400 కోట్లకుగాను పన్నుల భారాన్ని వేసినప్పుడు, ఈ సినిమాలకు సబ్సిడీ రూ. 25 లక్షలనుండి రూ. 50 లక్షలకు ఎందుకు పెంచరు?

(అంతరాయం)

శ్రీ ముక్కు కాశిరెడ్డి (కనిగిరి):– అధ్యక్షా, చలనచిత్ర పరిశ్రమ మద్రాసునుండి మన రాష్ట్రానికి పూర్తిగా తరలివచ్చినదా అని ప్రశ్నిస్తే, అవును అన్నారు. రెండవ ప్రశ్నకు ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని అన్నారు. పూర్తిగా తరలివస్తే ప్రశ్న ఎందుకు వేస్తాము. మద్రాసునుండి సినిమా పరిశ్రమ పూర్తిగా తరలి రాలేదనేది వాస్తవం. మద్రాసుతో సంబంధం లేకుండా హైదరాబాదులోనే సినిమాలు తీయడానికి ఇంకా ఎంతకాలం పడుతుంది. ఈ విషయం గురించి మంత్రిగారు సెలవిస్తారా? చిన్న, చిన్న షూటింగులకు అనుమతి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న మాట వాస్తవమా? ఇది ఏ విధంగా సులభతరం చేస్తారు? మనకు ఎంతో మంది మంచి ఆర్టిస్టులు ఉన్నారు. చాలామంది మద్రాసులోనే ఉన్నారు. ఏదో ఇబ్బందులు ఉంటేనే కదా వారు మద్రాసునుండి రావడం లేదు. టెక్నీషియన్స్ కూడా రావడం లేదు. దీనిమీద మంత్రిగారు వివరంగా తెలపాలి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– 90 శాతం సినిమాలు ఇక్కడ నిర్మిస్తున్నారు. ఈనాడు దేశంలో అన్ని రాష్ట్రాలకన్నా ఎక్కువగా మన ఆంధ్ర రాష్ట్రంలో సినిమాలు నిర్మిస్తున్నారు. సినిమా షూటింగ్ అనుమతి విషయంలో సింగిల్ విండో విధానంలో ఇవ్వడం జరుగుతోంది. కొన్ని డిపార్ట్‌మెంట్స్ ఇబ్బందులు పెట్టే విషయం చెప్పారు. అది ఏమయినప్పటికి సాధ్యమయినంత త్వరలో అది పరిష్కారం అవుతుందని మనవిచేస్తున్నాను. ఫెసిలిటీస్ విషయంలో

చూస్తే ముఖ్యంగా ఇక్కడున్న సౌకర్యాలు బాగా వున్నాయి. స్టూడియోలు, రీ-రికార్డింగ్ థియేటర్లు మొదలగు సదుపాయాలే కాకుండ రామోజీరావు స్టూడియో రావడం మన రాష్ట్రానికి ఎంతో అదృష్టం. గౌరవ సభ్యులు బాల్‌రెడ్డిగారు సబ్సిడి పెంచాలని అన్నారు. కాశిరెడ్డిగారు ఇండస్ట్రీ ఇక్కడికి వచ్చిన తరువాత సబ్సిడీలు ఇవ్వవలసిన అవసరం ఏమిటని అన్నారు. వాస్తవమే. 90 శాతం ఇండస్ట్రీ ఇక్కడికి వచ్చింది. సబ్సిడీలు బాగా ఇస్తున్నాము, రూ. 10 లక్షలు ఇస్తున్నాము. కొన్ని సినిమాలు చూసినట్లయితే సమాజానికి అసలు ఏమీ ఉపయోగం లేనివి ఉన్నాయి. కొన్ని చిత్రాలు వ్యాపార దృష్టితో నిర్మించడం జరుగుతోంది. ఈ విషయం చాలా మంది శాసనసభ్యులు శాసనసభ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వపరంగా సబ్సిడీలు తీసుకోవడం, సౌకర్యాలు పొందడం, సమాజానికి ఉపయోగపడని చిత్రాలను నిర్మించడంవల్ల సబ్సిడి ఎందుకు ఇవ్వాలనే ఆలోచనతో ఎఫ్.డి.సి. ఒక నిర్ణయం తీసుకున్నది. సబ్సిడీలు ఇచ్చినా, లేకున్నా ఈనాడు చలనచిత్ర పరిశ్రమ ఆంధ్ర రాష్ట్రానికి వచ్చింది. నిర్మాతలు సినిమాలను నిర్మిస్తున్నారు. 'అన్నమ్మయ్య' సినిమా గురించి అడిగారు. నంది అవార్డ్ వచ్చింది. సినిమాకి రూ. 10 లక్షలు ఇస్తున్నాము. గుడ్‌విల్ అదనంగా రూ. 5 లక్షలు ఇస్తున్నాము. ఈ సినిమాకి సంబంధించి శాసనసభ్యులందరూ చెప్పారు. ఏది ఏమయినప్పటికి ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. వారు కోరినట్లు కోట్లాది రూపాయలు ఇవ్వాలంటే ప్రభుత్వం దగ్గర డబ్బు లేదు. గుడ్‌విల్ విషయంలో పరిశీలన చేయడం జరుగుతుందని చెబుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ఇది చాలా మంచి సినిమా. ముఖ్యమంత్రిగారు చిత్తూరు జిల్లావారు. అక్కడే తిరుమల కొండ. అక్కడే తీసారు. కోటి రూపాయలు ఇవ్వమంటే ఎందుకు ఇవ్వలేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఉన్నారు. బాలరామాయణం చిత్రానికి ఇచ్చారు. ఈ సినిమాకు ఎందుకు ఇవ్వరు. ఈ సినిమాకు 10 నంది అవార్డులు వచ్చాయి.

(అంతరాయం)

'అన్నమయ్య'. చిత్రానికి కోటి రూపాయల రాయితీ ఇవ్వమనండి.

### దద్దణాల (బుగ్గేరు) ప్రాజెక్టు క్రింది ఆయకట్టు

53–

*4710–సర్వశ్రీ ఇ. ప్రతాపరెడ్డి (ఆత్మకూర్), డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్):- పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కర్నూలు జిల్లా, బనగానపల్లి మండలంలోని దద్దణాల (బుగ్గేరు) ప్రాజెక్టు క్రింద సాగవుతున్న భూమి విస్తీర్ణమెంత;

(ఆ) ఈ ప్రాజెక్టులో పూడిక తీయనందువల్ల జందుర్గం గ్రామం వద్ద నిబంధనలకు విరుద్ధంగా ఊట చెరువును నిర్మించినందువల్ల బుగ్గేరు ప్రాజెక్టు ఆయకట్టు క్రింద వున్న భూములకు నీరు అందుట లేదను విషయం వాస్తవమేనా;

(ఇ) త్రాగు నీటిని పొందుతున్న సమారు 40 గ్రామాలు పైన చెప్పిన కారణాలవల్ల సమస్యలను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా;

(ఈ) అయినచో, ఆ సమస్యలను పరిష్కరించుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలెవ్వి?

భారీ, మధ్యతరహా సాగునీటి శాఖమంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు) :– (అ) బురేరు ప్రాజెక్టు క్రింద 612·707 హెక్టార్ల (1514 ఎకరాలు) విస్తీర్ణం సాగుచేయబడుతున్నది.

(ఆ) లేదండి. 612·707 హెక్టార్ల ఆయకట్టును పూర్తిగా అభివృద్ధి చేయటం జరిగింది. ప్రాజెక్టులోని ఒండ్రుమట్టి మూలంగాను అలాగే 1989లో జలదుర్గం గ్రామం సమీపంలో ఊటచెరువు నిర్మాణం మూలంగానూ, ఎలాంటినష్టం జరుగలేదు.

(ఇ) లేదండి. 40 గ్రామాల ప్రజలనుండి ఈ శాఖకు పిర్యాదులేవీ అందలేదు.

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు.

9·30 ఉ. | శ్రీ కె. రాంభూపాల్‌రెడ్డి (పాణ్యం) :– అధ్యక్షా, 1989లో జలదుర్గం గ్రామం వద్ద ఊట చెరువును నిర్మించడం వలన 10 సం॥లలో పైరెండు మూడు సంవత్సరాలలో బురేరు ప్రాజక్టు నిండడం జరుగుతోంది. ఇంతకుముందు జలదుర్గం వద్ద కట్టక ముందు సంవత్సరానికి అక్కడ చెరువు నిండేది. ఈ విషయంలో జిల్లా పరిషత్ మీటింగ్‌లో ఇరిగేషన్ శాఖ ఇంజినీర్స్‌కి వ్రాయడం జరిగింది. దీనివల్ల బురేరు ప్రాజక్టుకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ఆరోజుల్లో శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి, ఇరిగేషన్ శాఖమంత్రిగా ఉన్నప్పుడు పట్టుదలతో జలదుర్గం వద్ద చెరువుని నిర్మించడం జరిగింది. కానీ నేడు మంత్రిగారు సమాధానం చెపుతూ అక్కడ ఆయకట్టులో ఎటువంటి నష్టము జరుగలేదని చెప్పారు. కానీ, రెండు, మూడు సంవత్సరాల క్రిందట వరదలు వచ్చినప్పుడు ఒక స్లైడు కాలువ డ్యామేజైపోయింది. సగం ఆయకట్టు రైతులు ఉపయోగించడం లేదు. సొంత బోర్సు వేసుకొని ఆయకట్టుని అభివృద్ధి చేసుకోవడం జరిగింది. శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పాతపాడు గ్రామం వస్తే అక్కడి రైతులు తాము చెరువునీరు ఉపయోగించుకోవడం లేదని అందువల్ల దానికి కట్టే డబ్బుని తీసివేయమని ముఖ్యమంత్రిగారిని కోరారు. ఆ జలదుర్గం వద్ద చెరువు కట్టడంవల్ల అయితేనేమి, ఈ మట్టి చెరువులో ఉండడం వల్ల అయితేనేమి ఆయకట్టు తగ్గిపోయింది. కాలువలు రిపేర్స్ చేయకపోవడ్డం వల్ల మొత్తం ఆయకట్టు దెబ్బతింటోంది. ఈ జన్మభూమి కార్యక్రమంలో ఈ చెరువులో ఉన్న ఒండ్రుమట్టిని తీసి వేయడానికి రైతులు ముందుకు వస్తే జన్మభూమి కార్యక్రమం క్రింద ఆ వర్క్సు శాంక్షన్ చేయవలసిందిగా కోరుతున్నాను. ఇక్కడ మాత్రం ఎస్.ఆర్.బి.సి. నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా బురేరు ప్రాజక్టుకి లిఫ్ట్ ఇరిగేషన్ సౌకర్యం కల్పించమని అడిగాము. అది ఎంత వరకు చేస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు (సత్తుపల్లి):– అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు అది ఎక్కువ వర్షపాతం పైనే ఆధారపడి ఆ ప్రాజెక్టు నిర్మాణం చేయడం జరిగింది. బుర్లేరు అటవీ ప్రాంతములో ఉంది. నియమబద్ధత లేని వరదలవల్ల, దానిపైన ఈ జల దుర్గం తప్ప వేరే ఏమీ లేదు. 20 కి.మీ. ఎగువన నిర్మించడం జరిగింది. అది కూడా పెర్కులేషన్ ట్యాంకు మాత్రమే నిర్మాణము చేశాము. దాని క్రింద ఉన్న అనేక గ్రామాలు బోర్సు, నూతులలో, గ్రౌన్డ్ వాటర్ పెరగడంవల్ల ఆ ప్రాంతం ప్రజలు సస్యశ్యామలంగా నీరువాడుకొంటున్నారు. ఎప్పుడు వర్షపాతము మంచిగా ఉన్న సంవత్సరాలలో ఈ ప్రాజెక్టు నిండింది. వర్షపాతము తక్కువగా ఉన్న సంవత్సరాలలో నీరు రాని మాట వాస్తవం. 1996–97 లో పూర్తి ఆయకట్టు రెండు ప్రాజెక్టులకు సర్ప్లస్ అయ్యింది. ఈ సంవత్సరం 15 వందల ఎకరాలు స్థిరీకరించడం జరిగింది. పంటలు పండడం జరిగింది. లిఫ్ట్ ఇరిగేషన్ ప్రపోజల్స్ విషయమై ప్రస్తుతం నావద్ద సమాచారం లేదు. తరువాత గౌరవ సభ్యులకు తెలియచేస్తాను.

## వృద్ధులకోసం సంక్షేమ చర్యలు

54–

*7219– శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):– స్త్రీ, శిశు సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) భారత జనగణన కమీషనర్ మరియు రిజిస్ట్రార్ జనరల్ వారు, ఆయా సమయాల్లో అందిస్తున్న గణాంక వివరాల ప్రకారం భారతదేశంలో వృద్ధుల జనాభా పెరుగుచున్నదను విషయం వాస్తవమేనా;

(ఆ) హిమాచల్‌ప్రదేశ్ శాసనసభ వారు "1996, తల్లితండ్రులు మరియు ఆధారపడి వున్నవారి నిర్వహణ బిల్లు", అనే పేరు గల బిల్లును ఆమోదించి ఉమ్మడి కుటుంబాలలోని వృద్ధులు, తల్లితండ్రులు, పెద్దవారి బాధ్యతను యువతరం వారు వహించేటట్లుగా చేసిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) ప్రాచీన నాగరికత, ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వం కలిగివున్నవాటిలో ఒకటిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విషయమై అటువంటి సంక్షేమ చర్యను చేపట్టగలదా;

(ఈ) లేనిచో అందుకుగల కారణములెవ్వి?

మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ శాఖమంత్రి (శ్రీమతి వి. అరుణ):– (అ) అవునండి.

(ఆ) హిమాచల్‌ప్రదేశ్ శాసనసభ సదరు బిల్లును ఆమోదించినట్లుగా పత్రికలద్వారా తెలిసింది.

(ఇ) హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వంనుండి అటువంటి బిల్లు అందిన తరువాత తదుపరి చర్యను తీసుకోవడం జరుగుతుంది.

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– అధ్యక్షా, ఈ ప్రశ్న ప్రభుత్వ పాలసీకి సంబంధించింది. దీనిని ఉమెన్ డెవలప్‌మెంట్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్ శాఖ క్రింద ఎందుకు వేశారో అర్థం కావడం లేదు. వృద్ధుల విషయమై నేను ప్రశ్నించాను. వృద్ధులంటే ఆడ, మగ ఇద్దరు ఉంటారు. ఉమెన్ వెల్ఫేర్ శాఖ క్రిందకి ఎట్లా వస్తుంది. భారతీయ నాగరికత, సాంప్రదాయాలననుసరించి వృద్ధులను గౌరవిస్తాము. కాని నేడు పాశ్చాత్య నాగరికత ప్రభావంవల్ల యువత మన వృద్ధులను సరిగా చూడడం లేదు. హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వం ఇది గమనించి ఒక బిల్లుని తీసుకురావడం జరిగింది. ఈ సంబంధిత విషయమై నేను ఈ ప్రశ్న వేసి 6 నెలలకు పైన అయ్యింది. ఇంతవరకు ఈ శాఖవారు ఆ బిల్లు ప్రతిని తెప్పించుకో లేదు. మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ బిల్లుని అడాప్టు చేసుకొని ఇక్కడ ప్రవేశపెడితే మంచిది. ముఖ్యమంత్రిగారు స్పందించాలని కోరుతున్నాను.

శ్రీమతి పి. అరుణ:– అధ్యక్షా, మేము కూడా ఆ బిల్లు గురించి పేపర్‌లో చదివి హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వానికి ఒక లేఖ వ్రాయడం జరిగింది. కానీ ఆ రాష్ట్రం నుండి ఎటువంటి సమాచారం రాలేదు. బిల్లు ప్రతిని తెప్పించుకొని పరిశీలించి చర్యలు తీసుకొంటామని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. మన రాష్ట్రంలో ఉమెన్ వెల్ఫేర్ మరియు ఛైల్డ్ డెవలప్‌మెంట్ శాఖ మరియు హేండీక్యాప్ శాఖ ఆధ్వర్యంలో మూడు ఉమెన్ వెల్ఫేర్ రెండు ఓల్డేజ్ హోంలు నడుస్తున్నాయి. వాలెంటరీ ఆర్గనైజేషన్స్ ఆధ్వర్యములో 90 వరకు ఈ హోంలు నడుస్తున్నాయి. వృద్ధులకోసం ప్రత్యేకంగా వాలెంటరీ ఆర్గనైజేషన్స్ మరియు ఉమెన్ డెవలప్‌మెంట్ శాఖ పాటుపడుతోందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. 1991 సెన్సస్ ప్రకారం కోటి 20 లక్షల మంది వృద్ధులు ఉన్నారని తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్):– మన రాష్ట్రములో ఎంతోమంది వృద్ధులు జీవితాంతం కష్టపడి వీధుల్లో అడుక్కుతినే పరిస్థితికి వస్తున్నారు. వారిని ఆదుకోలేని పరిస్థితులు మనం గమనిస్తున్నాము. ఈ విషయమై మనముగామనం ఒక చట్టాన్ని తేవాలి. ఏదో హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వం చట్టం చేసింది అది వచ్చేంతవరకు ఆగాలి అని అనుకోవడం ఎందుకని ప్రశ్నిస్తున్నాను. వృద్ధుల విషయమై ప్రభుత్వం వెంటనే ఒక చట్టాన్ని తెస్తుందా? తెచ్చేవరకైనా జిల్లాకి ఒక ఓల్డేజ్ హోంని ఏర్పాటుచేస్తారా? దయచేసి మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీమతి పి. అరుణ:– అధ్యక్షా, హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వం చేసిన బిల్లు ప్రతి వచ్చిన పిదప మన ప్రభుత్వం కూడా పరిశీలనలోకి తీసుకొంటుంది. రాష్ట్రం మొత్తంమీద వాలెంటరీ ఆర్గనైజేషన్స్ ద్వారా 90 ఓల్డేజ్ హోంలు, ఉమెన్ డెవలప్‌మెంట్ శాఖద్వారా రెండు, హ్యాండీక్యాప్డ్ శాఖ క్రింద 3 ఓల్డేజ్ హోంలు నడుస్తున్నాయి. ఇవి ప్రస్తుతానికి సరిపోతున్నాయని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

## రంపచోడవరం డివిజన్‌లో ఇ.ఎ.ఎస్. నిధుల దుర్వినియోగం

55–

*6933– శ్రీ శీతంశెట్టి వెంకటేశ్వరరావు (ఎల్లవరం):– గిరిజన సంక్షేమశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రంపచోడవరం డివిజన్ గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగంలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గత రెండు సంవత్సరాలలో రోడ్లు భవనాలపై సుమారు 6.20 కోట్ల రూపాయల ఇ.ఎ.ఎస్. నిధులను వెచ్చించడంలో చేసిన నిధుల దుర్వినియోగమునకు సంబంధించి స్థానిక శాసనసభ్యుని నుంచి ప్రభుత్వానికి ఏదైనా ఫిర్యాదు అందినదా;

(ఆ) అయినచో, అందుపై తీసుకొన్న చర్య ఏమి?

గిరిజన సంక్షేమ శాఖమంత్రి (శ్రీ డి. నగేష్):– (అ) అవునండీ. ఎల్లవరం నియోజకవర్గం శాసనసభ సభ్యులు శ్రీ ఎస్. వెంకటేశ్వరరావునుండి ఒక ఫిర్యాదు అందింది.

(ఆ) శాసనసభ సభ్యుడు చేసిన ఆరోపణలపై నాణ్యతానియంత్రణ, నిఘా విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును విచారణ జరుపవలసిందిగా చీఫ్ ఇంజనీరు (గిరిజన సంక్షేమం) ఆదేశించారు. చీఫ్ ఇంజనీరు (గిరిజన సంక్షేమం) ప్రభుత్వానికి విచారణ నివేదికను సమర్పించారు. అది పరిశీలనలో ఉన్నది.

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ఈ గిరిజన సంక్షేమ శాఖలో నీతి నిజాయితీలు లోపించినట్లు కనిపిస్తున్నది. నేను స్పెసిఫిక్‌గా 5 పేజీల రిపోర్టు వారికి ఇచ్చాను. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమౌతాయన్న 5 రోజుల ముందే క్వాలిటీ కంట్రోల్ వారు వచ్చి అక్కడ యింక్వయిరీ చేశారు. ఆ నివేదిక ప్రభుత్వానికి అందిందని మంత్రిగారు అంటున్నారు. అసలు మీరు సి.ఇ. క్వాలిటీ కంట్రోలర్‌ని ఎప్పుడు యింక్వయిరీకి ఆదేశించారు. వారు ఎప్పుడు రిపోర్టు అందించారు? క్వాలిటీ కంట్రోల్ వారు న్యాయం చేసినట్లు నాకు కనిపించడం లేదు. ఈ మొత్తం వ్యవహారం పైన నాకు అనుమానంగా ఉంది. దీని విషయమై ఒక విచారణ సంఘాన్ని వేయాలని కోరుతున్నాను.

9.40 ఉ. శ్రీ డి. నగేష్:– అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు 24.9.199 న చేసిన ఫిర్యాదు అందింది. ఆ ఆరోపణపై నాణ్యతా నియంత్రణ, నిఘా విభాగం

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును విచారణ జరపవలసిందిగా విశాఖపట్నం నిఘా విభాగంలో ఉత్తర్వులు యివ్వడం జరిగింది. ఎస్.ఇ. ట్రైబల్ వెల్ఫేర్ వారు క్వాలిటీ కంట్రోల్ ద్వారా మొదటిసారిగా జనవరి మాసంలో విచారణకు పంపడం జరిగింది. తిరిగి మార్చి రెండవ తారీఖున విచారణచేసి వారికి పంపడం జరిగింది. 17.3.1998న వారు నివేదికను పంపించారు. అయితే గౌరవ సభ్యులు ఏదైతే ఆరోపణ చేశారో అందులో 4 సి, డి. వర్క్సులో మాత్రమే అవకతవకలు వున్నట్లు క్వాలిటీ కంట్రోలు వారు నిర్ధారణ చేశారు. అందులో ఇన్వాల్వ్ అయిన వారినిద్దరినీ, అరుణ్‌కుమార్, సుదర్శన్ అనబడే, ఎ.ఇ. మరియు డి.ఇ. లను సస్పెండ్ చేయడం, డిస్మిస్ చేయడం జరిగింది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):– అధ్యక్షా, రోడ్లు, భవనాల నిర్మాణంలో 5, 6 కోట్ల రూపాయలు దుర్వినియోగం జరిగినట్లుగా గౌరవ శాసనసభ్యులు తమ లెటర్‌లో తెలిపారు. దానికి సమాధానంగా మీరు అవును అన్నారు. అంటే అక్కడ దుర్వినియోగం కాబడినట్లుగా మీరు ఒప్పుకున్నారు. విచారణకు పంపించాము అన్నారు. విచారణ నివేదిక కూడా మీకు అందిందన్నారు. అయినప్పటికీ ఆ నివేదికను మీరు ఈ సభాసమక్షంలో ఎందుకు పెట్టడం లేదని నేను ప్రశ్నిస్తున్నాను. ఆ నివేదికపై మీరు ఏవిధమైన చర్యలు సంబంధిత అధికారులపై తీసుకున్నారు? 6 కోట్ల రూపాయల దుర్వినియోగం అయింది. ఈ సమస్యపై హౌస్ కమిటీకి మీరు ఒప్పుకుంటారా? మంత్రిగారిని తమద్వారా సమాధానం కోరుతున్నాను.

శ్రీ జి. నగేష్:– అధ్యక్షా, గౌరవ సభ్యులు ఆరోపించినట్లు అక్కడ 6 కోట్ల రూపాయలు కాదు. ఇ.ఎ.ఎస్. ఫండ్స్ గిరిజన సంక్షేమ శాఖకు చెందిన ఇంజనీరింగు విభాగంలో రోడ్లు, భవనాల విషయంలో రంపచోడవరం డివిజనులో రెండు కోట్ల 66 లక్షల రూపాయలు మాత్రమే దుర్వినియోగం జరిగినట్లుగా సంబంధిత విభాగం తెలిపింది. అందులోనూ కేవలం 4 , సి.డి. వర్క్సును 12 లక్షల రూపాయల ఎస్టిమేషన్ కాస్టు మంజూరు చేయబడినట్లుగా రిపోర్టులో యివ్వబడింది. ఆరోపణ మోపబడిన ఎ.ఇ., డి.ఇ.లను సస్పెండ్ చేయడం, డిస్మిస్ చేయడం జరిగిందని గౌరవ సభ్యులకు యింతకుముందే చెప్పాను. క్వాలిటీ కంట్రోల్ వారి ద్వారా ఈ విషయం విచారణ చేయించడం జరిగిందని కూడా తమకు మనవిచేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ఇక్కడ శ్రీ వెంకటేశ్వరావుగారు ఒక ఫిర్యాదును అందచేశారా అని అడిగితే అవును అన్నారు. ఇ.ఎ.ఎస్. వర్క్సు అన్నవి రైతులకు, రైతు కూలీలకు 100 రోజులు కాలం పని లేకపోతే వారికి పని కల్పించేందుకు నిర్దేశించబడినవి. ఆదిలాబాదు జిల్లాలో జరిగిన అవకతవకల గురించి చెపుతున్న మంత్రిగారే, స్వయంగా 5 లక్షల 60 వేల రూపాయల కమీషను ఇవ్వమని, ఇద్దరు కంట్రాక్టర్లకు పనులు యివ్వవలసిందిగా లెటర్ వ్రాశారు. ఆదిలాబాదు జిల్లాలో సంబంధిత మంత్రిగారే ఈ విధంగా అవినీతికి పాల్పడ్డారు. ఆయనను హౌస్ కమిటీ వేయమంటే ఏమని ఒప్పుకుంటారు? మీ ప్రభుత్వం నీతినిజాయితీలు అంటూ మాట్లాడటం కాదు. మంత్రులే యిలా వుంటే ఎలా?

ముఖ్యమంత్రిగారు ఈ విషయాన్ని గమనించి వెంటనే స్పందించాలి. మంత్రిగారే స్వయంగా కమీషను తీసుకుని ఇద్దరు కంట్రాక్టరులకు పని యిప్పించారు. మంత్రిగారి ఇన్వాల్వ్ మెంట్ వుంది.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎ.ఇ.ఎస్. గురించి మాట్లాడండి. ఇది అంత ముఖ్యమైన ఇష్యూ కాదు. ఎలిగేషన్స్ చేయకూడదు. ఏమైనా ఎలిగేషన్స్ చేయదలిస్తే ముందుగా పర్మిషను తీసుకోవాలి.

(గౌరవ కాంగ్రెసు సభ్యులు శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి, డా॥ డి.ఎల్. రవీంద్రారెడ్డి, శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్, కన్నా లక్ష్మీ నారాయణ తదితరులు లేచినుంచుని అంతరాయం కల్పించారు)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెపుతూ, దుర్వినియోగం అన్నది 2 కోట్ల 60 లక్షల రూపాయలు మాత్రమే అంటున్నారు. దీనికి ఎవరు బాధ్యులు? ఒక్క....

(అంతరాయం)

Mr. Dy. Speaker:- Nothing should go on record without permission.

9.50 ఉ.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, రంపచోడవరం డివిజన్‌లో 6 కోట్ల 20 లక్షల రూపాయల సెంట్రల్ గవర్నమెంట్ నిధుల మిస్‌అప్రాప్రియేషన్ జరిగింది అని గౌరవ శాసన సభ్యుడు చెప్పడం జరిగింది. మంత్రిగారు ఔనండి అని ఒప్పుకోవడం కూడా జరిగింది. ఎంప్లాయిమెంట్ ఎస్యూరెన్స్ స్కీమ్ క్రింద ఈ నిధులు కేంద్రంనుంచి వచ్చాయి. ఆదిలాబాద్ జిల్లాలో మంత్రిగారు కాంట్రాక్టరుకు వ్రాసిన ఉత్తరంపైన, ఈ రెండింటి పైన హౌస్ కమిటీ వేయమని మీద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో 2 కోట్ల 60 లక్షల రూపాయలు మాత్రమే దుర్వినియోగం జరిగిందని ఒక ఎ.ఇ. సస్పెండు చేశామని చెప్పారు. ఒక్క ఎ.ఇ. ఎట్లా బాధ్యుడు అవుతాడు. చీఫ్ ఇంజనీరు నివేదిక ఇచ్చారని చెబుతున్నారు. ఆ నివేదిక మీకు ఎప్పుడు వచ్చింది? ఎన్ని రోజులు దానిని పరిశీలన చేస్తారు? ఇంకా ఎంత కాలం పరిశీలన చేస్తారో మాకు అర్థం కాలేదు. అసలు ఎ.ఇ.నే ఎట్లా బాధ్యుడిగా పెట్టారు? ఇవి అన్నీ కూడా సభముందు ఉంచాల్సిన అవసరం ఉంది. సి.ఇ. నివేదికతో సహా సభముందు పెడతారా? వారిపైన మీరు యాక్షన్ తీసుకొంటారా?

శ్రీ జి. నగేష్:– అధ్యక్షా, ఈ రెండు కోట్ల 66 లక్షల రూపాయల్లో కేవలం 4 సి.డి. వర్క్స్ చెప్పాను. ఆ సి.డి. వర్క్స్ కూడా 12 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. దాంట్లో 7 లక్షల 5 వేల రూపాయలు వాటికి పూర్తి అయినాయి. అయితే 2 కోట్ల 66 లక్షల రూపాయలతో కేవలం 12 లక్షల రూపాయలు కొంత నాణ్యత లేదని చెప్పి క్వాలిటీ కంట్రోల్ వాళ్ళు రిపోర్టు ఇవ్వడం జరిగింది. గౌరవ సభ్యులు కోరినట్లు క్వాలిటీ కంట్రోల్ రిపోర్టును తప్పకుండా సభముందు ఉంచడం జరుగుతుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):– అధ్యక్షా, ఈ ప్రశ్న అడిగింది అధికార పార్టీ శాసనసభ్యుడు. ముఖ్యమంత్రిగారు స్పందించాలని కోరుతున్నాను. 6 కోట్ల 20 లక్షల రూపాయలు దుర్వినియోగం జరిగిందని చెప్పి 10 నెలల క్రితం వ్రాశారు. 6 కోట్లు కాదు 2 కోట్లే అని రికార్డుల్లోకి వెళ్ళారు కావాలంటే రికార్డ్సు చూద్దాము. నివేదిక సమర్పించిన తరువాత ఇంత కాలం దానిని రహస్యంగా ఉంచవలసిన అవసరం ఏమిటి? ఎ.ఇ.ని సస్పెండు చేశామని చెప్పారు. ఇందులో పెద్ద కుంభకోణం జరిగింది. Are you prepared for the Constitution of House Committee? I am directly asking you. అవినీతికి వ్యతిరేకంగా దెబ్బలాడాతామని ముఖ్యమంత్రిగారు నిత్యం చెబుతున్నారు. సభకు క్లియర్‌గా మీ అధికార పార్టీ శాసనసభ్యులే చెప్పారు. ఇ.ఎ.ఎస్. నిధులు పేదప్రజలకు వెళ్ళాల్సినటువంటివి దుర్వినియోగం అయినాయి. దయచేసి ముఖ్యమంత్రిగారు స్పందించ వలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, నాగేశ్వరరావుగారు చెప్పినట్లు ఎవరిని దాచే పరిస్థితి లేదు. దాపరికం లేదు. ఆ రిపోర్టు హౌస్‌లో పెడతాము. యాక్షన్ తీసుకొని ఆ యాక్షన్ అందరికి తెలియచేస్తాను. ఎంక్వైరీ అయిన తరువాత మళ్ళీ హౌస్ కమిటీ వేయడం మీనింగ్‌లెస్. తప్పకుండా యాక్షన్ తీసుకొంటాను. దానిమ్మీన కూడా సమాచారం ఇస్తే I will take firm action. ఆ రిపోర్టు ఈ రోజే టైపు చేయమంటాను ఎంత వేళ్ళైతే అంత తొందరగా సభలో రిపోర్టు పెడతాను. ఈ సెషన్ లోపలే యాక్షన్ తీసుకొని మీకు తెలియచేస్తాను.

### కరీంనగర్ జిల్లాలో ఐ.సి.డి.యస్. పథకం క్రింద లబ్ధిదారులకుద్దేశించిన నూనె మున్నగువాటిని నల్లబజారులో అమ్మకం

56–

*7080– సర్వశ్రీ డి. శివరాం (కందుకూర్), పి. కేశవ్ (ఉరవకొండ), రెడ్డి సత్యనారాయణ, శ్రీమతి కె. ప్రతిభా భారతి (ఎచ్చర్ల):– స్త్రీ, శిశు సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఐ.సి.డి.ఎస్. పథకం క్రింద లబ్ధిదారులకుద్దేశించిన నూనె, ఆహారపు సంములు, ప్రాజెక్టు అధికారుల ప్రత్యక్ష లాలూచీతో భారీ పరిమాణంలో నల్లబజారుకు చేరుటక్కై కేర్ అధికారి ఏదైనా విచారణ నిర్వహించారా;

(ఆ) అత్యాశాపరులైన అధికారులు కరీంనగర్ జిల్లా, జగిత్యాలలో రూ. 3.00 లక్షల విలువైన ఆహారాన్ని దొంగతనంగా తీసుకొనిపోయిన విషయం వాస్తవమేనా;

(ఇ) విచారణ జరిపిన ఆ కేర్ అధికార అధిక పరిమాణంలో సోయాపాల్, నూనె, కార్న్ సోయా మిశ్రం అదృశ్యమై పోయినట్లు కనుగొన్న విషయం కూడా వాస్తవమేనా;

(ఈ) అయినచో, అందుపై తీసుకొన్న చర్య ఏమి?

స్త్రీ, శిశు సంక్షేమ శాఖమంత్రి (శ్రీమతి పి. అరుణ):– (అ) అవునండీ. 1997, ఏప్రిల్‌నుండి సెప్టెంబరు వరకు ఆడిటును నిర్వహించే నిమిత్తం కేర్ అధికారులు 20-10-97 తేదీన జగిత్యాలలోని ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టును సందర్శించారు.

(ఆ) కేర్ అధికారుల నివేదిక ప్రకారం, కేర్ ఆహార పదార్థాలు స్మగ్లింగు చేయబడ్డాయనే విషయం నిజమే.

(ఇ) అవునండీ.

(ఈ) దోషులుగా గుర్తించబడిన అధికారులను సస్పెన్షనులో వుంచడమైనది. ఈ కేసును విజిలెన్సు కమీషనుకు నిర్దేశించడమైనది.

డా.డి. శివరామ్:– అధ్యక్షా, దోషులను గురించామని, స్మగిలింగ్ అయినదని, అవకతవకలు జరిగాయని చెప్పారు. సమగ్రమైన సమాధానం రాలేదు. కేర్ ఆహార పదార్థాలే కాకుండ ఇతర ఆహార పదార్థాలైన ఆయిల్, నూనె గింజలు కూడా అవకతవకలు చేస్తున్నారు. ఇది రాష్ట్రం మొత్తం మీద ఉన్నది. ప్రకాశం జిల్లాలోని కనిగిరిలో ఏకపక్షంగా అవి అన్నీ అమ్మివేసి లక్షల రూపాయలు తినివేయడం జరిగింది. వాటి గురించి ఏమైన సమాచారం మీదగ్గర ఉంటే మాకు తెలియచేయాలని కోరుతున్నాము. వారిని సస్పెండు చేశారు. Suspension is not a punishment. ఎక్కడైతే పంపే అవకతవకలు జరిగినాయో అక్కడ పాడి గెదలు బాగా పాలు ఇస్తున్నాయి ఈ విషయం తమరి దృష్టికి వచ్చిందా?

శ్రీమతి పి. అరుణ:– అధ్యక్షా జూన్, 1997లో 400 బస్తాలు స్మగిలింగ్ చేయబడ్డాయి అని చెప్పి కేర్ అధికారులు గుర్తించడం జరిగింది. 10వ తారీఖున సి.పి.డి.ఒ., ఎ.సి.డి.పి.ఒ. సెక్షన్ ఆఫీసర్‌ను, వాచ్‌మెన్‌ను కూడా సస్పెండు చేయడం జరిగింది. డిపార్టుమెంటు ఎంక్వైరీ కాకుండా క్రిమినల్ కేసు కూడా బుక్ చేయడం జరిగింది. ఎంక్వైరీ కమీషనర్‌ను కూడి పంపించాము. దీని మీద ప్రత్యేక దర్యాప్తు చేయవలసిన దృష్ట్యా తగు చర్య తీసకొంటామని తమరి ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ రెడ్డి సత్యనారాయణ (మాడుగుల):– అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో జగిత్యాలలో 3 లక్షల రూపాయల విలువగల కేర్ ఆహార పదార్థాలు దుర్వినియోగం అయినట్లు మంత్రిగారు ఒప్పుకొన్నారు. దొరికిన వారే దొంగలు అని కాకుండా రాష్ట్రం మొత్తం మీద అనేక చోట్ల జరుగుతున్నట్లు మాకు అనుమానం. ఎవరైతే దీనికి బాధ్యులో వాళ్ళమీద ప్రత్యేకమైనటువంటి కఠినమైన చర్యలు తీసుకోకపోయినట్లయితే భవిష్యత్తులో చాలా మంది చేసే అవకాశం ఉంది. ఆ రకంగా చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. కేర్ అధికారులు మన దృష్టికి తీసుకొని వచ్చినప్పుడు అక్కడ ఉన్నటువంటి మన ఉద్యోగస్థులు ఏమి చేస్తున్నారు? కేర్ ఉద్యోగస్థులు మన దృష్టికి తీసుకొని వచ్చే దాకా మనకు తెలియదా? వీటి మీద వారి సమాచారం కోరుతున్నాను.

శ్రీమతి పి. అరుణ:– అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో ఒక లక్షా 39 వేల రూపాయల ఫ్రాడ్ జరిగినట్లు సమాచారం ఉన్నది. రాష్ట్రం మొత్తం మీద ఇట్లాంటి అవకతవకలు జరుగుతున్న మాట వాస్తవం. ప్రత్యేకమైన దృష్టిని సారించి మా డిపార్టుమెంటు ఎప్పటికప్పుడు సందర్శనచేసి ఎంక్వైరీ కండక్టు చేస్తామని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

10.10 ఉ. శ్రీమతి కె. ప్రతిభా భారతి:– అధ్యక్షా, గౌరవనీయులైన మంత్రిగారు జవాబు చెబుతూ ఆఫీసర్స్‌పైన యాక్షన్ తీసుకున్నామని అన్నారు. ఎవరెవరిపైన యాక్షన్ తీసుకున్నారు? వారి పేర్లు చెప్పండి. క్రిమినల్ కేసులు కూడా బుక్‌చేశామన్నారు. రాష్ట్రం మొత్తంలో ఎంతమంది ఆఫీసర్స్‌పైన ఎన్ని కేసులు ఈ విధంగా బుక్‌చేయటం జరిగింది? రాష్ట్రం మొత్తం నుండి ఎన్ని కంప్లైంట్స్ మీకు వచ్చాయి? వచ్చినటువంటి కంప్లైంట్స్ ఎప్పుడు వచ్చాయి? మీరు వాటిపైన యాక్షన్ తీసుకున్నారా? తీసుకుంటే ఏ రకమైన యాక్షన్ తీసుకున్నారు?

శ్రీమతి పి. అరుణ:– అధ్యక్షా, జరిగిన విషయం 6వ తేదీ మా దృష్టికి రాగా సంబంధం ఉందని అనుమానించిన ఉద్యోగులను 10వ తేదీ సస్పెండ్ చేశాము. లక్ష్మీబాయ్ అనే సి.డి.పి.ఓ.ను, విజయలక్ష్మి అనే ఎ.సి.డి.పి.ఓ.ను, సెక్షన్ ఆఫీసర్‌ను, వాచ్‌మెన్‌ను సస్పెండ్ చేయటం జరిగింది. రాష్ట్రం మొత్తంలో చూస్తే గుంటూరులో కూడా అదే నెలలో ఈ విధంగా జరిగింది. ఎప్పటికప్పుడు మాకు వచ్చినటువంటి కేసులను జాగ్రత్తగా విచారించి తగు చర్యలు తీసుకుంటున్నామని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. కేశవ్:– సంబంధిత అధికారులను సస్పెండ్ చేశామని అంటున్నారు. సస్పెన్షన్ యీజ్ నాట్ ఏ పనిష్మెంట్. వీరిపైన ఎటువంటి యాక్షన్ తీసుకోదలచారు అనే దానికి మంత్రిగారినుండి జవాబు రాలేదు. పసిపిల్లలకు సంబంధించిన అంశం ఇది. కనుక ప్రభుత్వం మరింత ఖచ్చితంగా యాక్షన్ తీసుకోవాలి. విచారణలు సంవత్సరాల తరబడి నడుస్తున్నాయి. సమాధానాలు రావటం లేదు. కనుక ఎంత టైమ్ ఫ్రేమ్ లోపల యాక్షన్ తీసుకుంటారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల):– అధ్యక్షా, కరీంనగర్ జిల్లా జగిత్యాలలో కేర్ ఆహార పదార్థాలు స్మగ్లింగ్ జరుగుతుంటే కనిపెట్టడం జరిగిందని మంత్రివర్యులు తెలిపారు. స్మగ్లింగ్ జరుగుతున్న ఆహార పదార్థాలను బయట మార్కెట్‌లో వినియోగించిన తరువాత కనుక్కోవటం జరిగిందా? లక్ష్మీబాయి అనే అధికారిని సస్పెండ్ చేయటం జరిగిందని చెప్పారు. ఆమె జగిత్యాలలో ఎప్పటినుండి పనిచేస్తున్నారు? ఛార్జ్ తీసుకుని ఎంతకాదలం అయినది?

శ్రీమతి పి. అరుణ:– అధ్యక్షా, ఎంక్వయిర్ కమీషన్ రిపోర్ట్ ఇంకా రాలేదు. ఫిబ్రవరిలో మేము ఎంక్వయిరీకి ఇవ్వటం జరిగింది. ఎంక్వయిరీ రిపోర్ట్ రాగానే తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటాము. సస్పెన్షన్ ఈజ్ నాట్ ఏ పనిష్మెంట్ అని గౌరవ సభ్యులు చెప్పటం జరిగింది, ఆల్‌రెడీ క్రిమినల్ కేసులను మేము బుక్ చేశాము. జీవన్‌రెడ్డిగారు అడిగిన ప్రశ్నకు సంబంధించి జూలై, 1997లో ఫ్రాడ్ జరిగింది, సి.డి.పి.ఓ. 1997 జూలైలో జాయిన్ అయ్యారు.

## అనంతపురం జిల్లా, చెర్లపల్లి గ్రామంలో భూమి కేటాయింపు

బి7–

*6352– సర్వశ్రీ జె.సి. దివాకరరెడ్డి (తాడిపత్రి), పి. జనార్ధన్‌రెడ్డి, గాదె వెంకటరెడ్డి (పర్చూరు), డి.ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు), కన్నా లక్ష్మీనారాయణ (పెద్దకూరపాడు), ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్), టి. జీవన్‌రెడ్డి, డి.ఎస్. రెడ్యా నాయక్ (డోర్నకల్), కె.ఆర్. సురేష్‌రెడ్డి (బాలకొండ), ఎన్. వరదరాజులురెడ్డి (ప్రొద్దుటూరు), ఇ. ప్రతాపరెడ్డి, డి. నాగేందర్, కె. రామకృష్ణ (అనంతపూర్), పి. నాగేశ్వరరావు, కె. సుబ్బరాజు, డి. చినమల్లయ్య (ఇందుర్తి):– రెవిన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అనంతపురం జిల్లా, పెనుకొండ మండలం, చెర్లపల్లి గ్రామంలో రూ. 5 కోట్ల విలువైన 2,356 ఎకరాల విస్తీర్ణం గల ఇనాము భూమిని ఒకే కుటుంబంలోని సభ్యులకు అక్రమంగా కేటాయించిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా;

(ఆ) హక్కుల రికార్డ్ చట్టం ప్రకారమే హక్కు పత్రాలను అప్పగించారనే విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఈ విషయమై తీసుకొనదలపెట్టిన చర్య ఏమి?

రెవిన్యూ శాఖమంత్రి (శ్రీ టి. దేవేందర్‌గౌడ్):– (అ) 1956, ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతం) ఇనాము (రద్దు, రైతువారికి మార్పు) చట్టం క్రింద పుట్టపర్తి తహసిల్దారు, పెనుగొండ మండల రెవిన్యూ అధికారి 25 మంది లబ్దిదారులకు 1022 ఎకరాల 67 సెంట్ల భూమిని కేటాయించారు.

(ఆ) అవునండి.

(ఇ) 25 మంది లబ్ధిదార్లకు పుట్టపర్తి తహసిల్దారు, పెనుగొండ మండల రెవిన్యూ అధికారి మంజూరుచేసిన రైత్వారీ పట్టాలను హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ సర్వే, సెటిల్ మెంట్లు, భూమి రికార్డుల కమీషనరు 18.11.97న తదుపరి ఉత్తరువులు జారీ అయ్యే వరకు సస్పెండు చేశారు. అనంతపురం కలెక్టరు పంపిన నివేదిక ఆధారంగా, 14–ఏ విభాగం క్రింద షోకాజు నోటీసులజారీ పెండింగులో వుండగా పై విధంగా సస్పెండు చేయడం జరిగింది. సదరు ఉత్తరువులను హైకోర్టు సస్పెండు చేసింది.

సర్వే సెటిల్‌మెంట్లు, భూమి రికార్డుల కమీషనరు 11.12.97న షోకాజు నోటీసులు జారీచేశారు. ఈ విషయం సర్వే, సెటిల్‌మెంట్లు, భూమి రికార్డుల కమీషనరు వద్ద విచారణలో వున్నది.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– అధ్యక్షా, ఇక్కడ ప్రశ్నలో 2,356 ఎకరాల గురించి అడిగితే వారు ఇచ్చిన సమాధానంలో 1,022 ఎకరాల గురించే ప్రస్తావించారు. మిగిలిన భూమి సంగతి ఏమైనది? ఇప్పటికే ఆ రైతు 400 ఎకరాల భూమిని చిన్న, సన్నకారు రైతులకు అమ్మిన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? ఆ విధంగా అమ్మిన భూములను కొనుక్కునే వారి విషయంలో ప్రభుత్వం ఏరకమైన ఆలోచన చేస్తుంది? ఇందులో అవకతవకలు జరిగినందున ప్రభుత్వం దీనిమీద హౌస్ కమిటీ వేసి విచారణ జరిపేందుకు సిద్ధంగా ఉందా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– 1,022 ఎకరాల 67 సెంట్ల భూమికి వారు ఇనాం పట్టాలు ఇచ్చారు. మిగిలిన భూముల విషయాలకు వారు వెళ్ళలేదు. ఎంక్వయిరీలో తేలింది ఏమంటే 233 మంది పేద రైతులు కల్టివేషన్ చేసుకుంటున్నారు. 63 మంది వారి వద్ద కొనుక్కున్నారు. రికార్డ్స్ అన్నీ చూసిన తరువాత ఇనాం పట్టాలు ఇచ్చిన ఈ 1,022 ఎకరాల 67 సెంట్లు, భూమి రాంగ్ అని తేలింది. దాని ఆధారంగా సర్వే, సెటిల్‌మెంట్ మరియు ల్యాండ్ రికార్డ్స్ కమీషనర్ సస్పెన్షన్ ఆర్డర్స్ ఇష్యూ చేశారు. వారికి సరైన ఆపర్చ్యునిటీ ఇవ్వలేదని వారు హైకోర్టుకు పోగా సదరు ఉత్తరువులను హైకోర్టు సస్పెండ్ చేసింది. తరువాత సర్వే, సెటిల్‌మెంట్ మరియు ల్యాండ్ రికార్డ్స్ కమీషనర్ షోకాజ్ నోటీస్ జారీచేశారు. ప్రస్తుతం కేసు వారివద్ద విచారణలో ఉన్నది.

శ్రీ పి. వాగేశ్వరరావు:– అధ్యక్షా, మీ ద్వారా రెవిన్యూ మంత్రిగారిని అడిగేది ఏమంటే ఒక మనిషికి అస్సైన్‌మెంట్ క్రింద ఎంత భూమి ఇవ్వవచ్చు? 1,022 ఎకరాల 67 సెంట్స్ 25 మంది బెనిఫిషియర్స్‌కు ఇచ్చారు. అస్సైన్‌మెంట్ రూల్స్ ప్రకారంగా ఈ భూములు పేదవారికి ఇవ్వాలి. వారు ఒక్కొక్కరికి 40 ఎకరాలు ఇచ్చినట్లు కనపడుతుంది, ఇది ఏదో అసాధారణ విషయంగా కూడా కనపడుతుంది. ఇది ఎప్పుడు ఇచ్చారు? ఎంక్వయిరీ రిపోర్ట్ వచ్చిన తరువాత కూడా మీరు భూములు పేదవారికి పంచామని చాలా ఘోరంగా

అంటున్నారు. మీరు కొంతమందికి ఇష్టం వచ్చినట్లు ఇస్తున్నారు. 25 మందికి 1,022 ఎకరాల భూమిని ఇవ్వటంలో అవకతవకలు జరిగాయని అంటున్నాము కాబట్టి, ఇచ్చిన వ్యక్తి భూమి అమ్ముకున్నారు కాబట్టి, ఎవరినైనా కాపాడాలనే ఉద్దేశ్యం లేకపోతే దయచేసి హౌస్ కమిటీ వేసి విచారణ జరిపించటానికి అంగీకరించండి. Let the things come out in true colours. I requet you to appoint a House Committee.

10.10 ఉ. శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, 1985లో ఈ వ్యవహారం జరిగింది. రెండు దఫాలుగా జరిగింది. ఒకసారి 1985లో, రెండవసారి 1989లో. రెండు పర్యాయాలు ఇచ్చారు. ఎస్సైన్‌మెంట్ కాదు. ఈనాం పట్టాలు ఇచ్చారు. That itself is wrong. అది పొరపాటు అనే విషయాన్ని కనుగొన్నాము. 1995లో based on the report of the Collector, 14–ఏ క్రింద ఇమ్మీడియట్‌గా క్యాన్సిల్ చేయడం జరిగింది. ఎవరినీ షీల్డ్ చేయడం మా ఉద్దేశం కాదు. వారికే అవకాశమిప్పించమని హైకోర్టుకు పోయారు. కాబట్టి దానిని పెండింగులో పెట్టడం జరిగింది. ఎవరినీ షీల్డ్ చేయవలసిన అవసరం లేదని తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, వెయ్యి ఎకరాల భూమి ఎవరి స్వాధీనంలో ఉంది? ఆ కుటుంబం స్వాధీనంలోనే ఉందా, లేక ప్రభుత్వం స్వాధీనం చేసుకుందా? కలెక్టర్ ఆర్డర్స్ ఇచ్చారని చెప్పాను. హైకోర్టు ఆర్డర్స్ ఇచ్చిన తరువాత కూడా వారి స్వాధీనంలోనే ఎందుకు ఉంది? ఒకే కుటుంబానికి చెందిన 25 మంది లబ్ధిదారులు అని తేలిన తరువాత కూడా, అది పూర్తిగా చట్టవిరుద్ధమని ప్రభుత్వానికి తెలియదా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, ఫర్దర్ ఎంక్వయిరీ ఎం.ఆర్.ఓ. తో చేయించాము. 233 మంది ఎస్.సి., బి.సి. మొదలగు వీకర్ సెక్షన్స్ కల్టివేట్ చేస్తున్నారు. అది వారి పొసెషన్‌లోనే ఉందని తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– వారు దళితులే అయితే వారి పొసెషన్‌లోనే వుంటే వారికి పట్టాలు ఇస్తారా?

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, ఐదు కోట్ల రూపాయల విలువచేసే 2356 ఎకరాల ఇనాం ల్యాండ్ గవర్నమెంట్‌కు సంక్రమించిన విషయం వాస్తవమేనా? 1022 ఎకరాలు మాత్రమే 25 మంది బెనిఫిషియరీస్‌కు ఎస్సైన్ చేసినట్లు చెబుతున్నారు. ఇది ఎస్సైన్‌మెంట్ రూల్స్‌కు వ్యతిరేకం. రెండవది, రెండు దఫాలుగా ఎస్సైన్ చేసినట్లుగా ఉంది. ఒకటి తహసీల్దార్, పుట్టపర్తి ఎస్సైన్ చేశారు. రెండవసారి ఎం.ఆర్.ఓ., పెనుగొండ చేసినట్లు చెప్పారు. రెండుసారుల ఏవిధంగా ఎస్సైన్ చేశారు? సుమోటోగా సర్వే, సెటిల్‌మెంట్ కమీషనర్ ఎంక్వయిరీ చేశారన్నారు. దానికి ఎవరైనా అప్పీల్ చేశారా? 1022 ఎకరాలైనా ప్రభుత్వ స్వాధీనంలోనే ఉందా? 232 లబ్ధిదారులకు ఇచ్చినా మిగతాది ప్రభుత్వ ఆధీనంలోనే ఉందా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— రామకృష్ణగారూ....

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:— అదేమిటి అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెప్పకుండానే వేరే సభ్యులకు అవకాశమిస్తున్నారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— మంత్రిగారిని సమాధానం చెప్పనివ్వండి సార్.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:— 2356 ఎకరాల స్థలం సార్. మంత్రిగారిని చెప్ప నివ్వండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— మంత్రిగారు చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు సార్. వారిని చెప్పనివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— అంత తొందరైతే ఎలాగండీ. అందరు సభ్యులు అడిగిన తరువాత మంత్రిగారు ఒకేసారి సమాధానం చెబుతారు.

శ్రీ కె. రామకృష్ణ:— అధ్యక్షా, డి.ఎల్. రవీంద్రారెడ్డిగారు చెప్పింది వాస్తవం. వారు అడుగుతున్నదే నేనూ అడుగుతున్నాను. ఆర్.డి.ఓ. విజయకుమార్ మరియు ఎం.ఆర్.ఓ. ఇద్దరూ వెళ్లి చూశారు. మంత్రిగారి దృష్టికి కొత్తగా తీసుకువచ్చేదేమంటే 1022 ఎకరాలలో 400 ఎకరాలు ఇతరులకు అమ్మేశారు. ఇప్పుడు కూడా అమ్మకాలు జరుగుతున్నాయి. మేము ఈ సందర్భంగా మంత్రిగారిని అడిగేదేమంటే ఎవరైతే అక్రమంగా ఎస్సైన్ చేశారో, ఆ అధికారులపైన మీరు ఏమైనా యాక్షన్ తీసుకున్నారా? దానిపైన వారు హైకోర్టుకు వెళ్లారు కాబట్టి షోకాజ్ నోటీసులు ఇచ్చామని చెబుతున్నారు. ఇంత పెద్ద అక్రమానికి పాల్పడిన అధికారులపై చర్య తీసుకున్నారా, లేక తీసుకుంటారా? ప్రభుత్వం 1022 ఎకరాలే అని చెబుతున్నది, కాని మేము 2356 ఎకరాలని చెబుతున్నాము. దీనిపైన ఒక హౌస్ కమిటీని వేసి విచారణ చేయిస్తారా అని స్పష్టంగా అడుగుతున్నాము.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:— గౌరవ డి.ఎల్. రవీంద్రారెడ్డిగారు రెండుసార్లు ఎస్సైన్ మెంట్ ఇచ్చారని, ఈనాం పట్టాలు ఎప్పుడిచ్చారని అన్నారు. అది ఎస్సైన్‌మెంట్ కాదు. ఒ.ఆర్.సి. పట్టాలు ఇస్యూ చేశారు. 22.5.1985 నాడు 18 మందికి ఇచ్చారు. మొదటి దఫా 811 ఎకరాల 57 సెంట్లు ఇచ్చారు. అప్పుడు తాసీల్దారులుండేవారు. ఎం.ఆర్.ఓ.లు ఉండేవారు కాదు. ఆ తరువాత ఎం.ఆర్.ఓ. పెనుగొండ 7 మందికి 322.26 ఎకరాలు ఇచ్చారు. ఆ విధంగా రెండుసార్లు ఇవ్వడం జరిగింది. ఇలా ఇవ్వడం తప్పు. ఇది పొరపాటు అని తెలిసింది. సూమోటోగా కలెక్టర్ ఎంక్వయిరీ చేసి కమీషనర్‌కు రిపోర్టు పంపించడంతో కమీషనర్ తనకున్న అధికారంతో క్యాన్సిల్ చేశారు. మీరు ఈరోజు హౌస్ కమిటీని వేయమని అడుగుతున్నారు. పొరపాటు జరిగిందని ప్రభుత్వమే గుర్తించింది. ప్రభుత్వం దృష్టికి రాగానే ఇమ్మీడియట్‌గా క్యాన్సిల్ చేయడం జరిగింది. అదేవిధంగా వారు హైకోర్టుకు

వెళ్ళి మరొకసారి అవకాశమివ్వమని అడిగారు. హైకోర్టు ఇచ్చింది. ఆ విధంగా ఫ్రెష్‌గా నోటీసులు ఇచ్చారు. అది కమీషనర్‌గారి ముందు ఉంది. వారు చేసింది పొరపాటు అని కనబడుతూనే ఉంది.

(అంతరాయం)

నన్ను చెప్పనివ్వండి. నేను పూర్తిచేసిన తరువాత మీరు ఏదైనా అడగండి. అధ్యక్షా, ఈ ప్రశ్న నాకు రాగానే, సమాధానం నా అప్రూవల్‌కు వచ్చినప్పుడు ఇందులో ఏదో పొరపాటు జరిగింది, ఏవిధంగా ఇచ్చారో కనుక్కోండి అని చెప్పి, రెస్పాన్సిబుల్ ఆఫీసర్స్ మీద యాక్షన్ ఇనీషియేట్ చేయమని కూడా చెప్పడం జరిగింది. దానికి కలెక్టర్‌గారు ఇద్దరు అధికారులు రెస్పాన్సిబుల్ అని చెప్పారు. కాని వాళ్ళు చాలాకాలం క్రితమే రిటైర్ అయ్యారు కాబట్టి రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం వారి మీద యాక్షన్ తీసుకోవడానికి అవకాశం లేదని చెప్పారు. ఈ వాస్తవాలను సభకు తెలియచేస్తున్నాను.

## హైదరాబాదులో రిజిష్టర్ చేయబడిన క్లబ్బులు

58-

*4051- సర్వశ్రీ సి. కృష్ణయాదవ్ (హిమాయత్‌నగర్), కె. విశ్వనాథం (ఉంగుటూరు), మల్‌రెడ్డి రంగారెడ్డి (మలకపేట), జి. విజయరామారావు (గజ్వేల్), వి. శింగన్న దొర (పోలవరం):- హోం శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలలో, ప్రస్తుతం నిర్వహింపబడుతున్న రిజిస్టర్ చేయబడిన క్లబ్బుల సంఖ్య ఎంత;

(ఆ) సదరు జిల్లాలలో, ప్రస్తుతం ఏవైనా క్లబ్బులు చట్టవిరుద్ధంగా నిర్వహింపబడుతున్నవా;

(ఇ) అయినచో, అట్టి క్లబ్బులపై తీసుకొన్న చర్య ఏది?

హోం శాఖమంత్రి (శ్రీ ఎ. మాధవరెడ్డి):- (అ) హైదరాబాదు నగర అధికార క్షేత్రంలో ఇరవై ఆరు క్లబ్బులను నిర్వహించడం జరుగుతున్నది. రంగారెడ్డి జిల్లాలో రిజిస్టర్డైన ఆరు క్లబ్బులు నిర్వహించబడుతున్నాయి.

(ఆ) హైదరాబాదులోని జూబ్లీ హిల్స్‌లో 'ఎటిసి క్లబ్' అనే పేరుగల ఒక క్లబ్బును అక్రమంగా నిర్వహిస్తున్నారని కనుగొనడం జరిగింది.

(ఇ) సదరు 'ఎటిసి' క్లబ్బును పోలీసులు మూయించారు. 12-1-1998 తేదీన ఆంధ్రప్రదేశ్ గేమింగ్ చట్టంలోని 3, 4 విభాగాల క్రింద నేరం సంఖ్య 71/98లో ఒక కేసును కూడ రిజిస్టరు చేయడం జరిగింది.

శ్రీ సి. కృష్ణయాదవ్:— అధ్యక్షా, ఈ క్వశ్చన్‌ను పోస్ట్‌పోన్ చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— సభ్యుని కోరిక ప్రకారం ఈ క్వశ్చన్‌కు పోస్ట్‌పోన్ చేయడమైనది.

**గుంటూరులోని చలువ గిడ్డంగుల యజమానులచే అమ్మకపు పన్ను ఎగవేత**

59—

*6701— సర్వశ్రీ డి. చినమల్లయ్య, ఎం. ఆంజనేయులు (పెందుర్తి), పి. సారయ్య (పరకాల), వి. నారాయణరావు, కె. సుబ్బరాజు, వి. అబ్బయ్య (ఇల్లెందు):— ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గుంటూరులోని చలువ గిడ్డంగుల యజమానులు, ఇతర రాష్ట్రాలనుండి చేసిన సిమెంటు కొనుగోలుపై భారీ మొత్తంలో అమ్మకపు పన్ను చెల్లించకుండా తప్పించుకొనుచున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఈ పద్ధతిని అరికట్టుటకు ప్రభుత్వం తీసుకొన్న చర్యలేవి?

Deputing the Chief Minister, Minister for Finance (Sri P. Ashok Gajapathi Raju):— (a) Yes, Sir.

(b) Purchase of goods against 'C' — Forms is being closely watched and penal action is also being taken against the persons who misuse them.

10-20 ఉ. శ్రీ డి. చినమల్లయ్య:— అధ్యక్షా, పన్ను ఎగవేసిన వారి పేర్లు సెలవిస్తారా? సిమెంటు వ్యాపారులు అమ్మకం పన్ను విషయంలో ఎంత ఖజానాకు రాకుండా లూటీ చేశారు, వారిపైన ఏవిధమయిన శిక్ష విధిస్తారో వివరించమని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:— యిపుడు మన రాష్ట్రంలో 79 కోల్డ్ స్టోరేజ్ గిడ్డంగులుండగా, 70 కోల్డ్ స్టోరేజెస్ 'సి' ఫార్మ్‌ను అంటే 474 'సి' ఫార్మ్‌ను వినియోగించుకున్నారు, నాలుగు దుర్వినియోగంచ చేశారు. శ్రీ ఎం. సీతారాం కోల్డ్ స్టోరేజ్, గుంటూరు, టర్నోవర్ యిన్వాల్వ్డ్ రూ. 5,00,404, శ్రీ రాయల అప్పారావు — నాగరత్నమ్మ కోల్డ్ స్టోరేజ్, గుంటూరు, టర్నోవర్ యిన్వాల్వ్డ్ రూ. 8,39,910-19, తులసి కోల్డ్ స్టోరేజ్, గుంటూరు, టర్నోవర్ యిన్వాల్వ్డ్ రూ. 11,57,027 మరియు చైతన్య కోల్డ్ స్టోరేజ్, గుంటూరు, టర్నోవర్ యిన్వాల్వ్డ్ రూ. 9,34,751 కాగా టోటల్ టర్నోవర్ రూ. 34,92,102/—. They are not traders in cement. They do not manufacture anything. In fact, in this case the Commissioner has issued a circular on 24.12.98 stating that

since they do not manufacture anything, 'C' forms shall be denied to those who are not involved in manufacturing or trading activities. With regard to supplementary, none of the Cold-storages manufacture cement.

ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. ప్రమాద బాధితులకు నష్టపరిహారం

60-

*4657- సర్వశ్రీ ఎస్. వెంకట వీరయ్య (పాలేరు), ఎం.ఏ. గఫూర్ (కర్నూలు), ఎన్. నర్సింహారెడ్డి (నల్గొండ), జె. రంగారెడ్డి (మిర్యాలగూడ), పి. రామయ్య (నిడుమోలు), జె. వెంకయ్య (అల్లూరు), ఎన్. రామమోహన్‌రావు (మంగళగిరి):- రవాణా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆర్.టి.సి. బస్సు ప్రమాదాలలో బాధితులకు నష్టపరిహారం చెల్లించే విషయంలో ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. అనుసరించే కార్య విధానమేమి;

(ఆ) ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. బస్సులు థర్డ్‌పార్టీ భీమాను కలిగియుంటున్నాయా;

(ఇ) అయినచో, ఇన్స్యూరెన్స్ కంపెనీలనుండి ఏ విధమైన క్లెయిమ్ చేయుటకైనా ఆర్.టి.సి. బస్సు ప్రమాదాల బాధితులు అర్హులేనా;

(ఈ) ఖమ్మం జిల్లా, వైరా మండలం, కనిగిరి శిరిపురం గ్రామంవద్ద 11.1.1997న ఎ.ఇ.జడ్. 2669 నెంబరు గల ఆర్.టి.సి. బస్సు ప్రమాదంలో చిక్కుకొన్న బాధితులకు చెల్లించిన నష్టపరిహారమెంత?

రవాణా శాఖమంత్రి (శ్రీ కె. చంద్రశేఖర్‌రావు):- (అ) ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. బస్సులతోసహా అన్ని బస్సు ప్రమాదాలలో చిక్కుకున్న బాధితులు, మోటారు ప్రమాదాల క్లెయిముల ట్రిబ్యునలు నిర్ణయించినట్లుగా నష్టపరిహారం పొందడానికి అర్హులు. దీనిని గమనించి లాయర్లు ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. బస్సుల మూలంగా జరిగిన ప్రమాదాలలో, చిక్కుకొన్న బాధితులు లేదా వారిపై ఆధారపడినవారి ప్రయోజనం కంటె తమ ప్రయోజనం కొరకు, వారు (లాయర్లు) కార్పొరేషనుపై క్లెయిములను దాఖలు చేయించడానికి బాధితులు లేదా వారిపై ఆధారపడినవారి వద్దకు వెళ్ళుచున్నారు. న్యాయస్థానం వెలుపల పరిష్కారాన్ని ప్రోత్సహించడానికై, కార్పొరేషను నష్టపరిహార ప్యాకేజీనొకదానిని రూపొందించింది.

ప్రమాదం సంభవించిన తరువాత వారం రోజులలోపల సంబంధిత డిపో మేనేజరు బాధితులకు లేదా వారి వారసులకు కార్పొరేషను ప్యాకేజీ గురించి తెలియచేసి, సత్వర సహాయం అందించడానికై క్లెయిముదారులనుండి క్లెయిము పేపర్లను తీసుకొంటారు. మొత్తాన్ని మంజూరు చేయడానికి ప్రాంతీయ మేనేజర్లకు అధికారమివ్వడం జరిగింది.

ప్రాంతీయ మేనేజరు, డిపో చీఫ్ ట్రాఫిక్ మేనేజరు, ఆ ప్రాంతంలోని డిప్యూటీ చీఫ్ అకౌంట్సు అధికారితోకూడిన ఒక కమిటీ క్లెయిమును పరిశీలించి, ఒక్కొక్క కేసులోనూ, చెల్లించవలసిన మొత్తాన్ని నిర్ణయించి, సత్వరంగా పరిష్కారమయ్యేలా చూస్తుంది. సాధారణంగా ప్రమాదం సంభవించిన 60 రోజులలోగా నష్టపరిహారాన్ని చెల్లించడం జరుగుతుంది. కార్పొరేషను ఇవ్వచూపిన నష్టపరిహారాన్ని క్లెయిముదారులు అంగీకరించక, కేసును దాఖలుచేసే సందర్భంలో, లోక్ అదాలత్‌ద్వారా న్యాయస్థానం వెలుపల క్లెయిమును పరిష్కరించే నిమిత్తం, మరణం సంభవించినట్లైతే, ఒక లక్ష రూపాయల గరిష్ఠ మొత్తాన్ని మంజూరు చేయడానికి ఆర్.టి.సి. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లకు అధికారమివ్వడం జరిగింది. న్యాయస్థానం వెలుపల లేదా లోక్ అదాలత్‌ద్వారా క్లెయిముల పరిష్కారం కానట్లైతే, మోటారు ప్రమాదాల క్లెయిముల ట్రిబ్యునలు డిక్రీ ప్రకారం చెల్లింపు చేయడం జరుగుతుంది.

(ఆ) మూడవ పార్టీ భీమానుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను మినహాయించడమయింది.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

(ఈ) ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. మరణించిన వారిలో ముగ్గురికి, ఒక్కొక్కరికి రూ. 60,000/– లను క్లెయిముల తుదిపరిష్కారంగా పూర్తి నష్టపరిహారాన్ని వారి వారసులకు క్లెయిముచే అంగీకరించవలసి ఉంది. వీరికి తోడు, ఈ ప్రమాదం 9 మంది వ్యక్తులు, సర్వీసు కండక్టరుకు దెబ్బలు తగిలాయి. ఈ 9 మంది వ్యక్తులలో 7 గురికి ఒక్కొక్కరికి రూ. 1000/– ల చొప్పున, ఒకరికి రూ. 5000/– ల చొప్పున ఎక్స్‌గ్రేషియాను చెల్లించడమయింది. 9వ వ్యక్తికి చిన్నచిన్న గాయాలు మాత్రమే తగిలాయి.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య:– అధ్యక్షా, మీద్వారా మంత్రిగారిని ఒక ప్రశ్న అడుగదలచుకున్నాను. జనరల్ యిన్సూరెన్సు గాని యితరత్రా లక్ష రూపాయలకు పైగా ఆర్థిక సహాయం యివ్వడం జరుగుతోంది. ప్రకృతి వైపరీత్యాల మూలంగా చనిపోయిన వారికి కూడా ప్రభుత్వం లక్ష రూపాయలు యిస్తోంది. అయితే ఆర్.టి.సి. బస్సులో టికెట్‌కొని ప్రయాణం చేసేటపుడు చనిపోతే కేవలం రూ. 50 వేల నుంచి 60 వేల దాకా యిస్తుండటంతో వారు నష్టపోతున్నారు. ఖమ్మం జిల్లా వైరా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయిన వారికి లక్ష రూపాయలు (ఒక్కొక్కరికి) యివ్వడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా? చనిపోయిన వారిలో చాలావరకు వ్యవసాయ కార్మికులే వున్నారు. వారికి కేవలం రూ. 60 వేల యివ్వడంవల్ల నష్టపోయారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడానికి పరిశీలిస్తున్నామని మంత్రిగారు గతంలో చెప్పడం జరిగింది. ప్రమాదంలో 9 మందికి గాయాలు అయ్యాయి. వారు ప్రైవేటు ఆర్థోపెడిక్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవడం వల్ల చాలా డబ్బును ఖర్చు చేయవలసివచ్చింది. తాత్కాలిక ఉపశమనం కోసం యిచ్చే వెయ్యి రూపాయలను పదివేల రూపాయలకు పెంచుతారా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖరరావు:- ఈ థర్డ్ పార్టీ యిన్సూరెన్స్ సిస్టంను 1965లో ప్రభుత్వం మినహాయించింది. సెక్షన్ 140, మోటారు వెహికల్ యాక్ట్ ప్రకారం వ్యక్తి మరణించిన సందర్భంలో రూ. 50 వేలు, డిస్ఎబిలిటీ ఏర్పడితే రూ. 25 వేలు యివ్వడం జరుగుతుంది. అయితే సెక్షన్ 140లో పేర్కొన్న మొత్తాన్ని కొంచెం పెంచి, బస్సులో ప్రయాణించే వ్యక్తి మరణించినట్లయితే అతనికి రూ. 70 వేలు, రోడ్ యూసర్, అంటే స్కైకిలిస్ట్‌గాని, ఎద్దులబండికి సంబంధించిన వ్యక్తిగాని చనిపోతే రూ. 60 వేలు యివ్వడం జరుగుతుంది. ప్రమాదంలో డిస్ఎబిలిటీ ఏర్పడితే తాత్కాలిక ఉపశమనం క్రింద రూ. వెయ్యి నుంచి రెండువేల దాకా ఎక్స్‌గ్రేషియా యివ్వడం జరుగుతుంది. ఈ చెల్లింపుల విధానంలో ఎం.ఎ.సి.టి. ప్రకారం ఒక పద్ధతి ఉంది. దాని ప్రకారం ఆర్.టి.సి. వాళ్ళు ఎక్స్‌గ్రేషియా యిస్తున్నారు. వ్యక్తి ఆర్జించే విధానం, అతని ఆదాయం మరియు లైఫ్ స్పాన్ మొదలైన విషయాలను గమనంలోకి తీసుకొని చెల్లింపులు చేయడం జరుగుతుంది.

ముగ్గురికి యిదివరకే డబ్బులు యివ్వడం జరిగింది. ఒక వ్యక్తి యొక్క వారసులు కోర్టుకు వెళ్ళారు. కోర్టునుంచి ఏవిధంగా తీర్పు వస్తే ఆ విధంగా క్లెయిమ్ యివ్వడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

Mr. Deputy Speaker:- Qyestion Hour is over. Now Zero Hour.

## జీరో అవర్

శ్రీ గాదె వెంకటరెడ్డి:- సార్, యిపుడు నేను మాట్లాడబోయేది అసెంబ్లీ నియోజక వర్గం అభివృద్ధి పథకం గురించి. దీన్ని 1992-93 లో ఆనాటి ముఖ్యమంత్రిగారు శ్రీ జనార్ధన్‌రెడ్డి ప్రవేశపెట్టారనే విషయాన్ని ఒకసారి జ్ఞాపకం చేస్తున్నాను. ఈ పథకాన్ని ఎందుకు ప్రవేశపెట్టారంటే, శాసనసభ్యులు తమ నియోజకవర్గానికి వెళ్ళినపుడుగాని, పర్యటనా సందర్భంలో ఆ ప్రాంత ప్రజలు తమతమ చిన్న చిన్న కార్యక్రమాలను గురించి గాని, లేదా అవసరాల గురించిగాని, వాటిని శాసనసభ్యుని దృష్టికి తీసుకువచ్చినప్పుడు, ఆ విషయాన్ని ప్రభుత్వానికి పంపించకుండా, ఎస్టిమేషన్స్ తయారుచేయకుండా, జాప్యాన్ని నివారించడానికి, వీలైనంత త్వరగా ఆ కార్యక్రమాలను చేపట్టడానికి తానే స్వయంగా ఆ కార్యక్రమాలను చేపట్టడానికి దీనివల్ల వీలవుతుంది. దీని క్రింద ఒక్కొక్క నియోజకవర్గానికి రూ. 50 లక్షలు యివ్వడం జరుగుతోంది. యిందులో రూ. 25 లక్షలు హౌసింగ్‌కు, మిగతా రూ. 25 లక్షలు యితర ప్రజోపయోగ కార్యక్రమాలను వినియోగించడం జరుగుతోంది. ఆనాడు 1992-93లో హౌసింగ్‌కు సంబంధించి రూ. 8 వేలు వుండేది. దాంట్లో రూ. 37.50 సబ్సిడీ క్రింద యివ్వగా, మిగతా మొత్తాన్ని లబ్ధిదారుడు భరిస్తాడు. రూ. 25 లక్షలను సబ్సిడీ క్రింద యిచ్చే అమౌంట్‌తో డివైడ్ చేస్తే, ఆనాడు ఒక్కొక్క శాసనసభ్యునికి 666 ఇళ్ళు యివ్వడం జరిగిందనే విషయాన్ని ఒకసారి జ్ఞాపకం చేస్తున్నాను. కీర్తిశేషులు శ్రీ ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు మళ్ళీ 1995-96 లో ఈ కార్యక్రమాన్ని ప్రకటించడం జరిగింది. డబ్బులు రిలీజ్ అయిన తరువాత ఆ ముఖ్య మంత్రిగారు మారిపోయారు, కొత్త ముఖ్యమంత్రిగారు వచ్చారు. మన ముఖ్యమంత్రిగారు

10.30 ఉ. చేసిన ఘనకార్యమేమిటంటే 25 లక్షల రూపాయలు హౌసింగ్ కోసం ఇచ్చారు. ఇంకొక 25 లక్షల రూపాయలు ఎ.సి.డి.ఎఫ్. ఫండుకి ఇచ్చారు. దానిలో 3 లక్షల రూపాయలు పి.డబ్ల్యు.డి. ఫండ్సుకి, 2 లక్షలు రూపాయలు ఆర్. అండ్ బి. డిపార్టుమెంటుకి మిగిలిన 20 లక్షల రూపాయలు హౌసింగ్‌కు ఇచ్చారు. పదివేల రూపాయలు ఉన్న ఇంటి ధరను 12 వేల రూపాయలు పెంచారు. ఇంతకుముందు అప్పు 4,750/- రూపాయలు ఉంటే ఇప్పుడు దానిని ఏడువేల రూపాయలు చేసి, 4,750/- రూపాయలు సబ్సిడీకి, 200/- రూపాయలు బెనిఫిషియరీకి అని అన్నారు. ఈ ఇరవై లక్షల రూపాయలలో ఒక్కొక్క ఇంటికి పన్నెండు వేల రూపాయల చొప్పున, ఒక్కొక్కరికి 170 ఇళ్ళు మాత్రమే వచ్చాయి. దీనిని శాసనసభ్యులందరూ ఆలోచించవలసిన విషయం. శాసన సభ్యునికి రావలసిన ఇళ్ళ సంఖ్య తగ్గిపోయింది. వారి పవర్సును కట్ చేశారు. 1995-96లో డబ్బు సరిగా రిలీజ్ చేయనందున, పనులు సరిగా జరగలేదు. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్స్ సరిగా జరగనందున ట్రెజరీలనుండి ఆ డబ్బును రిలీజ్ చేసి ఖర్చు పెట్టడానికి అవకాశం లేకుండా పోయింది. 1995-96 లో చేసిన పనులకు డబ్బు ఇంతవరకు రిలీజ్ కాలేదు, టైము అయిపోయిందనే పద్ధతిలో చెబుతున్నారు. దీనిని గవర్నమెంట్ కన్సిడర్ చేయవలసిన అవసరం ఉంది. 1995-96 సంవత్సరం అయిపోయింది.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- బ్రీఫ్‌గా చెప్పండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- 1997-98 లో అందరు శాసనసభ్యులు డిమాండు చేయగా అసెంబ్లీలో హామీ ఇచ్చి 1997-98 ఆఖరిలో ఈ ఫండు గురించి నిర్ణయం చేశామని ప్రకటన చేయడం జరిగింది. తరువాత మాకు వర్క్సు శాంక్షన్ చేయమని అంటే 1997-98 ఫిబ్రవరిలో లాకీదు పంపించారు. తరువాత మేము కలెక్టరు వద్దకు వెళ్లి డబ్బు వచ్చిందంట కదా, ఇంకా శాంక్షన్ చేయలేదేమని అడిగితే, కలెక్టరుగారు ఇప్పుడు ఎలక్షన్స్ వచ్చాయి, దీని విషయం మీరు మాట్లాడడానికి వీలులేదని, కాన్స్టిట్యుయెన్సీ డెవలప్‌మెంట్ మీటింగ్ జరగటానికి వీలులేదని, మేము ఏది శాంక్షన్ చేయటానికి వీలులేదని సమాధానము ఇచ్చారు. 1997-98 లో నయాపైసా ఇవ్వలేదని మనవిచేస్తున్నాను. శాసనసభ్యులకు రావలసిన ఇళ్ళు ఎన్ని ఇస్తున్నారో అగమ్యగోచరంగా ఉంది. ముఖ్యమంత్రిగారికి తెలుసు కాని మాకు తెలియదు. ఎ.సి.డి.పి. ఫండ్స్ క్రింద ప్రభుత్వం ఎన్ని ఇళ్ళు ఇవ్వబోతుందనే మాట ఇంతవరకు లేకపోతే ఎలా? ఎన్నో ఆర్డర్స్ ఇచ్చాము, చేశాము అంటారు కాని అవి కాగితాలకే పరిమితమై ఉన్నవి. శ్రీ అశోక్ గజపతిరాజుగారు పెద్ద ఉపన్యాసం చెబుతారు, కాని కార్యక్రమాలకు వచ్చేసరికి ఏ మాత్రం స్పందించక, స్పెసిఫిక్ ఆర్డర్స్ ఇవ్వకుండా ఉంటారు. ఒక్క జీతాల బిల్లులు తప్ప, ఏ బిల్లు మార్చడానికి వీలులేదని ట్రెజరీలకు ఆదేశాలు మాత్రం పంపుతారు. ఎవరైనా హైదరాబాదు వచ్చి పైరవీ చేసుకుని ఎల్.ఓ.సి. తీసుకుంటే కాని ఈ కార్యక్రమం నడవదంటున్నారు. 1995-96 లో జరిగిన పనులన్నీ ఎక్స్‌టెండ్ చేయండి, డబ్బు కూడ ఆల్‌రెడీ రిలీజ్ అయింది. ఈ పనులకు ఎక్స్‌టెన్షన్

ఇవ్వమని, అధికారులకు ఉత్తర్వులు జారీచేయమని కోరుతున్నాను. 1996-97 లో చేసిన పనులకు డబ్బు పే చేయలేదు; దానికి కూడా ఉత్తర్వులు జారీచేయండి. 1997-98 కి గాను ఎ.సి.డి.పి. ఫండుకు డబ్బు రిలీజ్ చేయండి. ఎన్ని ఇళ్ళు శాంక్షన్ చేయబోతున్నారో స్పెసిఫిక్‌గా కలెక్టరుకు, ప్రభుత్వాధికారులకు ఆర్డర్స్ ఇవ్వండి. 25 లక్షల రూపాయలను సబ్సిడీ వరకు వరకు డివైడ్ చేసి ఒక్కొక్క శాసనసభ్యుడికి ఐదు వందలు లేదా ఆరు వందల ఇళ్ళు ఇచ్చే విధంగా చేయమని కోరుతున్నాను. తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు అడగలేక పోతున్నారు, మేము అపోజిషన్‌లో ఉన్నాం కాబట్టి అడుగుతున్నాము. 1998-99 గురించి అడుగుతున్నారు, 1997-98 కి సంబంధించి ఇంకా కాలేదు. దీని గురించి అశోక్‌గజపతి రాజుగారు ఆలోచిస్తామని, చేస్తామని సమాధానం చెప్పకుండా అసెంబ్లీలో ఖచ్చితంగా స్పష్టమైన ఆదేశాలు ఇస్తారని, శాసనసభ్యులను గౌరవించే పద్ధతిలో చెబుతారని సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- అధ్యక్షా, తమరు నన్ను రెండుసార్లు పిలిచారు, అయితే మైకు అయినా కట్ చేయాలి లేదా సభ్యులు అయినా కూర్చోవాలి. లేకపోతే నేను సమాధానం చెప్పడం కష్టం అవుతుంది. అందరి శాసనసభ్యులతోపాటు గాదె వెంకటరెడ్డిగారి సుదీర్ఘ ఉపన్యాసమును నేను విన్నాను. మొదటిది తొమ్మిదవ శాసనసభలో ఒకసారే ఎ.సి.డి.పి. ఫండు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు....

(అంతరాయం)

నేను మాట్లాడుతున్నప్పుడు వారందరూ లేచి నాపై పడితే నేను ఏమి చేసేది, తమరి ప్రొటెక్షన్ కోరడం తప్ప. In the 10th Assembly twice it has been given. It has never been in the past i.e., in the 9th Assembly. మిగతా విషయాలు నోట్ చేసుకున్నాను, ఐ షల్ కన్సిడర్.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):- అధ్యక్షా, మన ఆంధ్రప్రదేశ్‌లో ఇరవై ఆరులక్షల చేనేత మగ్గాలు ఉన్నాయి. వారు ఉత్పత్తి చేసే సరుకులకు మార్కెట్ ఫెసిలిటీ క్రియేట్ చేయాలి. వారు ఉత్పత్తి చేసే సమయంలో వారికి కేంద్ర ప్రభుత్వం వారు ఒక స్కీము ఇచ్చారు. దాని ప్రకారం ఉభయగోదావరి జిల్లాలకు నెల్లూరు జిల్లాకు కలిపి 26 వేల రూపాయలు షెడ్లు, ఇళ్ల నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. కేంద్ర ప్రభుత్వం నాలుగు కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి జమచేశారు. వారు జమచేసిన తరువాత ఉభయగోదావరి, నెల్లూరు జిల్లాలకు ఒక్క ఇల్లు కూడా నిర్మాణం చేయలేదు. అంతకుముందు నాబార్డు వారు అదే స్కీము క్రింద డబ్బు గ్రాంటు చేయడం జరిగింది. ఆ నాబార్డు ఇచ్చిన డబ్బు కాని, రెండు వేల హౌస్ కాని లేవు. ఈ మూడు జిల్లాలకు ఈ స్కీమ్ క్రింద పన్నెండు వేల రూపాయలు వర్క్‌షెడ్ నిర్మాణం కోసం, నాలుగువేల రూపాయలు కొత్త పరికరాలకోసం కేటాయించండి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బును వినియోగించకుండా ఆ డబ్బును అట్టే పెట్టేశారు. ఇప్పటికి బడ్జెట్ స్పీచ్‌లో కాని, గవర్నర్

స్టేట్‌లో 26 లక్షల మగ్గాలు ఉన్న చేనేత కార్మికులకు అన్ని విధాల సహాయం చేస్తామని, అనేక సందర్భాలలో చెప్పారు· కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బును ఎక్జిక్యూషన్‌లో పెట్టలేని పరిస్థితి వచ్చింది· దీనిని సీరియస్‌గా తీసుకుని తక్షణమే ఈ నాలుగు కోట్ల రూపాయలకు సంబంధించి మూడు జిల్లాలలో శాంక్షన్ అయిన ఇండ్ల నిర్మాణానికి పూనుకుంటారా?

శ్రీ నిమ్మల కిష్టప్ప:– అధ్యక్షా, పైలెట్ ప్రాజెక్ట్ స్కీము క్రొత్తగా ప్రవేశపెట్టడం జరిగింది· దీనిలో సహకారరంగంలో ఉన్నవారికి కాకుండా ఉన్న వీవర్స్ కోసం ఈ స్కీమ్ పెట్టారు నూతనంగా ఈ స్కీమును తొమ్మిది జిల్లాలలో ఇంప్లిమెంటు చేయాలనే ఉద్దేశ్యంతో, జిల్లాకు రెండు వందల యూనిట్లు ఇంప్లిమెంటు చేయాలనే ఆలోచనతో, ఈరోజు స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీలో ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది· ఇప్పటికే నల్గొండ, అనంతపురం జిల్లాలలో ఇంప్లిమెంటు చేయడం జరిగింది· ఈ స్కీమ్ క్రింద నాలుగు కోట్ల రూపాయలు రావడం అవాస్తవం· ఇది హౌసింగ్ స్కీమ్ క్రింద వచ్చింది· ఒక వెయ్యి హౌసెస్ స్కీమ్ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం రెండూ కలిసి ఇంప్లిమెంట్ 10·40 ఉ· చేస్తున్నాయి· అయితే ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి జిల్లాలలో గత సంవత్సరం కురిసిన అధిక వర్షాలవల్ల ఇళ్లు దెబ్బతిన్నవారికి ఈ సంవత్సరం థౌజెండ్ హౌజెస్ ఇవ్వడం జరిగింది· ఇక వర్క్‌షెడ్‌కు గతంలో ఇస్తున్న 22,500 రూపాయల మొత్తాన్ని పెంచాలనే ఆలోచన వుంది, ఆ ఫైల్ సర్క్యూలేషన్‌లో ఉంది· తొందరలోనే దానిని ఇంప్లిమెంట్ చేయాలనే ఆలోచనతో ఉన్నాం· అయితే ప్రభుత్వ గేరంటీ విషయంలో లేట్ అవుతున్నదనే మాట వాస్తవం·····

శ్రీ వంకా సత్యనారాయణ:– ఈ పైలట్ స్కీమ్ అమలు జరిగిందా?····

శ్రీ నిమ్మల కిష్టప్ప:– పైలట్ ప్రాజెక్టు క్రింద కేంద్ర ప్రభుత్వంగానీ, రాష్ట్ర ప్రభుత్వం గానీ డబ్బు ఇవ్వడం లేదు· అందుకు ఇచ్చే 26 వేల రూపాయలు టోటల్‌గా బ్యాంకే ఇస్తుంది· 20,800 రూపాయలు బ్యాంకు ఇస్తే, 5200 రూపాయలు వీవర్ భరించ వలసి ఉంటుంది· ఆ స్కామ్ క్రింద మాత్రమే కేంద్ర ప్రభుత్వంగానీ, రాష్ట్ర ప్రభుత్వం గానీ నిధులు ఇవ్వడం లేదు· అందువల్ల ఆ స్కీమ్‌ను ఇంప్లిమెంట్ చేయడానికి స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ చెప్పడం జరిగింది· ఈ సంవత్సరం మార్చి 31 లోపల ఇంప్లిమెంట్ చేయాలని చెప్పడం జరిగింది· 4 కోట్లు ఇచ్చింది మాత్రం హౌసింగ్ స్కీమ్ ఇంప్లిమెంట్ చేయడానికి· ఇక గతంలో ఇస్తున్నటువంటి 22,500 రూపాయల మొత్తాన్ని పెంచాలనే ఆలోచన వుంది, ఆ ఫైల్ సర్క్యులేషన్‌లో వున్నందువల్ల ఆలస్యం జరుగుతోంది తప్ప వేరే కాదు·

శ్రీ టి· వెంకయ్య (సంతనూతలపాడు):– అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో కీలకమైన వాణిజ్య పంట పొగాకు· అయితే ఈ సంవత్సరం వర్షాభావం చాలా తీవ్రంగా వుండి వ్యవసాయం దెబ్బతినడంవల్ల ప్రకాశం జిల్లాలోని 56 మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించ చేశారు· ఇక్కడ పాయింట్ ఏమిటంటే ఏదోరకంగా పొగాకు పంటను ఏదోవిధంగా బ్రతికించారు· పొగాకు పంటలో 80 శాతం లోగ్రేడ్ వస్తుంది, ఫస్ట్ గ్రేడ్ చాలా తక్కువగా వస్తుంది· అయితే లోగ్రేడ్ పొగాకును అమ్మదామంటే వ్యాపారులంతా సిండికేట్‌గా ఏర్పడి

ధర రానివ్వడం లేదు, సరుకును కొనడంలేదు. అందువల్ల నేను ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే పొగాకు ఉత్పత్తిదారుల సొసైటీ ఉంది. గతంలో కీర్తిశేషులు ఎన్.టి. రామా రావుగారు దానికి రెండున్నర కోట్ల రూపాయలు ఇచ్చి కాంపిటేషన్‌కు నిలబెట్టి ధర రాబట్టేందుకు కృషి చేశారు. అదే పద్ధతిలో ఇప్పుడు ముఖ్యమంత్రిగారు జోక్యం చేసుకొని ఆ సొసైటీకి 5 కోట్లు ఇచ్చి ఆ సొసైటీని మార్కెట్లో నిలబెట్టి కాంపిటేషన్‌కు రాకపోతే రైతులు సర్వనాశనం అయిపోయే పరిస్థితి ఉంది. అందువల్ల 5 కోట్లు ఇచ్చి సొసైటీని పునరుద్ధరించాలని కోరుతున్నాను. ఇక రెండవది కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తెచ్చి, రాష్ట్ర ప్రభుత్వం ఎస్.టి.సి.ని కూడా రంగంలోకి దించవలసిన అవసరం ఉంది. ప్రకాశం జిల్లాలోని 56 మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించడమే కాక, ఋణాలను ఏడు సంవత్సరాల పాటు రీషెడ్యూల్ చేస్తామని చెప్పారు, కాని అది ఇప్పటివరకూ అమలులోకి రాలేదు. రిజర్వు బ్యాంకు ఆర్డర్స్ వచ్చినా అది ఆచరణలోకి రాలేదు. కొద్దో గొప్పో రైతాంగం అమ్ముకొనే పొగాకును బ్యాంకర్స్ ఆపుచేసే పరిస్థితి వచ్చింది. అందువల్ల లోన్స్ రీషెడ్యూల్‌కొరకు తప్పకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను. అంతేకాదు, తాకట్టు పెట్టిన బంగారాన్ని వేలం వేయడానికి బ్యాంకర్స్ సిద్ధమౌతున్నారు. అందువల్ల వేలాన్ని ఆపి ఆ లోన్స్‌ను కూడా రీషెడ్యూల్ క్రిందికి తీసుకురావాలని కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు పొగాకు ధరల గురించి చెప్పారు. సదరన్ సాయిల్స్, బ్లాక్ సాయిల్స్‌లో వేసుకొన్నదానికి నార్తన్ లైన్ సాయిల్స్ కంటె ఎక్కువ ధరలు ఇవ్వడం జరిగింది. అయితే నార్తన్ లైన్ సాయిల్స్‌లో కలర్‌కంటే, గ్రేడ్ కంటే బ్రౌన్ స్పాట్ ఎక్కువ వస్తోంది. వీటిగురించి నేను టొబాకో బోర్డుతో, ఐ.టి.సి.తో మాట్లాడడం జరిగింది. అన్ని విషయాలను దృష్టిలో పెట్టుకొని - ప్రెస్‌ను ఇంక్రీస్ చేస్తామని వారు ఎస్యూరెన్స్ ఇచ్చారు. లోన్స్ రీషెడ్యూలింగ్ గురించి వారు చెప్పారు. ఆర్.బి.ఐ. నార్మ్స్ ప్రకారం నేషనల్ బ్యాంక్స్‌వారు కూడా ఇంప్లిమెంట్ చేయడానికి అంగీకరించారు. కోఆపరేటివ్ బ్యాంక్, ఆప్కాబ్ మటుకు నాబార్డు అంగీకరించ లేదని చెప్పారు. వారు వారియొక్క స్వంత సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ విషయమై ఆర్.బి.ఐ.తో కూడా చర్చిస్తున్నాం. త్వరలోనే నాబార్డు, ఆప్కాబ్ కూడా ఆర్.బి.ఐ. పాకేజీని ఇంప్లిమెంట్ చేసేట్టు తగు చర్య తీసుకోబుతున్నాం. ముఖ్యమంత్రిగారు కూడా ఆర్.బి.ఐ.కి లెటర్ వ్రాయడం జరిగింది, దానిని ఇంప్లిమెంట్ చేయబోతున్నామని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ పి. రామస్వామి (మహారాజ్‌గంజ్):- అధ్యక్షా, ఈవేళ రాష్ట్ర పరిస్థితి చూస్తే ఎంతోమంది పేదవాళ్ళు గ్రామాలలో పనులు దొరక్క, సంపాదన లేక పస్తులు వుండవలసిన పరిస్థితులలో పట్టణాలను వలస వచ్చి ఏదోవిధంగా బ్రతకాలని ప్రయత్నం చేస్తున్న పరిస్థితులలో ప్రభుత్వం గాని, మంత్రులుగాని, ముఖ్యమంత్రిగారు గాని పేదవాళ్ళ గురించి చాలా మాట్లాడతారు కాని వారికి సహాయం చేయవలసి వచ్చేసరికి మాత్రం పట్టించుకోని పరిస్థితి ఉంది. ఈరోజు రాష్ట్రంలోని చాలా గ్రామాలనుంచి పేద ప్రజలు సిటీకి వచ్చి ఈ సీజన్‌లో చెరకు బండ్లు పెట్టుకొని బ్రతుకుదామనుకొంటే అందుకు కూడా అవకాశం లేకుండా వారు అసలు సంపాదన చేయకముందే పోలీసులు వారిని తీసుకువెళ్ళి

చలాన్ చేయడం, బళ్ళు గుంజుకోవడం, కొట్టడం చేస్తున్నారు. ఇది మంచి విధానం కాదు. ఇదే విషయమ్మై నేను టెలిఫోన్‌లో కమీషనరుగారితో మాట్లాడాను. బీదవాళ్ళు ఈ సీజన్‌లో రెండు, మూడు మాసాలపాటు సిటీలో చెరకు బండ్లు పెట్టుకొని బ్రతుకుతారు, వారికి సహాయం చేయమని పోలీసు వారికి చెప్పండి అని నేను కమీషనరుగారిని రిక్వెస్టు చేసి వారం రోజులైంది. వారం రోజులనుంచి ఆ బీదవాళ్ళంతా తిండికి లేక పస్తులతో పండు కొంటున్నారు. వారు ఒక జులూస్ రూపంలో నా దగ్గరకు వస్తే చెప్పాను, ఈరోజు తప్పకుండా హౌస్‌లో ఈ విషయమ్మై మాట్లాడి హోం మినిస్టరుగారి దయాదాక్షిణ్యాలతో పర్మిషన్ ఇప్పిస్తానని చెప్పాను. అందువల్ల మీద్వారా హోం మినిస్టరుగారికి మనవిచేసేది ఏమిటంటే కమీషనర్‌గారికి, పోలీసువారికి ఆదేశాలు ఇచ్చి వారు బ్రతికేందుకు ఆధారం కల్పించాలి.

శ్రీ డి. నాగేందర్:- ఇక్కడ చాలా ఇబ్బంది పడుతున్నారు....

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఎక్కడ?.....

శ్రీ పి. రామస్వామి:- హోం మినిస్టర్‌గారు ఎక్కడ అని అంటే ఏం సమాధానం చెప్పాలి....

శ్రీ ఎ. మాధవరెడ్డి:- నాగేందర్‌గారిని అడుగుతున్నాను.....

శ్రీ పి. రామస్వామి:- సిటీలో వారు మూడు నెలలపాటు బ్రతకడానికి సహకారం చేయకపోతే ఎట్లా? ఈ రాష్ట్ర ప్రభుత్వం వారికి భోజనం పెట్టదు, వారంతట వారు బ్రతుకుదామంటే కూడా అవకాశం లేకుండా చేస్తే ఎట్లా?....

శ్రీ ఎ. మాధవరెడ్డి:- గౌరవ సభ్యులు రామస్వామిగారు గతంలో కూడా ఈ విషయం నా దృష్టికి తెచ్చారు. తప్పకుండా కమీషనర్‌గారితో మాట్లాడతాను, ఆ విషయం గురించి పరిశీలించడం జరుగుతుంది.....

శ్రీ పి. రామస్వామి:- పాత డైలాగే ఇది, వారు బ్రతికేందుకు ఆధారం కల్పిస్తారా లేదా?

శ్రీ డి. నాగేందర్:- మూడు మాసాలు బ్రతకనివ్వకుండా ఏమిటి సర్ ఇది?....

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- చెరకు బండ్లను తొలగించకుండా వుంటామని హోం మంత్రిగారిని హామీని ఇవ్వమనండి.....

10.50 ఉ. మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– పోలీసు కమీషనర్‌కు చెప్పమంటున్నారు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– నేను కమీషనర్‌గారితో మాట్లాడతాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– కమీషనరుగారికి చెప్పండి?

శ్రీ పి. రామస్వామి:– హోమ్ ఇవ్వమనండి సార్? ....

(ఇంటరప్షన్స్)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– తొలగించవమని హోమ్ ఇవ్వమనండి సార్.

శ్రీ డి. నాగేందర్:– వారికి తిండి తిప్పలు లేకుండా రోడ్ల మీద వున్నారు సార్....

شری پی۔ راما سوامی:۔ ہوم منسٹر صاحب کو اس تعلق سے جواب دینا پڑیگا۔ چھوٹے غریب لوگ گنے کا شربت فروخت کرکے اپنے خاندان کے ساتھ زندگی گذار رہے ہیں۔ پولیس انھیں ستا رہی ہے۔

(ఇంటరప్షన్స్)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– మీరు చెప్పండి సార్; మీరు ఆజ్ఞాపించండి సార్?

శ్రీ పి. రామస్వామి:– అధ్యక్షా, సమాధానం చెప్పకపోతే ఎట్లా? మేము అడిగింది తప్పు? వాస్తవం కాదా? సరైంది కాదా?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– విపిగారిని చెప్పమనండి?

شری پی۔ راما سوامی:۔ غریب لوگ سڑکوں پر ٹھیر کر گنے کا شربت فروخت کرکے اپنی زندگی گذار رہے ہیں۔ انھیں پولیس ڈرا دھمکا رہی ہے۔

శ్రీ సి. కృష్ణయాదవ్:– దిస్ యీస్ జీరో అవర్....

శ్రీ పి. రామస్వామి:– విపిగారికి అర్థం కావడం లేదు. జీరో అవర్‌లో అడిగితే తప్పా? వాస్తవంగా జరుగుతున్న విషయం. సిటీకి వలస వచ్చిన పేదవారి విషయం. హోం మినిస్టర్‌గారు చెప్పవచ్చు కదా సార్. ఇది బాగా లేదు అధ్యక్షా....

(ఇంటరప్షన్స్)

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:– హౌస్ ఆర్డర్‌లో లేదు. నేను ఏమి చేయాలి?

శ్రీ పి. రామస్వామి:— మీరు రూలింగ్ ఇవ్వండి. బీదవారి గురించి మాట్లాడవద్దు అని....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— మినిస్టరుగారు చెప్పారు కదా?

శ్రీ పి. రామస్వామి:— గ్రామాల్లో బ్రతకలేక, తినడానికి లేక, సంపదాన లేక సిటీకి వస్తే వారి గురించి హోం మినిస్టరుగారు చెప్పడం లేదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:— బీదవారి గురించి బి.జె.పి.కి మాత్రమే అవసరం వున్నట్లు, మాకు అవసరం లేనట్లు మాట్లాడుతున్నారు. అది ఏమీ లేదు. వారి సంక్షేమంకోసం ఎప్పటికప్పుడు కృషి చేస్తున్నది. నేను, కమీషనరుగారితో మాట్లాడతాను అని చెప్పాను. ఈరోజు నాలుగు గంటలకు రండి కమీషనరుగారిని పిలుస్తాను. డిస్కస్ చేద్దాము రండి? ఎట్లా పరిష్కారం చేద్దామో డిస్కస్ చేస్తాము.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:— కమీషనరుగారితో సమావేశం పెట్టండి?

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:— హోం మినిస్టర్‌గారు దాని గురించి సమావేశం పెడతామంటున్నారు. అట్లాగే, పత్తర్‌గట్టిలో, పాపం, ఫుట్‌పాత్‌మీద వెండర్స్ వ్యాపారం చేసుకుంటున్నారు. దానికి కూడా కలిపి మీటింగు పెట్టండి? వారు కూడా బీదవారు ఉన్నారు. మాకు చెపితే మీ దగ్గరికి వస్తాము.

శ్రీ ఎ. మాధవరెడ్డి:— ప్రధానంగా ఏమిటంటే, సిటీలో గానీ, రాష్ట్రవ్యాప్తంగా గానీ రోడ్లను వైడెనింగ్ చేస్తున్నాము. ఎంక్రోచ్‌మెంట్లను తీసివేస్తున్నాము. రోజురోజుకు జనాభా పెరుగుతున్నది. వెహికల్స్ పెరుగుతున్నాయి. దానిని దృష్టిలో పెట్టుకుని చేస్తున్నాము. పెరుగుతున్న జనాభాను, పెరుగుతున్న వెహికల్స్ పరిస్థితిని అర్థం చేసుకోవాలి. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ వైడెనింగ్ ఎంక్రోచ్‌మెంట్స్ తీసివేసి కావాలంటే, వారికోసం రిహాబిలిటేషన్ చేస్తున్నాము. షాపులు, ఇళ్లు కట్టిస్తున్నాము. ఇవన్నీ కూడా చేస్తున్నాము. రోడ్ల మీదనే ఇళ్లు వుండాలి, షాపులు వుండాలి, రోడ్లమీదనే బడ్డీ కొట్లు వుండాలంటే కుదరదు.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:— కమీషనరును పిలిచి సమావేశం పెడతామన్నారు. నిజమే; చెరుకు వారి గురించి సమావేశం పెడతానన్నారు. అది, ఇది కలిపి పెట్టండి?

శ్రీ ఎ. మాధవరెడ్డి:— అన్నికలిపి మీటింగు పెట్టాలంటే, నాకు రెండు, మూడు రోజులు సమయం ఇవ్వండి. నేను మొత్తం ఇన్‌ఫర్‌మేషన్ చెప్పాలి. పోలీసు కమీషనరు రావాలి, మునిసిపల్ కమీషనరుగారు రావాలి. అయినా పోలీసుకు సంబంధం లేదు. ఎంక్రోచ్‌మెంట్స్ విషయంలో మునిసిపాలిటీ వారు రావాలి. మునిసిపాలిటీవారి ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారం పోలీసు ప్రొటెక్షన్ ఇస్తారు. మూడు, నాలుగు రోజులు టైమ్ ఇవ్వండి? మునిసిపల్ కమీషనరుగారు, పోలీసు కమీషనరుగారు కూర్చుని చర్చించాలి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- పెట్టండి ....

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:- చాలా ధన్యవాదాలండి?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- మూడు, నాలుగు రోజులో్ల కూర్చుంటాము.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:- ఈ హౌస్‌లో మేము ఇంతకుముందు యీ విషయం చెప్పాము. ఓల్డు సిటీలో హెరాస్‌మెంట్ చేస్తున్నారు. సిటీలో స్పెషల్‌గా ముస్లిమ్ గర్ల్సు, బాయిస్ ఎగ్జామ్స్ వ్రాస్తుంటే, చేతులు పట్టి లేపి బయటకు పంపుతున్నారు. స్పెషల్ స్క్వాయిడ్, ఫ్లయింగ్ స్క్వాయిడ్ పెట్టి, చీట్ లేనిదే వుందని హెరాస్‌మెంటు చేస్తున్నారు. ఇంతకుముందు ఈ అసెంబ్లీలో ఎస్యూరెన్స్ ఇచ్చారు. గవర్నమెంట్ పాలసి ఏమి వుందో అర్థం కావడం లేదు. సెంట్రల్ గవర్నమెంట్‌లో బి.జె.పి.కి సపోర్టు చేస్తూ, ముస్లింలకు అన్యాయం చేస్తున్నారా? ఏమి అవుతోంది యిది? ఎస్.ఎస్.సి. ఎగ్జామ్స్‌లో స్పెషల్లీ ముస్లిం గరల్స్, బాయిస్‌కు ఇట్లా చేస్తున్నారు. పేపరు చదవండి. రోజు పేపర్లో వస్తున్నది. సార్, ఎస్యూరెన్స్ కావాలండి? రోజూ స్పెషల్ స్క్వాయిడ్, ఫ్లయింగ్ స్క్వాయిడ్ రేడింగ్ ఇట్లా చేస్తున్నారు. రికార్డ్సు చూడండి. ఏ స్కూల్స్‌కు పోతున్నారో చూడండి. ఓల్డు సిటీలోని స్కూల్స్‌కు పోతున్నారు. పోయి అక్కడ దౌర్జన్యం చేస్తున్నారు.

مسٹر ڈپٹی اسپیکر:۔ میں اس تعلق سے ہوم منسٹر صاحب سے بات کیا ہوں۔

جناب محمد امان اللہ خان:۔ ایس ایس سی کے امتحانات ہو رہے ہیں۔ مسلم بچیوں اور بچوں کو ڈرایا اور دھمکایا جا رہا ہے۔ فلائنگ اسکواڈ کے لوگ صرف مسلم لڑکیوں اور لڑکوں کو ستا رہے ہیں۔ اس تعلق سے اسمبلی میں متعلقہ منسٹر صاحب نے ایوان میں تیقن دیئے تھے کہ آئندہ ایسا نہیں ہوگا۔ لیکن اسکے باوجود فلائنگ اسکواڈ والے مسلم لڑکیوں اور لڑکوں کو ستا رہے ہیں۔ یہ خاص کر اولڈ سٹی کے اسکولس میں ایسا کر رہے ہیں۔

مسٹر ڈپٹی اسپیکر:۔ میں ہوم منسٹر صاحب سے بات کیا ہوں۔ آج ہی صبح۔ وہ مجھے تیقن دیئے ہیں۔

جناب محمد امان اللہ خان:۔ یہ مسئلہ وزیر تعلیم سے تعلق رکھتا ہے۔ انہیں چاہیئے کہ ہمیں اس ایوان میں تیقن دیں۔ فلائنگ اسکواڈ اور خود ڈی ای او بھی ساتھ رہ رہا ہے۔ ڈی ای او ہوم منسٹر صاحب کی بات بھی نہیں سن رہا ہے۔

శ్రీ టి. దుర్గాప్రసాదరావు:- సిటీలో ఎస్.ఎస్.సి. ఎగ్జామ్స్ గురించి రెండు ఫ్లయింగ్ స్క్వాయిడ్స్ పెట్టడం జరిగింది. అటువంటి ప్రత్యేకమైన చట్టాలు లేవు. ఇంతకు ముందు వున్న విధాంగనే యీ ఎగ్జామినేషన్స్ నిర్వహిస్తున్నాము అని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

రెండు స్క్వాయిడ్ మాత్రమే సిటీలో వున్నాయి. పర్యవేక్షణాధికారాలు ఇచ్చాము. కాని ఎటువంటి ప్రత్యేక అధికారాలు మేము డిపార్ట్‌మెంట్ ద్వారా ఇవ్వలేదు. వారికి కష్టం

నుంటే ఏమీ చేయలేము. ఏదైనా స్పెసిఫిక్‌గా చెప్పితే పరిశీలిస్తామని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అలాంటివి ఏమైనా వుంటే ఏక్షన్ తీసుకోండి?

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:- చిట్టీలు లేకున్న కూడా చిట్టీలు పెట్టి లేపుతున్నారు. ఫలక్‌నామా వగైరా స్కూల్స్‌లో చేశారు చూడండి?

11.00 ఉ. శ్రీ టి. దుర్గా ప్రసాదరావు:- స్పెసిఫిక్‌గా వుంటే ఏక్షన్ తీసుకుంటాము....

شری ممتاز احمد خان:۔ ایس ایس سی کے امتحانات ہورہے ہیں۔ ابھی ہمارے پیشرو ایم ایل اے صاحب نے کہا کہ لڑکیوں کے جتنے بھی اسکولس سنٹرس بنے ہیں وہاں پر لڑکیوں کے ساتھ اپنے اپنے سرپرست ساتھ آتے ہیں انھیں سنٹرس کے باہر ہی پولیس ٹھیرنے نہیں دے رہی ہے۔ انھیں ہراسمنٹ کر رہی ہے۔ سدھا ٹاکیز کے پاس ایک اسکول بائیز ہے وہاں کی کسٹوڈین ایک عورت ہے۔ وہ پوری مسلم لڑکیوں اور لڑکیوں کو ستا رہی ہے۔ دو سال پہلے سدھا ٹاکیز کے پاس ایک خطرناک واقعہ ہوا تھا۔ اسکے باوجود وہاں پر مسلم لڑکیوں کا سنٹر بنانے کی ضرورت نہیں تھی۔ یہاں پر جو کسٹوڈین عورت ہے۔ انھیں فوری معطل کرنا چاہیئے۔

مسٹر ڈپٹی اسپیکر:۔ ایک ہی ایشو پر دونوں بات کرنا ٹھیک نہیں ہے۔

شری اے مادھوا ریڈی:۔ ہراسمنٹ نہیں کی جائیگا۔ البتہ لڑکیوں کے ساتھ جو بھی سرپرست آتے ہیں انھیں سنٹر کے قریب نہیں ٹھیرنا چاہیئے۔ البتہ سنٹرس کے دور ٹھیر سکتے ہیں۔

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- అధ్యక్షా, మైక్ ఇవ్వండి. చాలా ఇబ్బంది ఉంది. మీరు మా రెస్క్యూకి రావాలి. చాలా ఇంపార్టెన్స్ ఉంది. పబ్లిక్‌కి సంబంధించినది.

مسٹر ڈپٹی اسپیکر:۔ اسکولس کے باہر تھوڑی دور پر ٹھیر سکتے ہیں۔

హోం మినిస్టర్‌కు తెలుసు. ఆఫీసర్స్ చెప్పిందే చెబుతున్నారు. స్పెసిఫిక్‌గా చెబుతున్నాను. ఓల్డ్ సిటీలో జరుగుతోంది. మైనారిటీ గర్ల్స్ ఉన్నారు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- మేము కూడా ఎగ్జామినేషన్స్ వ్రాశాము. నేను చెప్పేదేమంటే పిల్లల తల్లిదండ్రులు సెంటర్ వద్దకు రావచ్చు. వారు బయట కూర్చోవాలి కానీ లోపలికి రావడానికి ఉండదు. లెక్చరర్స్ అబ్జెక్షన్ చేస్తారు. పోలీసులు దాని ప్రకారం యాక్టు చేశారు. హెరాస్‌మెంట్ చెయ్యరాదని చెప్పాము. గతంలో కూడా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి (పాతపట్నం):- అధ్యక్షా, ప్రభుత్వం అనేకమందికి అనేక రకాలుగా హామీలు ఇచ్చి, వాటిని నిలబెట్టుకోవడంలో చాలా రకాలుగా విఫలం అయింది.

దురదృష్టవశాత్తు వ్యాధిగ్రస్తులకు, పేదలకు ప్రభుత్వ సహాయం ఇచ్చే విషయంలో జాప్యం జరుగుతోంది. ఇద్దరు క్యాన్సర్ వ్యాధి దంపతులు హాస్పిటల్ రోడ్డు మీద అడుక్కుంటున్నారు. ఇంతవరకూ వారికి వైద్య సదుపాయం లేదు. తినడానికి తిండి లేక హాస్పటల్ వారి నిర్లక్ష్యానికి గురి అయ్యారు. ఆఫీసర్స్ చుట్టూ తిరగడానికి డబ్బు లేక అడుక్కుని, బస్ ఛార్జీలు తీసుకుని ఇక్కడ ఆఫీసర్స్ వద్దకు వస్తే పట్టించుకునే పరిస్థితి లేదు. కృష్ణా జిల్లా, విజయవాలో సోమిసెట్టి లక్ష్మణరావు, గురవమ్మ. జీ.ఓ. 215 ప్రకారం ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖనుంచి ముఖ్యమంత్రిగారికి లేఖ వచ్చింది. ముఖ్యమంత్రిగారు స్వయంగా లేఖ వ్రాశారు. వారు స్పందించి రూ. 20 వేలు ఖర్చుల కోసం ఇవ్వమని, వారికి వైట్ కార్డ్ ఉంది కనుక అర్హులని అంటూ వారి ఆరోగ్యం బాగుండాలని కోరుకుంటున్నానని ముఖ్యమంత్రిగారు స్వయంగా లేక వ్రాసినా ఆరోగ్యం బాగుండడం కాదు కదా అడుక్కునే పరిస్థితి వస్తే కూడా పట్టించుకోలేదు. 28వ తేదీన ముఖ్యమంత్రిగారు రూ. 20 వేలు సహాయం చేయమని వ్రాస్తే, 29వ తేదీన పి. సుధీర్, ఐ.ఎ.ఎస్. అధికారి, ప్రభుత్వ రెవిన్యూ కార్యదర్శి ఎం.ఎన్.జె. క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్‌కు లేఖ వ్రాశారు. రూ. 20 వేల ఖర్చు లోపల ఆపరేషన్ చెయ్యాలని లేఖ ఇచ్చినా, డబ్బు మాత్రం అందలేదు. దానివల్ల ఆపరేషన్ చెయ్యలేదు. హాస్పిటల్ సిబ్బంది వారిని నానారకాలుగా ఇబ్బందులు పెడుతున్నారు. వారు హాస్పిటల్ ఆవరణలో అడుక్కుంటున్నారు. బెడ్ లేదు. తిండి లేదు. చెప్పుకోడానికి ఎవరూ లేరు. ఈ పరిస్థితిలో ఆ పేషెంట్స్ గురించి వెంటనే చర్యతీసుకోవాలి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– ఆ పర్టిక్యులర్స్ ఇస్తే వెంటనే సెక్రటరీకి చెప్పి, డబ్బు రిలీజ్ చేయిస్తాము.

శ్రీ పి. కనక సుందరరావు (తాడేపల్లిగూడెం):– అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో తాడేపల్లి రెవిన్యూ మండలంలో బాపనగుడా డ్యామ్ 1995వ సంవత్సరంలో వచ్చిన వరదలకు కొట్టుకుపోయింది. అప్పటినుంచి టెంపరరీగా వర్క్ చేస్తున్నారు. పర్‌ఫెక్ట్‌గా వర్క్ చెయ్యడం లేదు. దానికి ఖర్చు రూ. 83 లక్షలు అవుతుందన్నారు. జన్మభూమి కార్యక్రమంలో చేసుకోమంటున్నారు. రూ. 83 లక్షల వర్క్ జన్మభూమి కార్యక్రమంలో కాదు. కష్టం. 3 సంవత్సరాలనుంచి 5 వేల ఎకరాలలో పంటపండడం లేదు. మాధవవరం, అప్పారావుపేట, జగన్నాథపురం, పత్తిపాలెం వంటి మారుమూల గ్రామాలకు చాలా నష్టం కలుగుతోంది. పంట చేతికి రావడం లేదు. నాబార్డ్‌లో ఈ సంవత్సరం వర్క్ టేకప్ చెయ్యాలి.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి:– అధ్యక్షా, వారు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత అధికారులను పిలిచి, సొల్యూషన్ తీసుకుంటాము.

శ్రీ పి. కనకసుందర రావు:– హామీ ఇవ్వాలి.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి:– రైతులను తప్పకుండా కాపాడుకుంటాము.

శ్రీ చప్పిడి వెంగయ్య (కంభం):- అధ్యక్షా, నేను చాలా ముఖ్యమైన అంశాన్ని గురించి బాధతో ఈ జీరో అవర్‌లో మాట్లాడదలచుకున్నాను. మీకు తెలుసు. 27న రాజ్యసభ ఎన్నికలు జరుగబోతున్నాయి. మా పార్టీ తరఫున మిత్రపక్షాలు ఒకదానికి, మేము అయిదు సీట్లకు నామినేషన్స్ వేశాము. కాంగ్రెస్ పార్టీనుంచి ఒకరు నామినేషన్ వేసిన విషయం తెలిసిందే. మేము ఆరుగురిని గెలిపించుకోవాలని, తప్పక గెలుస్తారని, ఆ ప్రయత్నంలో ఉన్నాము. కానీ మూడు రోజులనుంచి రాత్రిపగలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వెయ్యమని వేధిస్తున్నారు.

(కాంగ్రెస్ పార్టీనుండి అభ్యంతరాలు)

(షేం, షేం అంటూ అధికారపక్షం నుండి నినాదాలు)

దానికి బాధలేదు. అడగవచ్చు. కానీ డబ్బు ఇస్తాము, మీరు ఓటు వెయ్యండి అని కూడా అన్నారు నన్ను.

(షేం, షేం అంటూ అధికారపక్ష సభ్యుల నుండి నినాదాలు)

ఒక్కరు కాదు ఇద్దరు కాదు. ముగ్గురు. మొత్తం కూడా రూ. 5 లక్షల వరకూ ఇస్తామన్నారు. 'నీకు జీపు లేదు, కొట్టంలో ఉంటున్నావు, ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి' అని నావద్దకు వస్తే నేను తగిన సమాధానం చెప్పాను. ఇది చాలా సీరియెస్ విషయం. ఒక పార్టీవారు డబ్బు ఇస్తామని చెప్పడం, కొనుక్కోడానికి కన్విన్స్ చెయ్యాలని చూడడం న్యాయమా?

11.10 ఉ.

(అధికారపక్షం నుండి ఛీ ఛీ అని నినాదాలు)

(ఇరుపక్షాలనుంచి అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- వారేమి మాట్లాడుతున్నారు సర్? వాటీజ్ దిస్? ఇది కూడా ప్రచారంలో ఒక భాగమా?

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ కూర్చోండి.

శ్రీ చప్పిడి వెంగయ్య:- నన్ను మాట్లాడనివ్వండి. మాట్లాడిన తరువాత మీరేమి అడిగినా నేను చెబుతనాడ కదా. సమాధానం చెబుతాను. ఇదేమీ కల్పితంకాదు. వాస్తవం చెబుతున్నాను. నాకు గౌరవ సభ్యులు ఒకరు 2.30 గంటలకు కలుసుకోమని ఉత్తరం వ్రాశారు. ముగ్గురు ఇప్పటికే తెలుగుదేశం వారు డబ్బు ఇస్తే వచ్చారు. కనుక మీకు కూడా కొంత ఎక్కువ ఇస్తాము అని చెప్పారు. ఆ మిత్రులకు నేను చెప్పాను. అయ్యా నాకు 76 సంవత్సరాలున్నాయి. నేను సుమారు 59 నుంచి రాజకీయాలలో ఉన్నాను. నీతి

నిజాయితీల పైన బ్రతుకుతున్నాను. కనుక అది మీరు ఆలోచించాలని సీరియస్‌గా చెప్పి వచ్చాను. ఆ మిత్రుని పేరు చెప్పమంటే కూడా చెబుతాను.

(టి.డి.పి. సభ్యులనుంచి 'పేరు చెప్పాలి, చెప్పాలి' అన్న నినాదాలు)

శ్రీ డి. నాగేందర్ ఉత్తరం వ్రాశారు.

(షేమ్ షేమ్ అని తెలుగుదేశం సభ్యులనుంచి నినాదాలు)

శ్రీ .పి. జనార్ధన్‌రెడ్డి:– ఏమిటి సర్ ఇది? మాకు అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

శ్రీ ఎ. మాధవరెడ్డి:– సర్. గతంలో కూడా ఇలాగే రాజ్యసభ ఎన్నికలు జరిగినప్పుడు కేసులు రిజిస్టర్ చేశారు. లంచాలు ఇవన్నీ వాస్తవ విషయాలయితే కేసు బుక్ చేయవలసిన అవసరం ఏర్పడుతుంది. గతంలో రాజ్యసభ ఎన్నికలు జరిగిన సందర్భంలో కాంగ్రెస్ వారి మీద కేసులు రిజిస్టర్ అయ్యాయి. ఈ సంప్రదాయాన్ని వారు మానుకోవాలి.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్లీజ్ టేక్ యువర్ సీట్స్. ప్లీజ్ ప్రతిభాభారతిగారు; కూర్చోండి.

శ్రీ డి. నాగేందర్:– నాకు అవకాశం ఇవ్వండి.

శ్రీ పి. అశోకగజపతిరాజు:– ఐ యామ్ ఆన్ ఏ పాయింటాఫ్ ఆర్డర్....

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– (తమస్థానం నుంచి ముందుకు వచ్చి) ఆయన ఇష్టం వచ్చినట్లు ఎలిగేషన్స్ చేస్తుంటే మాకు చెప్పుకోవడానికి అవకాశం ఇవ్వరా?

శ్రీ ఎన్. యతిరాజారావు (చెన్నూర్):– వెంగయ్యగారిని కంప్లీట్‌గా చెప్పనివ్వండి.

(అంతరాయం)

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– స్పీకర్ సార్. కాంగ్రెస్ పార్టీ వారు ఈరోజు వేసారు. వారిని స్ట్రెయిట్‌గా అడగదలచుకున్నాను. వారి పార్టీ తరఫున 33 మంది సభ్యులు మాత్రమే ఉన్నారు. 26 ప్లస్ ఈ మధ్య వారి పార్టీలో కలసిన వారితో కలిపి 33 మంది మాత్రమే ఉన్నారు. ఏ విధంగా గెలుస్తామని చెప్పి వారు నామినేషన్ వేశారు. ఒక విషయం చెప్పవలసిన అవసరం ఉంది. ప్రతిసారి ఆ పార్టీ వారి చరిత్ర చూస్తున్నాము. మొన్న కూడా

చూశాము. మొన్న పార్లమెంట్‌లో కూడా ఏ విధంగా వారి యొక్క పార్టీని స్ట్రెంగ్త్‌న్ చేసుకోడానికి డబ్బులిచ్చినది, వారి సంస్కృతి ఏ విధంగా ఉన్నదో, వారి చరిత్ర ఎలా ఉన్నదో బాగా చూసుకోవాలని మీద్వారా తెలియచేస్తున్నాను. ఏ విధంగా నామినేషన్ వేశారో వారిని ఎక్స్‌ప్లెయిన్ చేయమనండి.

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్:- నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ టేక్ యువర్ సీట్స్.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, మాకు మైకు ఇవ్వండి.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ అందరూ కూర్చోండి.

(కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులనుంచి హైడ్రామెటిక్ డ్రామా అన్న కేకలు)

వెంగయ్యగారిని కంప్లీట్ చేయనివ్వండి. నా మాట వినండి. లెటరుంది కదా? లెట్ హిమ్ కంప్లీట్, ఐ సే.

శ్రీ కన్నా లక్ష్మినారాయణ:- వైల్డ్ ఎలిగేషన్స్ వచ్చినప్పుడు మాకు అవకాశం ఇవ్వరా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వెంగయ్యగారూ, కంప్లీట్ చేయండి.

శ్రీ చప్పిడి వెంగయ్య:- సర్, నన్ను పర్తి చేయనివ్వండి. నన్ను ఎంతమంది అడిగినా నేను సమాధానం చెబుతాను. ఇది మంచి సంప్రదాయమా? ఇప్పుడు నాగేందర్‌గారిని చెప్పమనండి. ఇది జరిగిందా? లేదా? అంతే కాని వాందరూ చెప్పడానికి నేను ఒప్పుకోను.

(కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు తమ తమ స్థానాలను వదిలి ముందుకు వచ్చారు)

(అంతరాయం)

11.20 ఉ. శ్రీ టి. జీవన్‌రెడ్డి:- వారికి అయిదుగురు సభ్యులు తక్కువ వున్నారు.

(అంతరాయం)

(గౌరవ సభ్యుడు శ్రీ చప్పిడి వెంగయ్య తమ వద్దవున్న లేఖను డెప్యూటీ స్పీకర్‌గారికి అందచేశారు)

(ఇదే సందర్భంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులందరు మూకుమ్మడిగా పోడియం దగ్గరికి వెళ్ళి డెప్యూటీ స్పీకర్‌గారితో వాదనకు దిగారు)

(అధికార పక్షంనుంచి 'షేమ్, షేమ్', అనే నినాదాలు)

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- (మిస్టర్ డెప్యూటీ స్పీకర్‌గారు వారి స్థానంనుంచి లేచి నిలబడి) దయచేసి కూర్చోండి. హౌస్ ఆర్డర్‌లో వుంటేనే ఉందాతనంగా ఉంటుంది.

(పోడియందగ్గరనుంచి కాంగ్రెస్ సభ్యులందరు వారి, వారి సీట్లలో కూర్చోవడం జరిగింది)

శ్రీమతి కె. ప్రతిభాభారతి:- అధ్యక్షా,....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రతిభా భారతిగారు తమరు ప్యానల్ స్పీకర్. హౌస్ యొక్క డెకోరం, మరియు డిసెన్సీని కాపాడవలసిన అవసరం ఎంతయినా వున్నది. నాగేందర్‌గారి మీద అభియోగం వచ్చింది.

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ముందు చెప్పిడి వెంగయ్యగారిని పూర్తిచేయ నియ్యండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వారు నాతో మాట్లాడే లెటర్ ఇచ్చారు.

(అంతరాయం)

టీ విరామంకోసం సభను 20 నిమిషములు వాయిదా వేస్తున్నాను.

(టీ విరామంకొరకు సభ ఉ. 11.21 నిముషములకు వాయిదా పడినది)

(టీ విరామం అనంతరం సభ తిరిగి ఉ. 11.45 నిముషములకు ప్రారంభమైనది)

(శ్రీమతి కె. ప్రతిభాభారతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

ఛైర్ పర్సన్:- వెంగయ్యగారూ, మాట్లాడండి.

శ్రీ చప్పిడి వెంగయ్య:- మేడమ్....

(అంతరాయం)

అధ్యక్షా, నన్ను మాట్లాడనీయండి.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులనుండి అంతరాయం. సభ్యులంతా తమ సీట్లనుండి లేచి నిలబడి అభ్యంతరం తెలుపసాగారు)

నాగేందర్ అంటే నాకు గౌరవం ఉంది.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- మేడం ఛైర్మన్, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

(అధికార పార్టీ సభ్యులనుండి అంతరాయం)

శ్రీ చప్పిడి వెంగయ్య:- నేను ఎందుకు చెబుతున్నానంటే శాసనసభ్యులు అమ్ముడు పోవడం లేదు. శాసనసభ్యులను కొనడానికి ఎవరూ ప్రయత్నించవద్దని మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

(కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు శ్రీ డి. నాగేందర్, శ్రీ టి. జీవన్‌రెడ్డి, శ్రీ ఎం. కోదండరెడ్డి పోడియం దగ్గరకు వెళ్లి అభ్యంతరం తెలుపసాగారు).

ఛైర్‌పర్సన్:- నేను చెప్పేది వినండి. మీ సీట్లకు వెళ్లి కూర్చోండి.

(అంతరాయం)

మీరు యిలాగే బిహేవ్ చేస్తే సభనుండి సస్పెండ్ చేయవలసి వస్తుంది.

శ్రీ చప్పిడి వెంగయ్య:- మేడం, నేను మాట్లాడిన తరువాత వారికి అవకాశం యివ్వండి.

(అంతరాయం)

ఛైర్ పర్సన్:- ముందు మీరు వెళ్లి సీట్లలో కూర్చోండి. వారు మాట్లాడిన తరువాత అవకాశం యిస్తాను.

(శ్రీ ఎం. కోదండరెడ్డి, శ్రీ టి. జీవన్‌రెడ్డి, శ్రీ డి. నాగేందర్ తమ తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు)

శ్రీ చప్పిడి వెంగయ్య:- ఇంతకుముందు కూడా ఒక పత్రిక తరఫున కాంగ్రెస్ పార్టీకి ఓటు ఇవ్వండని ఒక వ్యక్తి నా దగ్గరకు వచ్చి అడగడం జరిగింది.

(అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- వారికి ఎన్నిసార్లు అవకాశం యిస్తారు?

ఛైర్ పర్సన్:- ఆయనకు నేను అవకాశం యిచ్చాను. వారిని మాట్లాడనివ్వండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

శ్రీ డి. నాగేందర్:- జీరో అవర్‌లో వారు రెండుసార్లు ఎలా మట్లాడతారు?

ఛైర్ పర్సన్:- నాగేందర్‌కు అవకాశం యిస్తాను. దయచేసి కూర్చోండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

శ్రీ చప్పిడి వెంగయ్య:- అధ్యక్షా....

ఛైర్ పర్సన్:- వాట్ యీజ్ యువర్ పాయింట్ ఆఫ్ ఆర్డర్? ఏ రూల్ కింద రెయిజ్ చేస్తారు?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- రూల్ ప్రకారమే అడుగుతాము. వారికి ఏ రూల్ క్రింద రెండుసార్లు అవకాశం యిచ్చారు?

శ్రీ చప్పిడి వెంగయ్య:- నన్ను పూర్తిచేయనీయండి.

(అంతరాయం)

మేడం, మేము మా మిత్రపక్షాలు కలిసి ఆరుగురి చేత నామినేషన్స్ వేయించడం జరిగింది. ఒక్కరిని కూడా మేము ఓటు యివ్వండని అడగలేదు. మాలో మేము ప్రచారం చేసుకుంటూ వున్నాము. కాంగ్రెస్ వారు నన్నెందుకు ఓటు అడగాలి? డబ్బు యిస్తామని అన్నారో, లేదో చెప్పమనండి.

(అంతరాయం)

నన్ను నాగేందర్ నిన్న పిలిచారు. వారు నన్ను పిలిచి అడిగారో, లేదో చెప్పమనండి. ఇది చిన్న విషయం కాదు. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా పరిణమించింది. వారు పాతిక మందిని పెట్టుకొని, ఒకరిని గెలిపించాలని, అందుకోసం ఈ విధంగా కొనాలనుకునే దృక్పథం మంచిదికాదు. డబ్బుతో మెంబర్స్‌ను కొని అభ్యర్థులను గెలిపించుకోవాలనే దుష్ట సాంప్రదాయం

కాంగ్రెస్ పార్టీ వారిది. ఇక మీదట ఈ శాసనసభలో ఇటువంటివి జరగకుండా కట్టుదిట్టమైన గట్టి చర్యలు తీసుకోవాలని నేను మనస్ఫూర్తిగా తమను కోరుతున్నాను.

(అధికార పార్టీ సభ్యులనుండి చప్పట్లు)

11.50 ఉ. శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మేడమ్ నాకు ఇవ్వండి.....

ఛైర్ పర్సన్:- నాగేందర్ పేరు తీశారు కాబట్టి, ఆయనకు అవకాశం ఇస్తాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- వినండి. మా పార్టీ తరఫున నేను మాట్లాడిన తరువాత నాగేందర్ మాట్లాడుతాడు.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:- కాంగ్రెస్ పార్టీ అని అన్నారు కాబట్టి, ముందు పార్టీ తరఫున చెప్పనీయండి. తరువాత నాగేందర్‌ను చెప్పనీయండి. మీరు రికార్డ్సు చూడండి....

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- జీరో అవర్‌లో ముగ్గురు మంత్రులు లేచి మాట్లాడారండి.

Sri P. Ashok Gajapathi Raju:- Madam Chair Person, justice has to be done. During the Zero Hour, the Hon'ble Member has raised a serious issue.

శ్రీ డి. నాగేందర్:- ముందు నోటీసు ఇచ్చారో లేదో చెప్పమనండి....

Sri P. Ashok Gajapathi Raju:- He has mentioned the name of our colleague Sri Nagender Garu. Now, it is necessary to meet the ends of justice. Now, Nagender should be given an opportunity. Mr. Nagender Garu hs also raised another issue that there was no notice under Rule 281.

శ్రీ చప్పిడి వెంగయ్య:- నోటీసు ఇచ్చారండి.

Sri P. Ashok Gajapathi Raju:- It is clear that the Member has given notice under Rules.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇచ్చారో లేదో ఛైర్‌ను చెప్పనీయండి....

Sri P. Ashok Gajapathi Raju:- Either way, Nagender should get a chance since this is a serious matter. It also infringes a lot of things as far as our Legislature is concerned. We also

should be provided opportunity to raise Points of Order after hearing Nagender.

ఛైర్ పర్సన్:- నాగేందర్, మాట్లాడండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ముందు మాకు అవకాశం ఇవ్వండి. పార్టీ వారు చెప్పాడు. తరువాత నాగేందర్‌ను మాట్లాడనీయండి.

ఛైర్ పర్సన్:- నాగేందర్‌గారి పేరును ఆయనే (శ్రీ వడ్డిడి వెంగయ్య) మెన్షన్ చేశారు కనుక he wants to say some thing.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- కాంగ్రెస్ పార్టీ గురించి చెప్పడం జరిగింది. కాంగ్రెస్ క్యాండిడేట్ గురించి చెప్పడం జరిగింది.

Sri Kanna Lakshminarayana:- He has mentioned the name of Congress Party. మీరు ఛైర్‌లో కూర్చొని అట్లా పక్షపాతం వహించడం మంచిది కాదు. ఛైర్ పర్సన్ పార్టీపరంగా నడపడం కష్టమండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మేడమ్ స్పీకర్, ఇక్కడ ఒకటి, రెండు విషయాలున్నాయి. ఒకటి పాయింట్ ఆఫ్ ఆర్డర్, రెండవది పార్టీనుద్దేశించి వారు మాట్లాడారు. కాబట్టి పార్టీ లీడర్ మాట్లాడిన తరువాత నాగేందర్‌కు అవకాశం ఇవ్వండి. ఇక్కడ కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షం. దాన్పైన ఆరోపణ చేశారు కాబట్టి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ తరఫున మా లీడర్ మాట్లాడిన తరువాత, నాగేందర్‌కు కూడా అవకాశం ఇవ్వండి.

(తెలుగుదేశం పార్టీనుండి అంతరాయం)

నన్ను క్లియర్ చేయనీయండి. మేడమ్ స్పీకర్‌గారూ, ఒకటి, రెండు విషయాలున్నాయి...

Sri P. Ashok Gajapathi Raju:- Madam Chairperson, one Hon'ble Member has made an allegation against another Member. The Member has not been called by you to give his explanation to this august House. But why is he not explaining? If he has nothing to hide then let him say what he wants to say.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులనుండి అంతరాయం)

Here, the Member has been castigated but it is not Mr. Kodanda Reddy Garu who has been castigated. If Nagender has nothing to say, then there ends the matter.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- ఒకటి రెండు విషయాలు ఉన్నాయి. దయచేసి నాకు అవకాశం ఇవ్వండి....

(తెలుగుదేశం పార్టీ సభ్యులనుండి అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మేడమ్, హౌజ్‌ను నడిపించే పద్ధతి ఇదేనా? మీరు ఎందుకు భయపడుతున్నారు - మేము మొదలుపెడతామంటే. మీరు ఇంతమంది ఉన్నారు కదా! ఎందుకు భయం?

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మీకు తృప్తిగా ఉంటేనే అవకాశం ఇవ్వండి.

Sri P. Ashok Gajapathi Raju:- What is this? The House has to run. If nagender has nothing to say then Madam, you close the issue.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మేడమ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన ఫ్లోర్‌లీడర్ జనార్ధన్ రెడ్డిగారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తారు. వెంగయ్యగారు ఏదో ప్రస్తావన తీసుకొని వచ్చారు. రెండది, "కాంగ్రెస్ పార్టీ" అని మాట మాట్లాడినపుడు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ తరఫున మొదలు వివరణ ఇచ్చిన తరువాత, నాగేందర్ పేరు ప్రస్తావనకు వచ్చింది కాబట్టి, తరువాత వారికి కూడా తప్పకుండా అవకాశం ఇవ్వండి, మాట్లాడుతాడు. కాబట్టి పాయింట్ ఆఫ్ ఆర్డర్‌గా గానీ, కాంగ్రెస్ పార్టీ పేరు ప్రస్తావనకు వచ్చింది కాబట్టి వివరణ ఇచ్చే విషయంలోనూ మీరు అవకాశం ఇవ్వండి. తరువాత తప్పకుండా మీరు నాగేందర్‌కు అవకాశం ఇవ్వండి.

ఛైర్‌పర్సన్:- జనార్ధన్‌రెడ్డిగారూ, మీరు సీనియర్ మెంబర్, అదేవిధంగా వెనక్కి కూర్చొన్న గాదె వెంకటరెడ్డిగారు సీనియర్. మీ అందరికీ తెలుసు - జీరో అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఉండదని....

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- జీరో అవర్‌లో ఎంతమంది మంత్రులు మాట్లాడరండి?

ఛైర్‌పర్సన్:- నాగేందర్ పేరు మెన్షన్ చేశారు కాబట్టి, వారికే అవకాశం ఇస్తాను. నాగేందర్‌గారూ, మాట్లాడండి....

(కాంగ్రెస్ పార్టీ సభ్యులనుండి అంతరాయం)

నాగేందర్‌గారూ మీరు మాట్లాడరా?

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మేడమ్, మీరు ఈ విధంగా ఒత్తిడి తేవద్దు....

ఛైర్‌పర్సన్:- నేనేమి ఒత్తిడి తేవడం లేదు. దయచేసి కోదండరెడ్డిగారు కూర్చోండి. నాగేందర్ మాట్లాడండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నాగేందర్ మాట్లాడిన తరువాత,మాకు అవకాశం ఇవ్వండి.

ఛైర్‌పర్సన్:- జనార్ధన్‌రెడ్డిగారూ, మీరు దయచేసి కోఆపరేట్ చేయాలి.

శ్రీ డి. నాగేందర్:- మేడమ్....

శ్రీ సి. కృష్ణయాదవ్:- ఇంకా ఏమి మాట్లాడుతావ్?

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, వారి బండారాలు చాలా ఉన్నాయి. బయటపెడతాను. ఎందుకు తొందరపడుతున్నావ్? అధ్యక్షా, నేను తమరి ద్వారా మనవిచేసేదదేమంటే, గౌరవనీయ చప్పిడి వెంగయ్యగారంటే ఈ సభలో అందరికీ గౌరవమే....

(శ్రీ సి. కృష్ణయాదవ్ నుండి తిరిగి అంతరాయం)

... ఊరుకో. నీ తమ్ముళ్ళు చేస్తున్న కిడ్నాప్ కేసులు అన్నీ చెపుతాను. నోరుమూసుకొని కూర్చొ గప్‌చుప్‌గ. అధ్యక్షా, వాళ్ళు మాట్లాడినపుడు నేను విన్నాను. వాళ్ళను యిప్పుడు ఓపికగా వుండమని చెప్పండి. మేము చెప్పేక దానిలో పొరబాటు ఏమైనా వుంటే ఏమి నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి వుంటామని చెబుతున్నాం. ప్రొవోక్ చేయకుండా శాంతివంతంగా వినమని చెప్పండి. కూర్చోండి. దయాకర రెడ్డిగారూ కూర్చోండి. మీరేమేమి చేసి ఈ సభకు వచ్చారో మాకు తెలుసు. మాకైనా కేరక్టర్ వుంది. అధ్యక్షా, వారిని కూర్చోమని చెప్పండి. నేను మీద్వారా కోరేది.... కూర్చోవయ్యా అల్లూరి సీతారామరాజు. అధ్యక్షా, వాళ్ళు కూర్చుంటే నేను మాట్లాడతాను. నేను ముందుగా కోరేది, వెంగయ్యగారు మీకు యిచ్చిన లెటర్లో ఏమి రాశామో ప్రజలకు, శాసనసభ్యులకు చదివి వినిపించండి. వారు ఏమి రెసిప్రొకేట్ చేశారో మీరు చదివి వినిపించేక నేను వివరణ యిస్తాను.

12.00 మ.

Sri P. Ashok Gajapathi Raju:- This is very funny. You have given an opportunity to the Hon'ble Member. He knows that he was written. He knows what he has received in reply. Asking you to read out the letter does not serve my purpose.

శ్రీ డి. నాగేందర్:— మమ్మల్ని చదివి వినిపించమన్నా వినిపిస్తాను. "I would like to talk to you personally at New M.L.A. Quarters." రెసిప్రొకేట్ చేసే నేనేది రాయడం జరిగింది. నారూమ్ పక్కనే వారి రూమ్ ఉంది. వారు దానిని రెసిప్రొకేట్ చేసి 2.45 గంటల ప్రాంతంలో, "I will meet you." అన్నారు. నేనే కోరేది ఇందాక పెద్దలు రెవిన్యూ మంత్రిగారు, అశోకగజపతిరాజుగారు, హోం మంత్రి గారు మాట్లాడేరు. హోం మినిస్టర్‌గారు రోజు రాష్ట్రంలో ఏం జరిగినా యిమ్మీడియట్‌గా చర్యలు తీసుకుంటున్నారు. దానికి ముందు టి.డి.ఎల్.పి. మీటింగ్ జరిగింది. అంతకు ముందు, మొన్న జరిగిన టి.డి.ఎల్.పి. మీటింగులో అవి జరిగేక ఎంతమంది నాతో ఏమి మాట్లాడారో మీకు చెబుతాను. మాకు అదే యిస్యూ. మాట్లాడటానికి ముఖ్యకారణం ఏమిటో మీకు చెప్పాలి కదా? టి.డి.ఎల్.పి. మీటింగుల తర్వాత నాతో మాట్లాడిన వారి పేర్లు మీరు పర్మిషను ఇస్తే మెన్షన్ చేస్తాను. పెద్దలు వారు బాధపడితే నాకు కూడా బాధగావుంది. తమరు పర్మిషన్ యిస్తే, ఏ ఏ సభ్యులు ఏమేమి చెప్పారో సిద్ధంగా వున్నాను.

(Interruptions)

Please allow me to speak. ముక్కు కాశిరెడ్డిగారు, డా॥ డి. శివరామ్, వెంకట రెడ్డి, వెంగయ్యగార్లు యింకా చాలామంది సభ్యులు వీళ్ళంతా టి.డి.ఎల్.పి. మీటింగులో ముఖ్యమంత్రిగారిని శాసనసభ్యులకు ప్లాట్లు యివ్వమని కోరుతున్నామని వెంగయ్యగారు మూడుసార్లు నా రూముకు వచ్చి చెప్పారు. ఈ ప్లాట్స్ గురించి అపోజిషన్ వారు రైజ్ చేస్తే ముఖ్యమంత్రిగారు రియాక్టు అవుతారని అంటే, మేము రెయిజ్ చేయము అని చెప్పాను. వాస్తవమో కాదో చెప్పమనండి. ఇదే ఇస్యూ. ముఖ్యమంత్రిగారు ప్లాటిక్ డ్రామా చేస్తున్నారు. అయితే దీనిని గురించి యింతకుముందు చర్చించడం జరిగింది. ముఖ్య మంత్రిగారికి వ్యతిరేకంగా సిగ్నేచర్ క్యాంపేన్ కూడా చేశారు. సంతకం చేయమంటే నేను చేయనన్నాను. ఈ ప్లాట్స్ గురించే చెబుతూ తనకు కూతుళ్ళు కూడా ఉన్నారని చెప్పాడాయన లెటర్ నేను రాశాను, ఆయన పిలిచాడు, పెద్దాయన 'ఆయన ఉట్టి చేతులతో రాకు నాయనా', అని చెప్పాడు. రూముకు వస్తే యిట్లా మాట్లాడేరు. గిఫ్ట్ గురించి అడిగితే నేనంతటి పెద్దవాడిని కాను చిన్నవాడిని అని చెప్పాను. రాజ్యసభ క్యాండిడేట్ నాకు బంధువూ కాదు, చుట్టమూ కాదు. అయితే దేవేందర్‌గౌడ్‌గారు ఒక మాట చెప్పారు. 37 మెంబర్సున్నారు వారికి, ఏ రకంగా నిలబెడతారని వారు చెప్పడం జరిగింది. నేను తమరిద్వారా వీరిని కూడా కోరుతున్నాను. వీరు కేంద్రంలో ఒక క్యాండిడేట్‌ను స్పీకర్ పోస్టుకు పెట్టడం జరిగింది. మరి ఏరకంగా అక్కడ చేయబోతున్నారు? అక్కడ యిప్పటికే వాజపేయిగారు ప్రధానమంత్రిగా పదవి చేపట్టారు. మరి ఏ నమ్మకంతో వీరు అక్కడ పెట్టారు? ప్రజలను, వారి శాసనసభ్యులను వారిష్టే నమ్మకం లేకుండా తప్పుదోవపట్టిస్తూ సి.ఎం.గారు ఒక ప్లాటిక్ డ్రామా ఆడించి, 6వ సీటుకు మెజారిటీ లేకపోయినా ఎట్లా పెట్టారు మరి? ఇవన్నీ లేకపోయినప్పటికీ, వాళ్ళు కేవలం బ్లాక్‌మెయిల్ చేయాలన్న ఉద్దేశంతో వున్నారు. వారి శాసనసభ్యుల మీదనే నమ్మకం లేక అయోమయ పరిస్థితిలో రెండు పడవల మీద ప్రయాణం చేస్తున్నారు. అలా ఎక్కడకు పోతారో తెలియదు. నేను రిక్వెస్ట్ చేసేది, కావాలని ఏదో తీసుకువచ్చి, ఉన్నవాళ్ళను బ్లేమ్ చేయాలని, సీనియర్ పొలిటీషియనుగా మాట్లాడాలగాని, వ్యక్తిగతంగా పోయి మాట్లాడవద్దు.

లేదా, వారి శాసనసభ్యులే వచ్చి అడగాలి. వాళ్ళు అడిగినప్పుడు మేము కూడా అడుగుతుంటాము.
12.10 మ. డబ్బులు మీరు ఇస్తారా అని అంటే డబ్బులు ఇచ్చే పొజిషన్‌లో మీరు ఉన్నారు, కోట్ల రూపాయలు ఖర్చుపెట్టే పొజిషన్‌లో మీరు ఉన్నారు. అధికారంలో మీరు ఉండి శాసనసభ్యులను ఏదో రకంగా బ్లాక్‌మెయిల్ చేసి కొనాలని మీరు ప్రయత్నం చేస్తున్నారు. అధికారంలో లేని కాంగ్రెస్ పార్టీని బ్లేమ్ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ రకమయిన కార్యక్రమం తీసుకొంటున్నారు. దీనికి చాలా బాధతో సి.ఎం.గారు ఆడుతున్న హైటెక్ డ్రామాకు బాధ పడుతూ కూర్చుంటున్నాను.

శ్రీ జి. సాయన్న (సికిందరాబాద్-కంటోన్మెంట్):- అధ్యక్షా, చప్పిడి వెంగయ్యగారి విషయంలో గౌరవ శాసనసభ్యులు రాసినది నిజమే అయివుంటుంది. ఎందుకంటే హైదరాబాదు డి.డి.ఆర్.సి. మీటింగులో మీరు కూడా ఓటువేస్తే డబ్బులు ఇప్పిస్తాను అని నాగేందర్‌గారు నన్నుకూడా అడిగారు. ఇలాంటి విషయాలలో మేము లొంగిపోయే రకం కాదు. భగవంతుడు ఇచ్చినది బాగుండాలి గానీ పిచ్చి,పిచ్చి వేషాలు వేయవద్దని చెప్పడం జరిగింది. కాబట్టి ఇది కరక్టు అయి వుంటుంది. తప్పకుండా ఆయన మీద చర్య తీసుకోవాలి.

(ఇంటరప్షన్స్)

Sri P. Ashok Gajapathi Raju:- Madam, what we have heard is very very serious. With regard to Parliamentary procedure, I would like to bring a few facts to the notice of the House.

(Interruptions)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- శాసనసభ వ్యవహారాలలో దీని గౌరవం తగ్గే విధంగా ప్రవర్తించడం మంచిది కాదని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. దయచేసి మాకు కూడా ఒక మాట చెప్పడానికి అవకాశం ఇవ్వండి.

ఛైర్‌పర్సన్:- ముందు లెజిస్లేటివ్ ఎఫైర్స్ మంత్రిగారిని మాట్లాడనివ్వండి. తరువాత మీరు మాట్లాడుదురు. నాగేందర్‌గారికి నేను అవకాశం ఇవ్వలేదా, వారు చాలాసేపు మాట్లాడారు దయచేసి కూర్చోండి.... ప్లీజ్. లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్ నిలబడి వున్నారు. వారు మాట్లాడిన తరువాత మీరు మాట్లాడుదురు గాని కూర్చోండి.

Sri P. Ashok Gajapathi Raju:- Madam, I draw your attention....

(Interruption by Sri M. Kodanda Reddy)

ఛైర్‌పర్సన్:- కోదండరెడ్డిగారూ వారిని మాట్లాడనివ్వండి. తరువాత మీకు అవకాశం ఇస్తాను.

Sri P. Ashok Gajapathi Raju:- Madam, I draw your attention.

(Interruptions)

ఛైర్‌పర్సన్:- మినిస్టరుగారిని చెప్పనివ్వండి. తరువాత ఇస్తాను. కూర్చోండి.

Sri P. Ashok Gajapathi Raju:- Madam, I draw your attention to Kaul and Shakdher. This is an accepted Parliamentary Practice.

(Interruptions)

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులందరూ స్పీకర్ స్థానాన్ని చుట్టుముట్టారు)

శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్:- మా పార్టీకి ఎందుకు అవకాశం ఇవ్వరు? వారికి ఎన్నిసార్లు ఇస్తారు?

ఛైర్‌పర్సన్:- మీకు అవకాశం ఇచ్చానా లేదా? కూర్చోండి.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు కొందరు స్పీకర్ పోడియం వద్దకు దూసుకొనిరావడం జరిగింది)

దయచేసి కూర్చోండి. మీరు మీ స్థానాలకు వెళ్ళాలి. వినండి. మీరు వెళ్ళి కూర్చోండి.

(తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులను విప్ శ్రీ కృష్ణయాదవ్, చీఫ్‌విప్ శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి సమాధానపరచి వెనుకకు పంపారు)

(కాంగ్రెస్ గౌరవ సభ్యులను ఉద్దేశించి) మీకు ఎందుకు అవకాశం ఇవ్వలేదు? లెజిస్లేటివ్ ఎఫేర్స్ మంత్రిగారు మాట్లాడిన తరువాత తప్పకుండా ఎలౌ చేస్తాను. కూర్చోండి.... దయచేసి కూర్చోండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- వాళ్ళు ఎంతమంది మాట్లాడారు?

శ్రీ డి. నాగేందర్:- మీరు కావాలని మాకు అవకాశం ఇవ్వడంలేదు.

ఛైర్‌పర్సన్:- నాగేందర్‌గారూ, దయచేసి వినండి. లెజిస్లేచర్ ఎఫయిర్స్ మంత్రిగారు మాట్లాడిన తరువాత మీకు అవకాశం ఇస్తాను. స్పీకర్ ఛైర్‌కు మోటివ్స్ యాట్రిబ్యూట్ చేయవద్దు. వారు మాట్లాడిన తరువాత మీకు అవకాశం ఇస్తాను కూర్చోండి.

Sri P. Ashok Gajapathi Raju:- Madam, there are three issues involved herein. I want to bring them to your notice. All these three have to be taken in conjunction, otherwise it could be mis-interpreted. In the General Procedure at page 819 of the Kaul and Shakdher it is stated "Where both the Members who made allegations and the Member or the Minister against whom those allegations have been made stick to their respective versions and are prepred for an enquiry being held by the Speaker, they may be asked to adduce such evidence as may be in their possession in support of their statements." Then at page 254 it is stated "Attempt by improper means to influence Parliamentary conduct is basically bribery." First sentence itself is "Any attempt to influence Members by improper means in his Parliamentary Conduct is a Breach of Privilege." Again I draw your attention to page No. 248 to know what is Breach of Privilege. There are numerous things here. One is Reflections on Members in the execution of their duties. Here, we have a very serious case. It is a case where

12.20 మ.

it is alleged that foul means, which should have never been the part of Parliamentary practice, have crept in here. The Hon'ble Member has said what he wanted to say. Mr. D. Nagender has confounded the issue. He has not clarified it and moreover he is landedup with multiple allegations which do not clear the situation and on the other hand they will add to the confusion.

Sri Kanna Laxminarayana:- What is this? Why should he argue?

(Interruptions)

Sri P. Ashok Gajpathi Raju:- Madam Speaker....

Sri Kanna Laxminarayana:- In what way it is concerned?

(Interruptions)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మేడమ్, వారిని తెలుగులో మాట్లాడమనండి, మేము అర్థం చేసుకుంటాము.

Sri P. Ashok Gajapathi Raju:- The confusion that has come in here is confoundedness.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మీరు ఆదేశం ఇవ్వండి, వారిని తెలుగులో మాట్లాడమని. ఇంగ్లీషులో మాట్లాడితే రెండు అర్థాలు వస్తాయి. దయచేసి తెలుగులో మాట్లాడమనండి.

శ్రీ పి. అశోక గజపతిరాజు:- ఆయన ఇస్యూ డైవర్ట్ చేయడానికి విపరీతమైన ప్రయత్నాలు చేస్తున్నారు. The question is very simple.

Sri Kanna Laxminarayana:- He is simply laughing.

Sri P. Ashok Gajapathi Raju:- All the parliamentarians have a bounden duty to uphold the dignity and honour of this August House.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- ఈ విషయాలు చాలా సందర్భాలలో చెప్పారు. ప్రతిపక్షాలు కూడా అర్థం చేసుకోవాలి. ఇంగ్లీషులో మాట్లాడడం వల్ల 2 అర్థాలు వస్తాయి. దయచేసి తెలుగులో మాట్లాడమనండి.

Sri P. Ashok Gajapathi Raju:- Madam Chairperson, you are watching the situation as to how they are trying to divert the issue. This is a very serious issue which needs the attentiond of the whole House. It is the responsibility of all of us to respect this August House. It is for us to uphold the dignity of this August House. Such instances do not add

to the dignity of the House. It is also our bounded duty to correct the situation.

Sri Kanna Laxminarayana:- Why is he wasting the time of the House, Madam? In what way their issue is concerned to him?

Sri P. Ashok Gajapathi Raju:- It is our duty to uphold the dignity of this August House. Parliamentary practices are not without precedents.

Sri Kanna Laxminarayana:- This is not the business. Let him approach the Election Commissioner.

Sri P. Ashok Gajapathi Raju:- Madam Chairperson, this House is helpless.

Sri Kanna Laxminarayana:- In what is he concerned with this subject?

Sri P. Ashok Gajapathi Raju:- You please allow me to Speak.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- నాగేంద్రగారు ఒక పార్టీ, వెంగయ్యగారు మరొక పార్టీ. ఇటువంటి విషయంపై సభా సమయం ఎందుకు వృథా చేస్తున్నారు?

Sri Kanna Laxminarayana:- Let him approach the Election Commissioner.

Sri P. Ashok Gajapathi Raju:- Madam, I have quoted three instances from Kaul and Shakdher - i.e. both the Members must submit themselves to an enquiry by the Hon'ble Speaker.

(అంతరాయం)

ఛైయిర్ పర్సన్:- దయచేసి మీరు కూర్చొండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- ఎందుకు కూర్చోవాలి?

ఛైయిర్ పర్సన్:- హౌస్ సక్రమంగా నడవాలంటే మీరంతా సహకరించాలి. Is it proper to argue with the Chair?

Sri P. Ashok Gajapathi Raju:- It is their culture we cannot help. I will finish Madam. Both the Members should submit to an enquiry by the Speaker. It is left to the Chair whether an enquiry will be conducted by the Chair or by a Committee appointed by the Chair.

(కాంగ్రెసు పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- ఒక గౌరవ సభ్యుడిని పట్టుకుని ....

(అంతరాయం)

ఛైయిర్ పర్సన్:- మిమ్మల్ని కూడా అలా చేస్తాను, కూర్చొండి.

(అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తినప్పుడు మీరు వినాలి. దయచేసి మీరు వినండి. ఆయన ఏదైతే చదువుతున్నారో, దాని విషయంలో నేను అభ్యంతరం తెలియజేస్తున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- Mine also is a Point of Order. It is a clear question of breach of privilege. The second part of it is, it is a clear case of privilege either attempting to bribe or charge of bribe. Either way it is a breach of privilege that should run concurrently.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- ఆయన ఉపన్యాసాలు ఇస్తున్నారు. నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ చెబుతున్నాను. ఆయన చెబుతున్నవన్నీ రికార్డులలోకి వెళతాయి.

(కాంగ్రెసు పార్టీకి చెందిన సభ్యులు స్పీకరు పోడియం వద్దకు వెళ్ళారు)

ఛైయిర్ పర్సన్:- మీకు కూడా అవకాశం ఇస్తాను, దయచేసి మీరు మీ స్థానాలకు వెళ్ళండి. సహకరించండి.

(స్పీకరు పోడియం వద్ద నుండి సభ్యులు తమ స్థానాలకు వెళ్ళారు)

Sri P. Ashok Gajapathi Raju:- The most important and third part of it is that this institution has come in for disrepute. If the Members are open to charge of bribery, we are here to restore the confidence of this August institution and we are here to see that this institution functions with the highest principles of parliamentary democracy. Therefore, it is essential to constitute a Committee on Ethics consistng of Senior Members of this August House and the decision of the Hon'ble Speaker is binding on the entire House. This type of step will definitely restore the confidence. I, therefore, request you to take necessary action.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, మీరు మాకు జీరో అవర్‌లో అర్థగంట సమయాన్ని ప్రజా సమస్యల గురించి మాట్లాడటానికి ఇవ్వడం జరిగింది. కాబట్టి నేను మీ ద్వారా ఒక విషయం మనవిచేయదలచుకున్నాను. రాజ్యసభ ఎలక్షన్లు జరుగుతున్నాయి. రాజ్యసభ ఎలక్షన్లలో 10 మంది ఉన్నట్లయితే వారు నామినేషనను వేయగలుగుతారు. క్యాండిడేట్‌గా కంటెస్టు చేయగలిగే హక్కు మాకుంది.

12.30 మ. మీరు గెలుస్తారని నామినేషన్ వేశారా అంటే మాకు ఆశ్చర్యం వేస్తోంది. అది కూడా బాధ్యతగల మంత్రి దేవేందర్‌గౌడ్‌గారు అన్నారు. 32 మంది మీరు ఉన్నారు, ఏమనుకొని నామినేషన్ వేశారని చెప్పడం జరిగింది తమద్వారా మనవిచేసేది ఏమిటంటే, వారు ఎందుకు అలా మాట్లాడారు? వారు సీనియర్ మినిస్టర్. బాగా ఆలోచన గల వ్యక్తి. ఎందుకు త్వరపడుతున్నారో అర్థంకావడం లేదు. నాగేందర్‌గారు ఒక లెటర్ వ్రాయడం జరిగింది. ఎందుకు వ్రాశారనేది వారు కూడా చెప్పడం జరిగింది. అందులో ఏమి ఉందంటే, నేను పర్సనల్‌గా మీతో మాట్లాడతాను అన్నారు.

(అంతరాయం)

వారు కూడా మంచిది, 2.45 ని.లకు కలుస్తామని చెప్పడం జరిగింది. అందులో అభ్యంతరం ఏమి ఉంది? బ్రైబ్ అన్నదేమిటో మాకు అర్థం కావడం లేదు. అశోక గజపతి రాజుగారు ఒక బుక్ తీసుకొని రూల్స్, రెగ్యులేషన్స్ కోట్ చేస్తూ, చెప్పడం ఆశ్చర్యకరంగా ఉంది. దీనికి ముఖ్య కారణం 21వ తేదీన మా అభ్యర్థి అయిన వెంకటరామారెడ్డిగారు ఎలక్షన్ కమీషనర్‌కి ఒక లేఖ వ్రాయడం జరిగింది. ఎవరయితే రిటర్నింగ్ అధికారిగా ఉన్నారో వారికి మూడుసార్లు ఎక్స్‌టెన్షన్ ఇచ్చారని, స్క్రీనింగ్ సిస్టంలో ఓట్లు రిగ్గింగ్ జరుగుతాయనే ఉద్దేశ్యంతో, మాకు ఈ రిటర్నింగ్ అధికారి మీద దయచేసి ఒక స్పెషల్ ఆఫీసర్‌ని అపాయింట్ చేయమని కోరడం జరిగింది.

(అంతరాయం)

ఈనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం వారు నైతిక విలువల గురించి మాట్లాడడం జరిగింది. నాగేందర్‌గారు ఒక లెటర్ వ్రాయడం జరిగింది. పర్సనల్‌గా కలుస్తామని అన్నారు. కాని తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రబాబునాయుడుగారు పట్టపగలే రాజకీయాలను ఖూనీ చేయడం జరుగుతోంది అని మీ ముందు మనవిచేయదలచుకొన్నాను. నైతిక విలువలు ఎక్కడ ఉన్నాయి? వారు ఎన్.టి. రామారావును వెన్నుపోటు పొడిచారు. ముఖ్యమంత్రి అయ్యారు. కాంగ్రెస్‌పార్టీతో ఉండి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచారు. ఒకవైపు యునైటెడ్ ఫ్రంట్‌లో ఉండి వెన్నుపోటు పొడిచినారు. మైనారిటీ ముస్లింల ఓట్లు తీసుకొని వారిని వెన్నుపోటు పొడిచారు. వీరికి నైతిక విలువల గురించి మాట్లాడే హక్కు ఉందా? మేము 26 మంది ఎం.ఎల్.ఏ.లం ఉన్నాము. అందులో ఇద్దరు అసోసియేటెడ్ మెంబర్స్ ఉన్నారు. ముగ్గురు తెలుగుదేశం పార్టీ నుండి కాంగ్రెస్‌పార్టీలో కలిసిన వారు ఉన్నారు. లక్ష్మీపార్వతిగారు మా పార్టీకి సపోర్టు చేస్తామని చెప్పడం జరిగింది. యం.ఐ.యం. వారిని సపోర్టు చేయమని అడిగాము. యం.బి.టి. వారిని, బి.జె.పి. వారిని కోరడం జరిగింది. ఎవరిని కోరినా వారు ఇష్టం అయితేనే జరుగుతుంది. ఇది డెమాక్రసి విధానం. మేము కోరిన వారంతా ఓట్లు వేస్తారా? అలా అని కాదు. ఈ డబ్బులు ఇచ్చే పద్ధతి, రోజూ ఒక రాజకీయం, వైస్‌రాయి హోటల్‌లో రామారావుగారి ప్రభుత్వాన్ని దింపినందుకు సహాయపడ్డ ప్రభాకరరెడ్డికి రాజ్యసభ టికెట్ ఇవ్వడం, అటువంటి వారు నైతిక విలువల గురించి మాట్లాడతారా? వైస్‌రాయి హోటల్‌లో ప్రొటెక్షన్ ఇచ్చినందుకు, రామారావు ప్రభుత్వాన్ని తొలగించినందుకు, ఆ అవకాశం కల్పించినందుకు ఆయనకు టికెట్ ఇవ్వడం జరిగింది. ఎన్.టి. రామారావుకు వెన్నుపోటు పొడిచారు. కాంగ్రెస్‌పార్టీకి వెన్నుపోటు పొడిచారు. యునైటెడ్ ఫ్రంట్‌కి వెన్నుపోటు పొడిచారు. ఈనాడు మిత్రపక్షాలను వెన్నుపోటు పొడిచారు. ముస్లింల మైనారిటీ ఓట్లు తీసుకొని వారిని వెన్నుపోటు పొడిచారు. ఈనాడు నైతిక విలువల గురించి మాట్లాడడానికి వారికి సిగ్గు, శరం ఉండాలని మేము మనవిచేస్తున్నాము. నైతిక విలువల గురించి మాతో మాట్లాడతారా? మాకు నామినేషన్ వేసే బలం ఉంది కాబట్టి మేము వేయడం జరిగింది. గెలుస్తామా, ఓడిపోతామా అనేది వేరే సంగతి. వీరికి అలా మాట్లాడే నైతిక విలువ లేదు.

(అంతరాయం

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:— కాంగ్రెస్‌పార్టీ నాయకుడు జనార్ధన్‌రెడ్డిగారు ఈనాడు...

(కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులందరూ తమ తమ స్థానాలను వదిలి పోడియం వద్దకు వచ్చారు.)

ఛైర్‌పర్సన్:— మాటిమాటికి ఇలా పోడియం వద్దకు రావడం మంచి పద్ధతి కాదు. ఇది పద్ధతి కాదు...

(అంతరాయం)

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:— ఈ రోజు ఒక ఇంపార్టెంట్ ఇష్యూ చర్చకు వచ్చింది. నాగేందర్‌గారు, జరగబోయే ఎలక్షన్స్‌లో వారి పార్టీకి సహాయం చేసేందుకుగాను మా పార్టీ గౌరవ సభ్యులకు డబ్బులు ఇస్తాము, సహాయం చేయండని అడిగినట్లు మా గౌరవ శాసనసభ్యులు సభలో చెప్పడం జరిగింది. దానికి నాగేందర్‌గారిని మాట్లాడడానికి మీరు అవకాశం కల్పించారు. ఆ అవకాశం ఇచ్చిన సందర్భంలో నాగేందర్‌గారు మాట్లాడుతూ, నేను ఆ ప్రయత్నం చేయలేదని చెప్పకుండా, మా శాసనసభ్యులు ఎవలో కొద్ది మంది మాకు ఓట్లు ఇవ్వలేదని, మాకు ఓట్లు మీరు అడగండి అని అన్నారని, వారు ఆ విషయం ప్రస్తావన చేశారు తప్ప అసలు ఎక్కడా నేను ఆ ప్రయత్నం చేయలేదు అని ఇప్పటికి కూడా చెప్పలేదు. తమరు ఈ విషయాన్ని చాలా స్పష్టంగా అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా చెబుతున్నాను. జనార్ధన్‌రెడ్డిగారు మాట్లాడుతూ, ఈ రోజు రిటర్నింగ్ అధికారి పైన ఎలక్షన్ కమిషనర్‌కి కంప్లయింట్ చేశామని చెబుతున్నారు తప్ప, ఇక్కడ జరుగుతున్న ఈ వ్యవహారంలో మేము తప్పు చేయలేదు, మేము అడగలేదనే విషయాన్ని వారు ఎక్కడా ప్రస్తావన చేయకపోవడం ఈ విషయం గమనించాలని తెలియజేస్తున్నాను. ఈనాడు జనార్ధన్‌రెడ్డిగారు అడుగుతున్నారు. మేము 10 మంది శాసనసభ్యులం, మేము ప్రపోజ్ చేస్తే ఖచ్చితంగా నిలబడే హక్కు మాకు ఉందని వారు అంటున్నారు. దీనిమీద నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. మేము వారిని కోరేది ఏమిటంటే, అసలు చిన్న పిల్లవాడితో లెక్కలు చెప్పించినా చాలా స్పష్టంగా చెప్పగలుగుతారు. డెమాక్రసీలో ఇది చాలా ముఖ్యమయిన విషయం. డెమాక్రసిలో ఎవరికి ఎన్ని ఓట్లు ఉన్నాయో గౌరవ శాసనసభలో ఎంత మంది ఉన్నారో, ఎవరి పార్టీ స్ట్రెంత్ ఏమిటనేది ప్రతి ఒక్కరికి తెలుసు. ఆ అలిగేషన్‌లోకి నేను పోదలచుకోలేదు. తమరికే వదిలివేస్తున్నాను. 32 మంది సభ్యులు వారు ఉన్నారు. మేము ఈక్వల్‌గా అలాట్ చేస్తే, 41 మంది సభ్యులను మేము అలాట్ చేయగలము. మేము గెలుస్తామనే ఉద్దేశ్యంతో అంటే మా లెక్కలు చాలా స్పష్టంగా అందరి ముందు ఉన్నాయనే ఉద్దేశ్యంతో, మా అభ్యర్థులు ఖచ్చితంగా గెలుస్తారనే ఉద్దేశ్యంతోనే అడిగాను. వారిని చెప్పమనండి. ఈ విధంగా ఏదో రకంగా డబ్బు ఇచ్చి గౌరవ శాసనసభలో శాసనసభ్యులను కొనవచ్చనేది వారి పాత సాంప్రదాయం. ఇలా ఏదయితే ఉందో దానిని పునరుద్ధరిస్తున్నారు దానిని నేను వ్యతిరేకిస్తున్నాను అనే విషయాన్ని తమ ద్వారా వారికి తెలియచేస్తున్నాను. ఆ విషయంలో వారిని స్పష్టంగా చెప్పమనండి. మేము వినడానికి సిద్ధంగా ఉన్నాము. ఏదో రకంగా కేకలు వేసి తప్పు దారి పట్టించి తప్పుడు పనులు చేస్తూ ఈ విధంగా చేయడం

మంచి పద్ధతి కాదు. గౌరవ శాసనసభ్యులందరికి సంబంధించిన ఈ విషయాన్ని తమరు ఖచ్చితంగా సీరియస్‌గా తీసుకొని గౌరవ శాసనసభ్యుల యొక్క ప్రతిష్ఠను పెంచడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాము. ఆ విషయం గురించి మాట్లాడమనండి. దాని గురించి చెప్పమనండి ఈనాడు తప్పు చేసి కేకలు వేసి సభను తప్పుదారి పట్టించి బయట పడడం సాంప్రదాయం కాదని తమ ద్వారా కాంగ్రెస్‌పార్టీ శాసనసభ్యులకు తెలియజేస్తున్నాను

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— వెంకట రామారెడ్డిగారు 21.3.93 నాడు మిస్టర్ గిల్, చీఫ్ ఎలక్షన్ కమీషనర్‌గారికి ఎలక్షన్స్ విషయంలో ఒక లేఖను వ్రాయడం జరిగింది. జరిగే ఎలక్షన్‌లో ఈ ముఖ్యమంత్రిగారు ఆయనకు కావలసిన రిటర్నింగ్ ఆఫీసర్‌ని పెట్టుకుంటే ఇక్కడ న్యాయం జరగదు కాబట్టి స్పెషల్ ఆఫీసర్‌ని పంపవలసిందిగా అడగడం జరిగింది. వీరంతా నైతిక విలువల గురించి, మా గురించి మాట్లాడుతున్నారు. ఈ ప్రజాస్వామ్యాన్ని వైస్‌రాయి హోటల్‌లో కుదువ పెట్టి, దానిని ఖూనీ చేశారు. అందుకు ప్రతిఫలంగా ప్రభాకరరెడ్డిగారికి రాజ్యసభ టికెట్టు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చారని తెలియజేస్తున్నాను

12.40 మ. వెన్నుపోటు పొడవడం వారికి బాగా అలవాటు. వారికి పుట్టుకతో వచ్చిన విద్య. చంద్రబాబునాయుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచారు. తిరిగి తెలుగుదేశం పార్టీలో చేరి మంత్రి శ్రీ రామారావుగార్ని వెన్నుపోటు పొడిచారు. వైస్‌రాయి హోటల్లో ఉండి రామారావుగార్ని పదవి నుండి తీసివేయడం జరిగింది.

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు:— మేడమ్ స్పీకర్, ఈ సభలో వారు (తెలుగుదేశం) వీరే (కాంగ్రెస్) కాదు మేమూ ఉన్నాము. మేము బయటకు వెళతాము వారిని మాట్లాడుకొంటే మాట్లాడుకోమనండి.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— అధ్యక్షా, నాగేందర్‌గారు వారితో ప్లాట్ల విషయం మాట్లాడడానికి ఉత్తరం వ్రాశారు. దానిని వీరు రాజకీయం చేయాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వెంట ఉండి బ్లాక్‌మెయిల్ చెయించాలన్న ఉద్దేశ్యంతో ..........

(అంతరాయం)

ఎం.ఎల్.ఎ.లప్తై గౌరవం ఉంది. కావాలనే ముఖ్యమంత్రిగార్కి వారి ఎం.ఎల్.ఎ.లపై ఎందుకు నమ్మకం పోతోందో తెలియడం లేదు కానీ ఇటువంటివి చేయడం జరుగుతోంది.

మా పార్టీపైన అభాండాలు వేయడం తప్పని మనవిచేస్తున్నాను. ఇటువంటి అవాస్తవాలు మాట్లాడకూడదని వారికి మనవిచేస్తున్నాను. శాసనసభ, సభ్యుల గౌరవాన్ని మంట కలుపుతున్నారు. అలా చేయవద్దని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- దురదృష్టవశాత్తు ఈ సభా సమయం వృధా అవుతోంది. మీ అటెన్షన్ డ్రా చేద్దామని ఇందాకటినుంచీ ప్రయత్నం చేస్తున్నాము. మాకు మీరు అవకాశం ఇవ్వడం లేదు. సీరియస్ అలగేషన్ శ్రీ వెంగయ్యగారు చేశారు.

Chair Person: Do you want an opportunity to speak?

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, వారినీ, వీరినీ కలిపి ప్రజలు బయట ఉండి చూస్తున్నారు. సభా కార్యక్రమాలు నడిపించడానికి సహకరించాలని అనుకున్నాము. సలహాలు ఇవ్వాలని అనుకొన్నాము. కానీ దురదృష్టవశాత్తు మాకు అవకాశం దొరకలేదు. ఇప్పుడు చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాము. వెంగయ్యగారు సీరియస్ అలిగేషన్ చేస్తూ పేపర్ చదివి వినిపించారు. అందులో నాకు సీరియస్ అలిగేషన్ కనిపించలేదు. ఓరల్‌గా మాట్లాడుతూ సీరియస్ అలిగేషన్ చేశారు. దానిపై సభ్యులు శ్రీ డి. నాగేందర్, శ్రీ పి. జనార్ధన్‌రెడ్డిగార్లు వివరణ ఇవ్వవచ్చు. అప్పుడు ప్రజలకు అర్థమవడానికి అవకాశం ఉంటుంది. కానీ సభా సమయం వృధా అయ్యేలాగా.....

ఒక గౌరవ ప్రతిపక్ష సభ్యుడు:- అశోకగజపతిరాజుగారికి చెప్పండి

శ్రీ పి. నాగేశ్వరరావు:- అశోకగజపతిరాజుగార్కి చెపుతాను, మీకూ చెపుతాను మనందరికి అడ్రస్ చేస్తున్నాను. నాలుగున్నర లక్షల రూపాయలు వృధా చేశాము. దీనికి ఇంతటితో చెరమాంకం పలకాల్సి ఉంది. ఎలక్షన్స్ జరుగబోతున్నాయి. పేపర్లలో అలిగేషన్స్, కౌంటర్ అలగేషన్స్‌ని చూస్తున్నాము. ఇక్కడ సంబంధించినంత వరకు సభలో ట్రేస్ చేసిన అంశంపై సమాధానం చెబుతూ నాగేందర్‌గారు చెప్పిన విషయాలు, మీకు వచ్చిన లెటరు, తదితరాలన్నీ స్పీకర్‌గార్కి అందజేసి వారి నిర్ణయానికి వదలి వేద్దాము. ఈ రోజు కాకపోతే రేపైనా డిస్కస్ చేద్దాము. అధికార పక్షానికి, మెయిన్ అపోజిషన్ వారికి విజ్ఞప్తి చేసేదేమంటే ఇప్పటికే ప్రజలు అపార్థం చేసుకొంటున్నారు, చాలా తక్కువగా ఆలోచిస్తున్నారు. ఏవైతే అలగేషన్స్ పెట్టారో వాటి విషయమై స్పీకర్‌గారి నిర్ణయానికి వదిలిపెట్టి సభా కార్యక్రమాలు నడిపించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, బడ్జెటు ప్రవేశపెట్టారు. దానిపైన చర్చించాల్సి ఉంది. ప్రజల సమస్యలను ప్రతిబింబింప చేయాలన్న ఉద్దేశ్యంతో ఇక్కడకి వచ్చాము. వాటిని వదిలిపెట్టి సభ యొక్క హుందాతనాన్ని మరచి ఉభయపక్షాలు నిందించుకొంటున్నారు. అదే హుందాతనం అనుకొంటున్నారో ఏమో తెలియదు. వారు చేసిన ఆరోపణ ఉంది. మీరు ప్రివిలేజ్ కమిటీకి పంపించినట్లయితే వారికి తిరిగి సమాధానం పంపించవచ్చు. చాలా సీరియస్ విషయాలు చర్చించాల్సి ఉంది. అందరూ పోడియం వద్దకు వెళ్లి అలా వేయడం

హుందాతనమా? మాకు అర్థం కావడం లేదు. ఇటువంటి పరిస్థితులు సభలో ఉత్పన్నమైతే సభని వాయిదా వేసి వెళ్ళిపోవడం మంచిది. మాకు, మీకు సౌకర్యంగా ఉంటుంది. ప్రజల సమస్యలను చర్చించమని మనలను ప్రజలు ఇక్కడకు పంపించారు కానీ కొట్లాడుకోడానికి కాదు. కొట్లాటల లాంటివి వీధుల్లో చేసుకోవాలని మనవిచేస్తున్నాను. ఇప్పటికైనా బడ్జెటుపై చర్చ కొనసాగించాలని కోరుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మేడమ్ స్పీకర్, మనది అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం. మన దేశంలో గ్రామ పంచాయతీ నుండి రాష్ట్రపతి ఎన్నిక వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరుగుతాయి. అందులో భాగంగానే రాజ్యసభ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికల్లో పార్టీ ప్రమేయము లేకుండా ఎవరైనా ఒక అభ్యర్థి నిలబడినప్పుడు వారి తరఫున కొంత మంది ప్రచారం చేయడమన్నది ఈ రోజు క్రొత్తేమీ కాదు. ఇది ఆనవాయితీ. పార్టీపరంగా ఓట్లు లేని సందర్భంలో అందర్నీ ఆకర్షించి ఓట్లు అడగడానికి హక్కు ఉంటుంది. అది కాదనడానికి వీలు లేదు. వి. జనార్ధన్‌రెడ్డిగారి పార్టీ అభ్యర్థి నిలబడినప్పుడు వీరు ఎం.ఐ.ఎం., బి.జె.పి., తెలుగుదేశం (లక్ష్మీపార్వతి) గార్లను ఓట్లు వేయమని అడిగారు. అడగవచ్చు వారికి ఆ హక్కు ఉంది. మేము స్పష్టంగా చెప్పదలచు కొందేమంటే మాది జాతీయ పార్టీ. మా పార్టీ యొక్క హై కమాండ్ జారీ చేసిన ఆదేశాలను మేము పాటించాలి. అది మా పార్టీ కోడ్ ఆఫ్ కాండక్ట్. విప్ జారీ చేస్తారు. ఆ విధంగానే అన్ని పార్టీలు కట్టుబడి ఉంటాయి. ఇక్కడ ఏ పార్టీ అభ్యర్థి అయినా ఇలా రెయిడ్ చేయడం ఎంత వరకు సమంజసమని అడుగుతున్నాను. ఈ రోజు కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీలు ప్రత్యర్థులుగా ఈ సభా సమయాన్ని వృధా చేయడం ఎంతవరకు సమంజసమని అడుగుతున్నాను. మన రాష్ట్రం పేద రాష్ట్రం. ప్రజల సమస్యలు చర్చించాలి, బడ్జెటు పై చర్చించాలి. మేము మాట్లాడుతూ ఉంటే మాకు సమయం ఇవ్వరు. ప్రతిపక్షంలో ఉండి మేము సూచనలు చేస్తామన్నా మాకు అవకాశం కల్పించరు. సభలో ఈ రకంగా నిందారోపణలు చేసి, స్పీకర్ పోడియం వద్దకు వెళ్ళి మాట్లాడడం సబబుగా లేదు. శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు, శ్రీ నర్రా రాఘవరెడ్డి, తెలుగుదేశం నాయకులు, మంత్రులు అలాగే కాంగ్రెస్ పెద్దలు అందరూ, ఇచ్చిన సూచనలను గమనించాలి. ఇంకా ఎక్కువగా పొడిగించడం మంచిది కాదు. ఈ అంశంపై మీరు ఏ నిర్ణయం తీసుకొంటారో తీసుకోండి. భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు చర్చించడానికి వీలు లేకుండా బడ్జెటుపై చర్చ ప్రారంభించడానికి అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

12.50 మ. Sri Asaduddin Owaisi (Charminar):- Hon'ble Madam, Speaker, one Hon'ble Member has made an allegation and that allegation has been denied. I request you to give ruling whether this House is a proper form. to deal with all these matters. There are various election laws. If the aggrieved party feels that its pride is hurt it can make a complain to the Electoral Officer or the Returning Officer stating that according to the law this is immoral practice and

inducement. If it is not, I request you to give ruling. If it involves a matter of privilege, as the Hon'ble Minister has stated, you give ruling. Let the House decide. An important problem which the people are facing is the acute shortage of drinking water in the Twin Cities and it has to be solved. Short Discussion is there. I have been requesting for the last three sessions for discussion on the drinking water problem. I request you to kindly give ruling. Let the matter be settled and let us go on dealing with the problems of people.

శ్రీ ఎన్. యతిరాజారావు:- అధ్యక్షా, నేను చాలా కాలం నుంచి ఈ సభలో వున్నాను. -వారిందరికన్నా ముందునుంచి (కాంగ్రెసు సభ్యులనుద్దేశించి) వున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, వారు ఏ విషయమ్మై మాట్లాడుతున్నారు?

శ్రీ ఎన్. యతిరాజారావు:- సేమ్ సబ్జక్టు గూర్చి మాట్లాడుతున్నాను. వెంగయ్యగారికి, నాగేందర్‌గారికి ఏమిటి సంబంధం? వారు అక్కడ కంబానికి చెందిన వారు. వీరు తెలంగాణాకు చెందిన వారు. వెంగయ్యగారు మా కాలం నాటి మనిషి. ఈయన, ఆయనను కొనడం ఏమిటి? యిక్కడ ఈ మాటలేమిటి? ఇలాంటి కుంభకోణాలు యిదివరలో ఎప్పుడూ జరగలేదు. నా మనవి ఏమంటే పార్లమెంట్‌లో కమిటీ ఒకటి వుంది. దానిని కమిటీ ఆన్ ఎథిక్స్ అంటారు. ఆ కమిటీని యిక్కడ కూడా ఫార్మ్ చేయండి. దాని నిబంధనలను అనుసరించి, ఇలాంటి దురాగతాలను, దుశ్చర్యలను, అక్రమాలను ఎథిక్స్ కమిటీకి రెఫర్ చేయండి. ఎథిక్స్ కమిటీ వేయమని కోరుతున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- Madam, I have heard what the Hon'ble Members have said. I have raised certain issues before you. Unfortunately, charges of bribery have been made irrespective of the fact that it is a matter connected with election or not. eg., people .......

Chairperson:- (Addressing Sri P. Ashok Gajapathi Raju) Are you suggesting to refer the matter to the Ethics Committee?

Sri P. Ashok Gajapathi Raju:- It is imperative and very necessary because we have also a responsibility towards the people. People's representatives cannot be corrupt or dishonest and have extraneous considerations in making decisions. We definitely need Ethics' Committee.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మేడం స్పీకర్, దయచేసి మేము చెప్పేది వినండి. మీరు డిబేట్ పెట్టారా? తమరికి నేను ఒక సూచన చేస్తాను. మా సూచనలను వినండి.

Sri P. Ashok Gajapathi Raju:- Madam, it is certainly unparliamentary. It is also a criminal offence and no criminal should be present in this August House. We definitely need Ethics Committee. The Hon'ble Speaker may be requested to form Ethics Committee under rules. The Hon'ble Speaker may be requested.

(At this juncture, the House witnessed uproarious scenes from both the Treasury and the Opposition (Congress-I) benches. Some Congress-I Hon'ble Members rushed towards the Podium and began to argue with the Chair)

Is it right to give bribe?

Chairperson:- I give my ruling.

Sri P. Ashok Gajapathi Raju:- If they have anything to take to the notice of the Election Commission we have no objection on that account. We are interested in the moral standards of our Members. We are interested in the image of the House and how it is going to be projected.

Chairperson:- Let me say. (Pointing attention towards the Congress-I Hon'ble Members who were standing at the Podium) Do you not allow anybody to speak? I am sorry. Do you not want to allow anybody to speak? మీకు యిచ్చాను. మీరు మాట్లాడేది మాట్లాడారు. నేను మీకు అవకాశం యిచ్చాను. ఇప్పుడు మంత్రిగారు మాట్లాడుతున్నారు. He is the Minister for Legislative Affairs. I have given him opportunity.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, చాలా ఎలిగేషన్స్ వున్నాయండి. మేము చేసే సూచన మీరు వినాలి. మాకు అవకాశం యివ్వండి.

శ్రీ డి. నాగేందర్:- నా పేరు చెప్పారు.

(అంతరాయం)

Sri P. Ashok Gajapathi Raju:- There appears to my mind a controversy. There is an allegation of bribery. I have been clear right from the begnning. The Hon'ble Member has alleged not only he has alleged but the Hon'ble Member Nagender has also alleged bribery in terms of plots. He has called names of a few Members as dishonest. All this forms part of ethics. We definitely need Ethics Committee. We definitely, have to be morally upright, otherwise, democracy will, itself, be called into question. Therefore, I request you to bring all this to the notice of the Hon'ble Speaker. May he constitute under the rules Ethics Committee. May he refer these charges as enunciated in Parliamentary practice by Kaul & Shakdhar. May the guilty be punished and that punishment should be deterrent. May not this issue be diluted by counter-charges. Madam, what exactly I wanted to submit I have submitted. Please take action.

ఛైర్‌పర్సన్:- అందరు సభ్యులూ వినండి. అన్ని పార్టీల సభ్యులూ మీ మీ అభిప్రాయాలను యిక్కడ చెప్పడం జరిగింది. వాటన్నింటిని నేను స్పీకర్‌గారికి చెపుతాను.

1.00 మ. శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, ఈ రోజు గౌరవ సీనియర్ శాసనసభ్యులు, పెద్దలు వెంగయ్యగారు తీవ్రమైన అంశాన్ని లేవనెత్తారు. ఏ అంశాన్ని అయినా ఎవరైనా లేవనెత్తేటప్పుడు సీరియస్ అలిగేషన్ చేసేటప్పుడు అవతల సభ్యునికి నోటీసు ఇవ్వాలి, అవకాశం ఇవ్వాలి అనే సాంప్రదాయం ఒకటి ఉన్నది. నోటీసు ఇచ్చిన తరువాత కూడా కేల్ అండ్ షెక్దర్‌లో, ఆ పోర్షన్ రెండు నిముషాలు చదివి వినిపిస్తాను. "As a rule, no allegation of ....."

ఛైర్‌పర్సన్:- అన్ని పార్టీలకు సంబంధించిన వాళ్ళు ఎథిక్స్ కమిటీ వేయాలా వద్దా అనే దాని గురించి వారి అభిప్రాయాలు చెప్పారు. Now I have to place the matter before the Hon'ble Speaker for taking a decision.

Sri Gade Venkat Reddy:- Just one submission, Madam. The Minister for Legislative Affairs has readout number of rules from Kaul and Shakdher. Let us all accept Kaul and Shakdher. Madam, what they have stated in Kaul and Shakdher, I will readout for the enlightenment of the Hon'ble Members and the Chairperson. It is comingup number of times on various

occasions. This is what is stated therin: "As a rule no allegation of defamatory or incriminatory nature can be made by any member against any person unless the member has given previous intimation to the Speaker and taken his permission". So, when he is making an allegation against a particular member or a Minister, the concerned member should take permission from the Chair.

(Interruptions)

I am coming to the point. It is a Zero Hour mention. The general practice is that in the Zero Hour we will not give a notice to any member concerned in advance of what the member proposes to speak. So, he raised the issue in Zero Hour which is not proper. He ought to have given notice to the Speaker to make a statement on that and intimation to be given to the concerned member as he is making an allegation against the particular member so that the Minister can make investigation for the purpose of reply. Nevertheless, the Speaker may at any time prohibit a member from making an allegation if he is of the opinion that such an allegation is derogatory to the dignity of the House or that it does not serve any public interest. There is no question of public interest here. మన శాసనసభ యొక్క గౌరవాన్ని, శాసనసభ్యుల యొక్క గౌరవాన్ని కించపరచే విధంగా శాసనసభ్యులు ఓట్ల కోసం అమ్ముడు పోతున్నారు అనేటటువంటి అభిప్రాయాన్ని ఈ రాష్ట్రంలో కల్పించిన దానికి ప్రయత్నం చేసినందుకు నేను చాలా విచారపడుతున్నాను. అందరం కూడా విచారపడాలని మీకు మనవిచేస్తున్నాను. It is not the question of Nagender; it is not the question of any other member. You are degrading the dignity of the House while you are a member of the Legislative Assembly. It is not the proper form. రైజ్ చేశారు కాబట్టి ఒక మాట మాత్రం మనవిచేస్తున్నాను. మా పార్టీ గురించి ఎప్పుడైతే మాట్లాడుతారో దాని విషయంలో కౌల్ అండ్ షెక్దర్‌లో క్లియర్‌గా ఉంది. The leader of the group or the opposition group shall be given opportunity. I will readout that portion also.

(Interruptions).

It is only for the guidance of the Speaker. "Where allegations are made against any political party, the leader of the party or group in the House is permitted to make a statement in regard thereto." ఎప్పుడైనాసరే మా గురించి మాట్లాడేటప్పుడు జనార్ధన్‌రెడ్డిగారు మా లీడర్, ఆయన మాట్లాడాలి. మా పార్టీ తరఫున మాట్లాడే అవకాశం ఇవ్వకుండా చేస్తే మంచిది కాదని అభిప్రాయం. వెంగయ్యగారు ఎలిగేషన్ చేశారు. The question of bribery arose only in the Representation of People's Act under Section 125. Section 125 deals with corrupt practices. Bribery is there; making false statement is there. Various sections are also there. Let us not go into details. One thing I can say. There is no allegation as such. There is nothing that is addressed by Nagender to Hon'ble Member Sri Vengaiah Garu. I will read out. "I would like to talk to you personally at the MLA's Quarters." Why do you bother about that? What is wrong in it? He has also written stating that he will also speak to him at 2.45 p.m. This is the signature of Sri Vengaiah. This is the signature of Sri Nagerder. వాళ్ళ ఇద్దరిని నిన్న నేను కలిసాను. అందువల్ల ఏమి అంటున్నాను అంటే అన్ని పొలిటికల్ పార్టీస్‌కు మనవిచేస్తున్నాను. Every political party - whether it has got support or not has a right to contest. It is the fundamental right that is guaranteed under the Constitution. చాలా మంది శాసనసభ్యులలో ఫ్రెండ్స్ ఉన్నారు తెలుగుదేశం పార్టీలో ఉన్నారు కమ్యూనిస్టు పార్టీలో ఉన్నారు అందరం మాట్లాడుకొంటాము. అన్నీ విషయాలు తెలుసుకొంటాము. నేను వచ్చి అవతల కూర్చొని మంత్రిగారితోనో, శాసనసభ్యులతోనో మాట్లాడితే వీళ్ళు అందరూ కొల్యూడ్ అయినారు. వీళ్ళు అందరూ ఒకటి అయినారు, ఏవో తప్పుడు పద్ధతులు అవలంబిస్తున్నారు అని కన్‌క్లూడ్ చేయడం అనేది ఎంతవరకు సమ్మతం, ఎంతవరకు న్యాయం రాజకీయ పక్షాలతో మాట్లాడడానికి వీలులేదా? శాసనసభ్యులు మాట్లాడడానికి వీలులేదా? మా పార్టీకి ఓటు వేయమని అడగడానికి హక్కు అందరికి ఉన్నదని నేను మనవిచేస్తున్నాను. ప్రతి అభ్యర్థి పార్టీ తరఫున గెలవాలని కోరుకోవడంలో తప్పులేదు. చాలా మంది మీ సహాయం కావాలని రెండవ ఓటు వేయమని అడిగినారు. దానిని నేను మాత్రం తప్పు పట్టడం లేదు. కాబట్టి ఇటువంటి సీరియస్ ఎలిగేషన్ ఒక సభ్యుడు మీద వేయడం మంచి పద్ధతి కాదు. మనల్ని మనం కించపరుచుకొన్నవాళ్ళం అవుతాము. యతిరాజారావుగారు ఒక మంచి మాట చెప్పారు. I also agree on that. It is regarding Ethics Committee. ఎథిక్స్ కమిటీ ఫారం వేయండి. వెంగయ్యగారిది, నాగేందర్‌గారిది ప్రక్క ప్రక్క రూములు. అశోకగజపతిరాజుగారికి ఒక మాట మనవి చేస్తున్నాను. ప్రతి విషయం ట్విస్ట్ చేసి కొల్ అండ్ షెక్సర్ తీసి చెబుతారు. మాకు ఇంగ్లీష్ వచ్చును, మేము తెలివిగల వాళ్ళం, మేము చెప్పగల సమర్థులం. How, now?

Bribery, bribery and bribery! What constitutes bribery? You do not know. I know as a lawyer.

1.10 మ. ఛైర్‌పర్సన్:- వెంకటరెడ్డిగారూ, మీరు సీనియర్ మెంబర్. మీకు చాలాసేపు మాట్లాడటానికి అవకాశం ఇవ్వడం జరిగింది, ప్లీజ్ కన్‌క్లూడ్.

Sri Gade Venkat Reddy:- I am explaining what is meant by bribery, Madam. Bribery is defined under Indian Penal Code and under Representation of People's Act. అశోకగజపతిరాజుగారు బ్రైబరీ బ్రైబరీ అంటూ బోగస్ ప్రచారం చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు చెప్పిచెప్పే ఈ స్థితికి వచ్చారనే విషయం గుర్తుంచుకోవాలి.

శ్రీ ఎమ్. కాశిరెడ్డి:- గౌరవసభ్యులు నాగేందర్‌గారు మాట్లాడేటప్పుడు తాను లెటర్ వ్రాసింది ఇండ్ల స్థలాల గురించని, గతంలో ఎమ్.ఎల్.ఎ.ల ఇండ్ల స్థలాల గురించి వెంగయ్యగారు అడిగారని, దాని మీద పర్సనల్‌గా తాను మాట్లాడినట్లు వారు చెప్పారు. అయితే ఈ ఇస్యూని డైవర్ట్ చేయటానికి కాశిరెడ్డి, శివరాం, వెంగయ్యగారు ప్రయత్నించారని వారు అనడం అసంబద్ధమైన చర్య. వారి మధ్య ఎటువంటి ట్రాన్సాక్షన్స్ జరిగాయో వారిద్దరికే తెలుసు.

ఛైర్‌పర్సన్:- వెంకటరెడ్డిగారూ, ఈ ఇస్యూ మీద మాట్లాడటానికి వారు స్పీకర్‌కు ముందుగానే నోటీసు ఇవ్వడం జరిగింది.

శ్రీ చప్పిడి వెంగయ్య:- అధ్యక్షా, ఇది నేను ...

(అంతరాయం)

ఛైర్‌పర్సన్:- వెంగయ్యగారూ, మీరు మీ అభిప్రాయం చెప్పటం జరిగింది. మీరు దయచేసి కూర్చోండి. అన్ని పార్టీలకు సంబంధించిన సభ్యులందరూ తమ తమ అభిప్రాయాలు చెప్పటం జరిగింది ఇదంతా నేను గౌరవనీయులైన స్పీకర్‌గారు వచ్చిన తరువాత వారి ముందు పెడతాను, అప్పుడు వారు ఎథిక్స్ కమిటీ గురించి నిర్ణయం తీసుకుంటారు.

Sri P. Ashok Gajapathi Raju:- The crux of the issue is Ethics Committee, Madam. We are proposing to the Chair that an Ethics Committee ought to be constituted, so that this type of behaviour that brings down the Parliamentary institutions in the eyes of the people would not be allowed. This is the crux of the issue. So, my request to the Chair is to bring the matter to the notice of the Hon'ble Speaker for the constitution of the Ethics Committee.

శ్రీ పి. రామయ్య:- ఎథిక్స్ కమిటీ ఎక్కడ ఉందండీ?

ఛైర్‌పర్సన్:- స్పీకర్‌గారు వచ్చిన తరువాత ఎథిక్స్ కమిటీ గురించి నిర్ణయం తీసుకుంటారు.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- చాలా చేయటానికి ఇక్కడ ప్రయత్నాలు జరిగాయి. మనందరి గౌరవం పెరిగే విధంగా, ప్రజల్లో ఈ ఇన్స్టిట్యూషన్ గౌరవం పెరిగే విధంగా చేసే బాధ్యత మనందరిది. మనం ఆ విధంగా చేయటానికి ఒక ఎథిక్స్ కమిటీ కావాలి.

ఛైర్‌పర్సన్:- ఎథిక్స్ కమిటీ అవసరం ఎంతైనా ఉంది. గౌరవనీయులైన స్పీకర్‌గారు వచ్చిన తరువాత వారు తప్పకుండా నిర్ణయం తీసుకుంటారు.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

Chairperson:- Matters under rule 304 are postponed to tomorrow.

All papers are deemed to have been laid.

1. A copy of the 7th Annual Report and Audited Accounts of Andhra Pradesh State Essential Commodities Corporation Limited for the year 1987-88, as required under Section 619-A(3) of the Indian Companies Act, 1956,

2. A copy in each of the 19th and 20th Annual Reports and Audited Accounts of the Andhra Pradesh State Civil Supplies Corporation Limited for the years 1993-94 and 1994-95 respectively, as required under Section 619-A(3) of the Indian Companies Act, 1956,

3. A copy of the 22nd Annual Report of the Sponge Iron India Limited together with the Audit Report for the year 1996-97, as required under Section 619-A(2) of the Companies Act, 1956; and

4. A copy of the 21st Annual Report of the Leather Industries Development Corporation of Andhra Pradesh Limited,

Hyderabad together with Audit Report for the year 1993-94, as required under Section 619-A(3) of the Companies Act, 1956.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- 304 అనంతపురం జిల్లా గురించి మేడమ్.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- అనంతపురం కరువు జిల్లా, అది ఒక్కటి పెట్టండి.

Chairperson:- That is also postponed to tomorrow.

Sri Asaduddin Owaisi:- What about short discussion on diversion of Krishna waters, Madam?

Chairperson:- That is also postponed to tomorrow. Definitely we will discuss tomorrow. Now Budget discussion.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మేడమ్, పునఃపరిశీలన చేయమని కోరుతున్నాను. ఇప్పటికే 1.15 నిమిషాలు అయినది. ఇప్పుడు 304 తీసుకోండి, నేను రేపొద్దున బడ్జెట్ మీద మాట్లాడతాను. మీరు ఆదేశిస్తే ఇప్పుడైనా మాట్లాడగలను, కాని 304 తీసుకుంటే బాగుంటుందని మా సూచన.

Sri P. Ashok Gajapathi Raju:- Madam Speaker, we have no objection to take up any business in the House. But one thing. Today is the second day of general discussion on Budget. If you do not take it up today, we are losing second day and going to third day. We have to be clear on that. That is the only thing.

ఛైర్‌పర్సన్:- మొదటి 304 ఇప్పుడు తీసుకుందాం.

శ్రీ డి. చినమల్లయ్య:- 304కు ముందు పిటీషన్స్ తీసుకోండి మేడమ్.

ఛైర్‌పర్సన్:- అలాగే, పిటీషన్స్ ఇవ్వండి.

## అర్జీల సమర్పణ

శ్రీ డి. చిన మల్లయ్య:- అధ్యక్షా, ఎమ్. సెట్‌కు సంబంధించి 1997లో మెడికల్ కాన్సిల్‌లో మొదట బి.సి.లు 34 మందికి సీట్లు కేటాయించడం జరిగింది. తరువాత జరిగిన రెండవ కౌన్సిల్ మీటింగ్ తన తీర్మానంలో ఆ 34 మంది మెంబర్స్‌ను అలా చేయడం లేదని చెప్పింది. ఆ విద్యార్థులు ప్రభుత్వానికి విజ్ఞప్తులు కూడా చేశారు. ఆ పిల్లల తల్లిదండ్రులు ఎంతగానో బాధపడుతున్నారు. తమ పిల్లలకు ఉన్నటువంటి హక్కును రెండవ కౌన్సిల్ మీటింగ్ తుడిచివేసిందని వారు పిటీషన్ ఇచ్చారు. ఆ పిటీషన్‌ను, కాగితాలను మీకు

పంపిస్తున్నాను. మీ ద్వారా పిటీషన్స్ కమిటీకి దీనిని పంపి, విచారణ జరిపించి ఈ విద్యార్థులకు తిరిగి సీట్లు వచ్చేట్లు చేయమని కోరుతున్నాను.

(పిటీషన్ ఛైర్‌పర్సన్‌కు అందచేశారు)

శ్రీ కె. రామకృష్ణ:- అనంతపురంలో సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్ రూ. 74 లక్షలతో నిర్మాణం జరుపుకుంటోంది. నిన్న వార్తా పేపర్లో నిర్మాణపు పనులు నాసిరకంగా జరుగుతున్నాయని ఫోటోలతో సహా ప్రచురించటం జరిగింది. రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అక్కడ నిర్మాణపు పనులు చేపట్టారు. మధ్యలో ఆగిపోతే ఇటీవల విద్యాధరరావుగారు మంత్రిగా ఉంటూ నిర్మాణపు పనులు కొనసాగిస్తున్నారు. నిర్మాణం పూర్తయిన తరువాత మనం ఎంక్వయిరీ చేసి నాసిరకం మెటీరియల్ వాడారని తేల్చినప్పటికీ ఎటువంటి ఉపయోగం ఉండదు. మీ ద్వారా ఈ పిటీషన్‌ను పిటీషన్స్ కమిటీకి పంపిస్తున్నాను. కమిటీని పంపి నిర్మాణపు పనులు సక్రమంగా జరిగేట్లు చూడాలని కోరుతున్నాను.

(పిటీషన్ ఛైర్‌పర్సన్‌కు అందచేశారు)

1.20 మ. శ్రీ ఎన్. నరసింహారెడ్డి:- మేడమ్ స్పీకర్, నల్గొండ జిల్లా పరిషత్‌లో పనిచేసే ఉపాధ్యాయులు, ఉద్యోగులు అనారోగ్య కారణాల వల్ల పదవీ విరమణ చేసి వారి కుటుంబసభ్యులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని దరఖాస్తులు పెట్టుకుని నాలుగు సంవత్సరాలు పైగా అయింది. వారి కుటుంబాలు ఎటువంటి ఆధారాలు లేక రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది. కాబట్టి ఇప్పటికయినా వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ సమర్పించిన వినతిపత్రాన్ని పిటీషన్ కమిటీ పరిశీలన నిమిత్తం పంపిస్తున్నాను.

(పిటీషన్ ఛైర్ పర్సన్‌కు పంపించారు)

శ్రీ కె. సుబ్బరాజు:- మేడమ్స్, విజయవాడ నగరంలోని విద్యాధరపురం అగ్ని ప్రమాద బాధితులు పెట్టుకున్న పిటీషన్ ఇది. విజయవాడలోని కృష్ణా నది ఒడ్డున ఉన్న విద్యాధరపురంలో అగ్ని ప్రమాదం జరిగినా వారికి రెవిన్యూ శాఖ వారు బియ్యం, బట్టలు ఇవ్వలేదు. 10 సంవత్సరాల్లో మూడు సార్లు వాళ్ల ఇళ్లు కాలిపోయాయి. ప్రత్యామ్నాయ స్థలాలు ఇప్పించవలసిందిగా కోరుతూ వారు సమర్పించిన పిటీషన్‌ను పిటీషన్ కమిటీ పరిశీలనకు పంపుతున్నాను.

(పిటీషన్‌ను ఛైర్‌పర్సన్‌కి పంపించారు)

శ్రీ ఇ. ప్రతాప రెడ్డి:- మేడమ్, తెలుగుగంగలో పనిచేస్తున్న 400 మందిని పని లేదనే సాకుతో తొలగించడం జరిగింది. వారు జిల్లా కలెక్టరు కార్యాలయం వద్ద ధర్నాలు

చేస్తున్నారు. ఎలెక్షన్స్ ముందు హామీ ఇవ్వడానికి. వీలు లేదని ఎలెక్షన్స్ తరువాత పరిష్కరిస్తామని మంత్రిగారు చెప్పారు. యువకులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని చెబుతున్న ముఖ్యమంత్రిగారు వీరి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ, వారు సమర్పించిన పిటిషన్ను పిటిషన్ కమిటీకి పంపుతున్నాను.

(పిటిషన్ను ఛైర్పర్సన్కి పంపించారు)

శ్రీ ఎం.ఎ. గఫూర్:- మేడమ్, విశాఖపట్నంలోని సింఫనీ స్కూలులో పనిచేస్తున్న స్టాఫ్ పెట్టుకున్న పిటిషన్ ఇది. మనది సెక్యులర్ కంట్రీ. అన్ని మతాలకు సంబంధించిన సెలవులకు ప్రాధాన్యమివ్వాలి. కాని ఈ స్కూలు మేనేజిమెంటు ఒక్క వర్గానికి సంబంధించిన పండుగలకే సెలవలిస్తున్నారు. మిగతా పండగలకు ఇవ్వడం లేదు. ఇతర స్కూళ్ళకు హాలిడేస్ ఇచ్చినా ఈ స్కూల్ మేనేజిమెంట్ మాత్రం ఇవ్వడం లేదని వారు పిటిషన్ పెట్టుకున్నారు. ప్రభుత్వం అందరికీ వర్తించే విధంగా డిక్లేర్ చేసిన హాలిడేస్ను ఆ స్కూలుకు కూడా వర్తింపజేయాలని ఆ స్కూలు స్టాఫ్ పెట్టుకున్న పిటిషన్ను పిటిషన్ కమిటీకి పంపిస్తున్నాను.

(పిటిషన్ను ఛైర్ పర్సన్కి పంపించారు)

శ్రీ జక్కా వెంకయ్య:- మేడమ్, నెల్లూరు జిల్లా, నెల్లూరు టౌన్లోని వెంకటగిరి రాజాగారి కాలేజిలో పనిచేస్తున్న కంటింజన్సీ స్టాఫ్ పెట్టుకున్న పిటిషన్ ఇది. హైకోర్టు వారు రెండుసార్లు డెసిషన్ ఇచ్చినా ఉన్నత విద్యాశాఖ వారు వారి సమస్యను పరిష్కరించడంలో జాప్యం చేస్తున్నారు. కంటెంప్ట్ ఆఫ్ కోర్టు క్రింద వారు తిరిగి ఆదేశాలు తీసుకువచ్చినా వాటిని అమలుచేయడంలో జాప్యం చేస్తున్నారు. వారి సమస్యను జాప్యం లేకుండా పరిష్కరించాలని కోరుతూ వారిచ్చిన పిటిషన్ను తమరికి పంపిస్తున్నాను.

(పిటిషన్ను ఛైర్ పర్సన్కి పంపించారు)

శ్రీ బద్దం బాల్రెడ్డి:- మేడమ్ స్పీకర్, ప్రభుత్వ ఉద్యానవన శాఖలో క్యాజువల్ ఎంప్లాయీస్ ఒక పిటిషన్ను పెట్టుకున్నారు. వారు 8 సంవత్సరాల నుండి పబ్లిక్ గార్డెన్, గెస్ట్హౌసులలోనూ, అసెంబ్లీలోనూ, జడ్జీల ఇళ్ళలోనూ, ప్రభుత్వ కార్యాలయాలలోనూ పనిచేస్తున్నారు. రాష్ట్రం మొత్తం మీద ఈ ఎంప్లాయీస్ గార్డెన్లలో పనిచేస్తున్నారు. వీరు సుమారు 500 వరకు ఉన్నారు. వారిలో 104 మందికి ఎంప్లాయ్మెంట్ అవకాశం కల్పించారు. మిగతా వారికి దాదాపు 8 సంవత్సరాల నుండి కల్పిస్తామని చెబుతున్నారు. కాని ఈ రోజు వరకు వారిని పర్మనెంట్ చేయలేదు. వారు తమను పర్మనెంట్ చేయాలని కోరుతూ సమర్పించుకున్న వినతిపత్రాన్ని తమరికి పంపిస్తున్నాను.

(పిటిషన్ను ఛైర్పర్సన్కి పంపించారు)

శ్రీ చింతల రామచంద్రారెడ్డి (వాయల్పాడు):- మేడమ్, చిత్తూరు జిల్లాలోని వాయల్పాడు నియోజకవర్గ కేంద్రం మరియు తాలూకా కేంద్రం. అక్కడ ఫైర్ స్టేషన్ లేదు. అక్కడ అగ్నిప్రమాదం జరిగితే 25 కి.మీ.ల దూరంలోనున్న మదనపల్లి నుండి ఫైర్ ఇంజన్ రావాలి. ఫైర్ ఇంజన్ అక్కడ నుండి వచ్చే లోపల ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తున్నది. వాయల్పాడులో ఫైర్ స్టేషన్ పెట్టాలనే ప్రతిపాదన కూడా ఉంది. కాని ఇంతవరక పెట్టలేదు. కాబట్టి అక్కడ ఫైర్ స్టేషన్ పెట్టాలని కోరుతూ సమర్పించిన పిటిషన్‌ను పిటిషన్ కమిటీకి పంపిస్తున్నాను.

(పిటిషన్‌ను ఛైర్ పర్సన్‌కి పంపించారు)

## ముఖ్యమంత్రిగారి ప్రకటన
## మైక్రోసాఫ్ట్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంటు సెంటర్‌ను హైదరాబాదులో ఏర్పరుచుట గురించి

ఛైర్‌పర్సన్:- 304 చేపట్టబోయే ముందు ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇస్తారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మేడమ్ స్పీకర్, ఇది చాల ముఖ్యమైన మార్పు. ప్రపంచంలో అతి ముఖ్యమైన మైక్రోసాఫ్ట్ సాఫ్ట్‌వేర్ కంపెనీ అమెరికాలోని సీటెల్‌లో తప్ప ఎక్కడా లేదు. అలాంటిది ఔట్ సైడ్ ది కంట్రీ ఫస్ట్ టైం వారి ఆపరేషన్స్ స్టార్ట్ చేస్తున్నారు ఇండియాలో, అదీ ఆంధ్రప్రదేశ్‌లో కాబట్టి అది మేజర్ డెవలప్‌మెంట్ అవుతుంది.

I am pleased to inform all members of the House that Microsoft have decided to set up a Software Development Centre at Hyderabad. Mr. Rajiv Nair Regional Director for India Microsoft, conveyed this decision to me on telephone this morning. Microsoft is the world's number one independent software company. It is currently located in Seattle in the U.S.A. This is the first time that Microsoft will be setting up a Software Development Centre in this part of the world. The Microsoft Software Development Centre will be a strategic arm of Microsoft Redmond and will take up the development of core technologies like Windows NT and Microsoft Backoffice.

The decision of Microsoft to set up thier Software Development Centre at Hyderabad marks the culmination of a process which was set in motion in March last year, when I met the Chairman Microsoft Mr. Willam H. Gates III at Delhi.

I would like to place on record my appreciation of the extremely positive role played by the Chairman of Microsoft Corporation in clinching the decision in favour of Hyderabad. Microsoft as the members are already aware entered into an agreement last year with the Government of Andhra Pradesh for setting up a Microsoft School of Software Technology as part of the Indian Institute of Information Technology. Microsoft has also entered into an MOU with the Andhra Pradesh Technology Services to jointly work towards leveraging mutual strengths for the benefit of Andhra Pradesh Government bodies.

The decision of Microsoft to set up a Software Development Centre at Hyderabad is of great significance in the international IT industry. The decision confirms the growing perception that India in general and Andhra Pradesh in particular, have immense potential to emerge as significant global players in software development. Microsoft's decision to locate the centre in India was taken after a detailed assessment of prospects and potentialities for software development in different countries. The choice of India was dictated by the fact that India has a large and talented pool of software professionals. Within India Microsoft looked at a number of locations and finally decided on Hyderabad, because of the IT friendly approach of the Government and developments taking place in respect of infrastructure and quality of life, apart from the availability of high quality techncal manpower. The location of the Microsoft Software Development Centre at Hyderabad will provide a unique opportunity for the best of our talent to work at and contribute to the cutting edge of high technology. The decision underscores the growing importance of Hyderabad as a premier location for the Information Technology industry, and reaffirms Microsoft's assessment of Hyderabad as an emerging IT hub.

1-30 మ. అమెరికాలో మైక్రోసాఫ్ట్ కంపెనీ గురించి తెలియని వారు లేరు. 20 సంవత్సరాల క్రితం బిల్‌గేట్స్ ఈ కంపెనీని పెట్టి ఈ రోజు ప్రపంచంలోనే అతి ధనవంతుడిగా పేరు సంపాదించాడు. అదేవిధంగా ఆ కంపెనీలో చాలా మంది భారతీయులు పనిచేస్తున్నారు, మన ఆంధ్రరాష్ట్రం నుంచి కూడా కొంతమందిఆ అందులో పనిచేస్తున్నారు. తమ మైక్రో సాఫ్ట్ కంపెనీని విస్తరింపజేయాలనే ఉద్దేశ్యంతో వారు అనేక దేశాలను పరిశీలించారు. మన దేశంలో కూడా మద్రాసు, బొంబాయి, బెంగుళూరు మొదలైన ప్రాంతాలను వాళ్ళు వెళ్ళి చూశారు. అయితే ఒక్క హైదరాబాదు మాత్రమే తమ కంపెనీ స్టార్ట్ చేయడానికి అనుకూలంగా వుంటుందని వారు హైదరాబాదుకు రావడం జరిగింది. నేను మనస్ఫూర్తిగా వారిని యిక్కడికి ఆహ్వానిస్తున్నాను. ఆల్ ఇండియా యిన్‌ఫర్మేషన్ టెక్నాలజీ సెంటర్ ఒకటి యిక్కడ వుండాలని నేను కోరుకున్నాను, ఆ కోరిక యిప్పుడు నెరవేరింది, మేము తీసుకున్న ఈ నిర్ణయంతో హైదరాబాదు చరిత్రలో ఒక గణనీయమయిన మార్పు చోటు చేసుకుంటుంది. హైదరాబాదును ఒక యిన్‌ఫర్మేషన్ టెక్నాలజీ సెంటర్‌గా తయారుచేయాలని హైదరాబాదును ఒక నాలెడ్జ్ సొసైటీగా తయారు చేయాలని కోరుకున్నాను, ఆ కోరికలన్నీ కూడా సఫలం అయ్యే రోజులు దగ్గర అవుతున్నాయి, అందుకే మైక్రోసాఫ్ట్ కంపెనీని మనస్ఫూర్తిగా యిక్కడికి ఆహ్వానిస్తున్నానని తెలియజేసుకుంటున్నాను.

శ్రీ జక్కా వెంకయ్య:- ఎంత పెట్టుబడి పెడతారో, ఎంత మొత్తాన్ని దోచుకపోతారో ఆ విషయం కూడా చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మన ఆలోచనలు ఆ విధంగా వుంటే ఎవ్వరూ ఏమీ చేయలేరు. మన ఆలోచనల్లో మార్పు రావాలి. గతంలో మనం పెద్దవాళ్ళతో కలిసి శారీరకంగా కష్టపడితేనే మనకు తిండి దొరికేది. ఈ రోజు శారీరకంగా ఎంత కష్టపడినా, కేవలం తిండి కోసమేగాకుండా మన ఫ్యూచర్ జనరేషన్స్ గురించి ఆలోచించాలి. లేటెస్ట్ టెక్నాలజీలు వస్తున్నాయి, ఎన్నో యిన్‌వెన్షన్స్ వస్తున్నాయి, వీటన్నింటినీ ఉపయోగించు కుంటేనే తప్ప మన ఫ్యూచర్ జనరేషన్స్ బాగుపడవని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను మన హైదరాబాదులో ఈనాడు సాఫ్ట్‌వేర్ రంగంలో దాదాపు రెండున్నర లక్షల వేకన్సీలున్నాయి కేవలం సాఫ్ట్‌వేర్ రంగంలో మాత్రమే దాదాపు నాలుగు లక్షల ఉద్యోగాలు లభించే అవకాశం వుందనే విషయం వాస్తవం, దీన్ని మనం అర్థం చేసుకోవాలి.

బయోటెక్నాలజీ, యిన్‌ఫర్మేషన్ టెక్నాలజీ మొదలైన ఎన్నో టెక్నాలజీలు వస్తున్నాయి. ఎవరయితే ఈ టెక్నాలజీలను ఉపయోగించుకుంటున్నారో వారే రెవల్యూషనరీగా ముందుకు పోతున్నారు. ఏదయినా ఒక కంపెనీ వచ్చి, నాలుగు మంచి పనులు చేసినట్లయితే ఉద్యోగావకాశాలు దొరుకుతాయి. ఈనాడు మేము తీసుకున్న నిర్ణయం వల్ల హైదరాబాదులో కంప్యూటర్ కోర్సును పూర్తి చేసిన కొన్ని వేల మందికి ఉద్యోగాలు

లభిస్తాయి. ఎన్నో కోట్ల రూపాయలను ఖర్చుచేసి పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్‌ను ఏర్పాటు చేసినప్పటికీ, మనకు ఎంప్లాయిమెంట్ రావడం లేదు, పైపెచ్చు అవి సిక్ అయ్యే పరిస్థితి ఏర్పడింది. ఇండియాలో పొటెన్షియల్ వుందనే ఉద్దేశ్యంతో మొట్టమొదటిసారిగా మైక్రో సాఫ్ట్ వారు మన హైదరాబాదుకు వచ్చారు. విదేశాలలో పనిచేసే కంప్యూటర్ యింజనీర్లను చూసినట్లయితే, అందులో చాలా మంది భారతీయులే వుంటారు. సిలికాన్ వ్యాలీ చూసినట్లయితే, ఇండియా నుండి ఆంధ్రులే ఎక్కువగా వున్నారు. ఇండియాలో వున్నటువంటి కంప్యూటర్ యింజనీర్లలో దాదాపు 40 నుంచి 50 శాతం ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారే వుంటారు. అలాంటి పరిస్థితుల్లో మేము ఆలోచిస్తున్నాము. మన రాష్ట్రంలో చోటుచేసుకుంటున్నటువంటి మార్పుల వల్ల ప్రపంచంలోనే పెద్ద పెద్ద కంపెనీలు యిక్కడకు వచ్చే అవకాశం ఉంది. వారు మనకు యిచ్చే బెనిఫిట్స్ కంటే, ఆంధ్రదేశానికి వారు రావడమే ఒక శుభ పరిణామం. ఈ విధంగా పెద్ద పెద్ద కంపెనీలు రాష్ట్రంలో స్థాపించ బడినట్లయితే మన ఫ్యూచర్ జనరేషన్స్ బాగుపడడానికి అవకాశం ఉంటుంది. ఈ రోజు తమిళనాడు గవర్నమెంట్ ల్యాండ్ యివ్వడానికి సిద్ధంగా వుంది. కర్నాటక గవర్నమెంట్ కూడా సిద్ధంగా వుంది, అలాగే మహారాష్ట్ర గవర్నమెంట్ కూడా ల్యాండ్ యివ్వడానికి సిద్ధంగా వుంది. ఈ రోజు ఐఐటిలో ఐబిఎం స్కూలు, ఒరాకిల్, మైక్రోసాఫ్ట్ మొదలైన పెట్టాం, ప్రపంచంలోని కంప్యూటర్ కంపెనీలన్నీ కూడా హైదరాబాదకు వచ్చి సెటిల్ అయ్యే పరిస్థితి వుంది. యిన్‌సెంటివ్స్ గాని, ల్యాండ్స్‌గాని, లేదా బిల్డింగ్స్ యివ్వమని, సేల్స్ టాక్స్ మినహాయింపు యివ్వమని కోరుతున్నారు. ఆ విషయాలన్నీ కూడా మీకు సర్క్యులేట్ చేస్తాను. వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోకుండా, దాన్ని కూడా రాజకీయం చేయాలను కోవడం మంచిది కాదు. ఫ్యూచర్ జనరేషన్స్ కోసమయినా సరే దయచేసి మీరందరూ ఈ విషయంలో సహకరించవలసిందిగా మనస్ఫూర్తిగా కోరుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఒక ముఖ్యమయిన, విలువైన విషయాన్ని సభ ముందు వుంచారు. హైదరాబాదుకు సాఫ్ట్‌వేర్‌కు సంబంధించినటు వంటి ఒక పెద్ద కంపెనీను తీసుకరావడం హర్షించదగిన విషయమే. ఆయన చెప్పినట్లు ఈ ప్రపంచం నిజంగా చాలా వేగంగా మూవ్ అవుతోంది. సైన్స్ అండ్ టెక్నాలజీ రెవల్యూషన్‌లో మనం కూడా భాగస్వాములం కావలసిన అవసరం ఎంతైనా వుంది. ఆయన ఇటువంటి సాఫ్ట్‌వేర్ కంపెనీలను తీసుకురావడం అభినందించదగ్గ విషయం. ఏ విధంగా అయితే శాస్త్రసాంకేతిక రంగాలలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని అనుకుంటున్నారో అదేవిధంగా రాష్ట్రంలోని పేదప్రజానీకం కోసం, వారి జీవన ప్రమాణాలను కూడా పెంచడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం. కేవలం ధనిక వర్గాలకే ఉపయోగపడే చర్యలు తీసుకోకుండా పేదవారికోసం వారి స్థితిగతులను మెరుగుపరచడం కోసం, పావర్టీ లైను క్రిందనున్న వారిని, పావర్టీ లైను పైకి తీసుకరావడానికి, మ్యాన్‌పవర్‌ను సక్రమంగా ఉపయోగించుకునేవిధంగా ఈ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీని తీసుకవచ్చినట్లయితే బాగుంటుంది.

శ్రీ జక్కా వెంకయ్య:— అధ్యక్షా, మన భారతదేశాన్ని ఆధునీకరించడానికి యిన్‌ఫర్మేషన్ టెక్నాలజీని, యితర ఆధునీకరణ పద్ధతులను ప్రవేశపెట్టడానికి మేము

వ్యతిరేకం కాదు. అయితే యివి ప్రభుత్వ రంగంలో రావడం మంచిది. ఆ విధంగా గాకుండా కేవలం మన దేశంలో తమ ఫుట్ హోల్డ్ కోసం మాత్రమే అటువంటి టెక్నాలజీని పెట్టడం మన దేశానికి ఎట్టిపరిస్థితుల్లోనూ మంచిది కాదు. మన దేశానికి సంబంధించి జి.డి.పి. పెరుగుతుంటుందేగాని, లాభాలు మాత్రమే విదేశాలకు వెళ్ళిపోతాయి. ఆ విధంగా అయితే యిండోనేషియా, సౌత్ కొరియా, థాయిలాండ్ దేశాలకు పట్టిన గతే మనకు పడుతుంది. యిది ప్రారంభం అనుకుంటున్నాను. మల్టీ నేషనల్ కంపెనీలను మన రాష్ట్రానికి ఆహ్వానించడం మంచిది కాదని, దీనికి అనుభవం అవసరమని మా అభిప్రాయాన్ని యిక్కడ తెలియజేస్తున్నాం.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మేడమ్ స్పీకర్, మైక్రోసాఫ్ట్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను హైదరాబాదుకు తరలించామని గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ సభలో తెలియచేశారు. ఆ విషయంపై మాకు భేదాభిప్రాయం లేదు. ఈ దేశం పేదది, మన రాష్ట్రం కూడా పేద రాష్ట్రం. ఈ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పేదవాళ్ళకు ఉద్యోగావకాశాలు కల్పిస్తుందా? ముఖ్య మంత్రిగారు చెప్పాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు మన భారతదేశంలో చాలా మంది యింజినీర్లు విదేశాలలో పనిచేస్తూ, వారి ప్రతిభాపాటవాలను నిరూపిస్తూ, దేశ గౌరవాన్ని కాపాడుతూ, ఖ్యాతిని ఆర్జిస్తున్నారు. ఎంతోమంది కంప్యూటర్ యింజినీర్లు, డాక్టర్లు విదేశాలలో తమ తెలివితేటలతో భారతదేశానికి కీర్తిని సంపాదిస్తున్నారు.

ఈస్టు ఇండియా కంపెనీ వచ్చినప్పుడు ఆనాడు మన దేశం బానిసగా మారింది. యిప్పుడు మల్టీనేషనల్ కంపెనీలను ఆహ్వానించడం వల్ల అదే పద్ధతి ఏర్పడానికి అవకాశం వుంది. ఈ మైక్రోసాఫ్ట్ కంపెనీ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందా? పెత్తందారీ ఎవరికి వుంటుంది? అందులో మన రాష్ట్రానికి పెద్దందారీ ఉండేవిధంగా చూస్తారా లేదా స్పష్టంగా తెలియజేయాలి. కేవలం ధనార్జనకు పాటుపడే విధంగా ఉండకూడదు అది మనకు అనుకులంగా వుండే పరిస్థితి కావాలి. యిక్కడ వున్నటువంటి నిరుద్యోగ సమస్యను తొలగించే విధంగా వుండాలి. నానాటికి పెరిగిపోతున్న పోటీను తట్టుకునే విధంగా, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి గౌరవ ముఖ్యమంత్రి ఎటువంటి చర్యలు తీసుకున్నా అందులో తప్పేమీ లేదు. కేవలం విదేశీయులు ధనార్జన కోసమే వారు ప్రయత్నాలు చేస్తే మాత్రం ఆ విషయాన్ని మనం వ్యతిరేకించవలసివస్తుంది.

1.40 మ. Sri Asaduddin Owaisi:- Madam, the Micro Software Company has decided to set up its Software Development Centre in Hyderabad. I think that it is a gift and honour for the Hyderabad. I think that it is a gift and honour for the State of Andhra Pradesh. The Micro Software Company does not have any Software Development Plant anywhere in the World. This will be the second Centre in the whole of Universe. We indeed

derive pleasure if the Micro Software Company starts Software Development Centre. I wish to make a small proposal. As a layman I don't know whether it is feasible or not. We are observing that the Centres which are coming up in the private sector are charging very heavily and those who are rich are able to go and study the courses. If one goes there, he is charged Rs. 50,000/- or so. I request the State Government to start such centres with the recognition being given by the State Government by charging reasonable rates so that the students belonging to SC/ST/BCs and also Minorities will be benefitted. The students who have come out of these centres may be accommodated in the jobs in these institutions. It is a great honour to this State and thousands of youth will be given employment and therefore the State Government should take initiative in that direction. As there is no budget allotted for the same, there may be a lot of problems. I don't know how it is possible. It should be given its due priority. I am sure that the poor people will be benefitted if it is given a practical colour.

శ్రీ నారా చంద్రబాబునాయుడు:- నేను అందరికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రపంచంలో ఇంతకుముందు ఒవైసీగారు చెప్పినట్లుగా ఫస్టు టైము ఆపరేషన్సుకు మైక్రోసాఫ్ట్ వారు ఇక్కడికి వస్తున్నారు. ఇది చాలా ప్రెస్టీజియస్. మన ఆంధ్ర రాష్ట్రానికి గౌరవము. మీకు తెలవకపోతే, మీ పిల్లలను అడిగితే వారు చెబుతారు. దీని ఫ్యూచర్ చాలా బాగుంటుంది. మీరు సహకరించకపోతే కాంట్రవర్సీ చేయవచ్చు. అమెరికాలో ఇండియన్సుకు పాస్‌పోర్టులు లిబరల్‌గా ఇవ్వకుండా ఉంటే బిల్‌గేట్సు ఏమన్నారంటే కంప్యూటర్ కోర్సు యొక్క నా కంపెనీ హెడ్ క్వార్టర్సును ఇండియాలో పెడతానని అన్నారని పేపర్‌లో కూడా వచ్చింది. ఇలాంటి ఒకటి రెండు కంపెనీలు కనుక వస్తే ఇండియా బాగుపడుతుంది. దీనిని విమర్శించవద్దు.

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి:- అధ్యక్షా, సాఫ్ట్ వేర్ కంపెనీని హైదరాబాదులో ఎస్టాబ్లిష్ చేయాలని ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయం అందరం హర్షించవలసిన విషయం. కొంతమందికి టెక్నాలజీ గురించి అర్థం కావడం లేదు. ఇటీవల కొన్ని పత్రికలలో వ్రాశారు. ఫార్చ్యూన్ అనే పత్రికలో It is written "CM's initiatives are nothing short of revolutionary." బిజినెస్ వరల్డ్‌లో మనం 22వ స్థానం నుండి ఐదవ స్థానానికి వచ్చామని వ్రాశారు. గోల్డ్‌మెన్‌సాక్స్ writes:

"A.P. is the progresstive State with stable and strong Government." బయటివారు మన దగ్గర ఇన్వెస్టుమెంటు కోసం వస్తూ ఉంటే, హైటెక్ అంటే అవహేళనగా మాట్లాడే పద్ధతి బాగాలేదు. ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయం చాలా హర్షించదగ్గ విషయం.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- మేడమ్ స్పీకర్, అమెరికాలో మన రాష్ట్రం నుంచి సుమారు 46 శాతం పాపులేషన్ కంప్యూటర్‌కు సంబంధించినంతవరకు పనిచేస్తున్నారని ముఖ్య మంత్రిగారు ఇప్పుడే మనవిచేశారు. There is no dispute about that. మిగిలిన శాతం ఇండియా వాళ్ళు అమెరికాలో సెటిల్ అయ్యారని ఈ మధ్య ఒక స్టేట్‌మెంటు కూడ వచ్చింది. ఈ మధ్య ఆంధ్రప్రదేశ్‌లో హెచ్-1 వీసా మీద కొన్ని కంపెనీల వారు రెండు మూడు లక్షల రూపాయలు వసూలు చేసి, ట్రెయినింగు ఇచ్చి అమెరికాకు పంపించే ఏర్పాటు చేస్తున్నారు. చాలా కంప్లయింట్సు వస్తున్నాయి. The companies are telling: "We will pay for your services for two or three months only. You have no regular job here." This is the situation for the people who are going there. దీనిని కూడ దృష్టిలో పెట్టుకోవాలి. How many people they can employ? What is the total cost of the project? What is our share? అనేది కూడ మనం కొంత చూసుకోవాలి. దీని గురించి కూడ డిటెయిల్సు ఇస్తే బాగుంటుంది. We are not criticising anybody in this respect. If we are given the details, then we come out with our opinion because number of issues have been raised by various parties. అప్పట్లో ఈస్ట్ ఇండియా కంపెనీ వారు కూడ మామూలుగానే వచ్చారు. అందువల్ల వాటినన్నింటిని దృష్టి పెట్టుకొని నిర్ణయం తీసుకోవాలి. విదేశీయుల చేతుల్లోకి పోతున్నామేమోననే అభిప్రాయం సామాన్య ప్రజానీకంలో ఉంది. అన్నింటిని దృష్టిలో పెట్టుకుని ముందుకు పోవాలి. We will definitely appreciate the spirit of the Government in this regard.

శ్రీ పి. కేశవ్:- మేడమ్ స్పీకర్, ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయం ఆంధ్ర జాతికి, తెలుగుజాతికి పురస్కారంగా భావించవలసిన అవసరం ఉంది. యువకుడు, తెలివి గలవాడు ఈ శాసనసభకు వచ్చారు. వారికి ఈ సంస్థ యొక్క పరిమితి తెలుసు. ఇది ఒక మల్టీ నేషనల్ కంపెనీ. మన రాష్ట్రంలో కంప్యూటర్ రంగాన్ని విస్తరింపచేస్తున్నారు. శాసనసభ్యులు మాట్లాడుతూ కష్టించే వారి గురించి కూడా ఆలోచించాలని అన్నారు. డబ్బు ఉన్న వారు ఉన్నత రంగాలలోకి పోగలిగిన నాడు మనకు పోటీ తగ్గుతుంది. క్రింది స్థాయిలో వారికి విద్యా, ఉద్యోగావకాశాలు పెరిగే అవకాశం ఉంటుంది. కర్ణాటక ప్రభుత్వం వారు, సింగపూర్ వారు, రతన్‌టాటా కలిసి ఒక జాయింటు వెంచర్ ఐదు వేల కోట్ల రూపాయలతో ప్రాజెక్టు స్థాపించారు. ప్రపంచంలోని సిలికాన్ వాలీకి ధీటుగా బెంగుళూర్‌వాలీని తయారు చేస్తున్నారు. ఆ పథకాన్ని ప్రారంభించిన రతన్‌టాటాగారు కూడ

మొన్ననే ఒక స్టేట్‌మెంటు కూడ ఇచ్చారు. బెంగుళూరులో కట్టే దాని కంటే హైదరాబాదులో పెట్టబోయేది చాలా గొప్పదని కూడా అన్నారు. మనం ఎంత గొప్ప స్థాయికి దిగామో కూడా ఆలోచించాలి. గత ప్రభుత్వాలు కంప్యూటర్ గురించి ఆలోచించక పోయినా మన ముఖ్య మంత్రిగారు రెండు, మూడు సంవత్సరాలలోనే ఇంత గొప్ప స్థాయికి తీసుకువచ్చారు. మన పెద్దలకు అక్షరాస్యత లేని వారికి అక్షరాస్యతా ప్రోగ్రామ్ ద్వారా ఏ విధంగా నేర్పుకుంటున్నామో అదేవిధంగా కంప్యూటర్ రంగంలో సరైన ప్రాధాన్యం ఇవ్వకపోతే అక్షరాస్యతా ప్రోగ్రామ్‌లాగానే పెట్టవలసిన అవసరం వచ్చే పరిస్థితి ఉంది. ముఖ్యమంత్రిగారు ఎంతో తెలివైన నిర్ణయం తీసుకున్నారు. దీనిని అందరూ హర్షించాలి.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి):– మేడమ్ స్పీకర్, ఒక ప్రధానమైన నిర్ణయం గురించి ముఖ్యమంత్రిగారు సభలో చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా నేను అందరికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ మధ్యకాలంలో నేను అమెరికా వెళ్లాను. అక్కడ న్యూయార్కు, న్యూజెర్సీ, లాస్‌ఏంజిల్సు, శాన్‌ఫ్రాన్సిస్కో మొదలైన చోట్ల ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మన భారతీయులందరూ హర్షించడం జరిగింది. ఈ టెక్నాలజీ సర్వీసు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అందరూ హర్షించారు. ఎంతో మంది యువకులు ఏమన్నారంటే మాకు అక్కడ ఉద్యోగావకశాలు లేక ఇక్కడకు (అమెరికాకు) వచ్చామని, ఇక్కడే స్థిరపడుతున్నామని, కొంతకాలం అయ్యాక వెనుకకు వెళ్లలేని పరిస్థితి ఉందని అన్నారు. మా పిల్లలు కూడ ఇక్కడే ఉండే పరిస్థితి ఉందని అన్నారు. హైదరాబాదులో కనుక ఉన్నట్లయితే మన వాళ్ళు అంతా అక్కడే ఉండే పరిస్థితి వస్తుంది అని వాళ్ళు అన్నారు.

1.50 మ. ఈ పరిస్థితులలో మైక్రోసాఫ్ట్‌వేర్‌కు సంబంధించి ప్రపంచంలో – అమెరికాలోగాని బయటగాని అత్యధిక మార్కెట్‌ను సాధించుకొన్న కంపెనీవారు ఇక్కడికి వస్తే వారిని ప్రోత్సహించాలి. కంప్యూటర్‌లో అభ్యర్థులకు ట్రయినింగ్ ఇవ్వవలసిన అవసరం ఉంది. అభ్యర్థులంటే కేవలం ఇంజనీరింగ్ కాలేజీలో కంప్యూటర్ ఇంజనీరింగ్ కోర్సు పూర్తి చేసిన వారే కాదు, గ్రాడ్యుయేషన్ చేసిన వారికి కూడా పి.జి. లెవల్లో గాని లేక సాఫ్ట్‌వేర్ డెవలప్ మెంట్‌లో గాని వారికి ట్రయినింగ్ ఇస్తే ఎంతో మందికి అవకాశం వస్తుంది. మన రాష్ట్రంలో డిగ్రీలు తీసుకొని ఎంతో మంది ఖాళీగా వుంటున్నారు. వారంతా ఏం చేయాలో తెలియని పరిస్థితిలో ఉన్నారు. మిత్రులు చెప్పారు, ఇక్కడ కొన్ని కంపెనీలు వచ్చాయి, ట్రయినింగ్ ఇస్తామని లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు, దానివల్ల అభ్యర్థులు నష్టపోతున్నారని చెప్పారు. అలాంటి వాటిని పరిగణనలోకి తీసుకోవాలి, వాటిపై చర్య తీసుకోవాలి. అయితే ఇక్కడికి మంచి కంపెనీలు వచ్చి ట్రయినింగ్ ఇవ్వడమే కాకుండా అభ్యర్థులకు ప్లేస్‌మెంట్ కూడా ఇస్తున్నారు. మైక్రో సాఫ్ట్‌వేర్‌లాంటి కంపెనీ సాఫ్ట్‌వేర్‌ను డెవలప్‌చేసి ఇక్కడినుంచి గనక ఎక్స్‌పోర్ట్ చేయగలిగితే కోట్లాది రూపాయల విదేశీ మారక ద్రవ్యం లభించి అందులో వాటాగా రాష్ట్ర ప్రభుత్వానికి కూడా కొంత లభించే అవకాశం వుంది. అందువల్ల బయటి దేశాల నుంచి, బయటి రాష్ట్రాలనుంచి ఇక్కడికి ఏమైనా కంపెనీలు వస్తే మన్నం ఇక్కడ వివాదాలను సృష్టించే మాత్రం మరొక తెలుగుగంగ మాదిరిగా

అయ్యే ప్రమాదం ఉందని మనవిచేస్తున్నాను. మన వ్యవహారం వల్ల తెలుగుగంగ ఆంధ్ర రాష్ట్రానికి సమస్యగా పరిణమించి నష్టపోయాం. ఇకముందు అలా కాకుండా ఇలాంటి కంపెనీలు ఇక్కడికి వచ్చేటప్పుడు మనం వివాదాలను సృష్టిస్తే ఇలాంటి గొడవలు మనకెందుకు అని వారు రాకుండాపోయే ప్రమాదం వుంది కాబట్టి అలా కాకుండా చూసి, వారికి మనం కొన్ని రాయితీలను కల్పించవలసిన అవసరం కూడా ఉంది. అందువల్ల ఈ విషయంలో అనవసర అపోహలు లేకుండా మనం మద్దతు ఇస్తే విజయవంతం అవుతుంది. ముఖ్యంగా ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు చేసిన కృషికి వారిని అభినందన తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మేడం స్పీకర్, నాగేశ్వరరావుగారు, జక్కా వెంకయ్యగారు, ఓవైసీగారు, కేశవ్‌గారు, చంద్రశేఖర్‌రెడ్డిగారు, బుచ్చయ్య చౌదరిగారు, వెంకటరెడ్డిగారు - వీరంతా చెప్పారు. ఇంతకు ముందు ఓవైసీగారు చెప్పినప్పుడు నేను క్లారిఫై చేశాను. ఈ రోజు మన ఇన్వెస్ట్‌మెంట్ లేకుండా ఇలాంటి కంపెనీలు వస్తే మనకు ఇక్కడ ఎంప్లాయ్‌మెంట్‌గాని, కొంత టెక్నాలజీగాని వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇదివరలో మనం చూశాం, ఏ తల్లిదండ్రులైనా తమ పిల్లవాడు డాక్టరో, ఇంజినీరో కావాలని కోరుకొనే వారు. అదేమాదిరిగా ఈ రోజు ఏ తల్లిదండ్రులైనాసరే తమ పిల్లాడు కంప్యూటర్ ఇంజనీర్ అవుతే బాగా ఆదాయం వస్తుంది, బాగా బ్రతుకుతాడు అనే పరిస్థితి వచ్చింది. ఇటీజ్ ఎ ఫ్యాక్ట్. అందువల్ల ఇంజనీరింగ్ కాలేజీలలో చూస్తే కంప్యూటర్ కోర్సులకే విపరీతమైన డిమాండ్ ఉంది. అయితే వెంకటరెడ్డిగారు చెప్పినట్లు ఎక్కడైతే మంచి డెవలప్‌మెంట్ అవుతుందో అక్కడ కొన్ని సమస్యలు కూడా వస్తాయి. ఒకటి, రెండు చెడ్డ కంపెనీల విషయం కూడా నా దృష్టికి వచ్చింది. నేను ఇమిడియట్‌గా ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ సెక్రటరీని ఎలర్ట్ చేశాను. ఈ రోజు భారతదేశంలోనే ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీకి ఒక సెక్రటరీని నియమించాం. అందువల్ల సెక్రటరీ కూడా వర్కవుట్ చేస్తున్నారు. రూల్స్ కూడా ఇంతవరకు తయారుచేయలేదు. అది చేయవలసి వుంది. ఎందుకంటే ఈనాడు హైదరాబాదులోని రెండు రిజిస్ట్రేషన్ ఆఫీసులు కంప్యూటర్‌తో పని చేస్తున్నాయి. గతంలో ఒక డాక్యుమెంట్‌ను రిజిస్ట్రేషన్ చేస్తే ఏడవ రోజున ఆ డాక్యుమెంట్‌ను ఇచ్చేవారు. ఇప్పుడు అలా కాకుండా ఒక గంట లోపల ఇచ్చే పరిస్థితి వుండి. రామస్వామిగారు కూడా వచ్చి చూశారు, వారి నియోజకవర్గంలోనే రిజిస్ట్రేషన్ ఆఫీసు వుంది. హాఫెన్ అవర్ నుంచి వన్ అవర్‌లో రిజిస్ట్రేషన్ చేసి ఇస్తున్నారు. అందువల్ల రాష్ట్రంలోని దాదాపు 212 ఆఫీసులను 15 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఆరు నెలల లోపల కంప్యూటరైజ్ చేస్తున్నాం. అదేవిధంగా ఈనాడు ఎం.ఆర్.ఓ. ఆఫీసులకు కాస్ట్ సర్టిఫికేట్ కొరకుగాని, నేటివిటీ సర్టిఫికేట్ కొరకుగానీ, ఇన్‌కం సర్టిఫికేట్ కొరకుగానీ, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికేట్ కోసం గాని పోతే ఎంత డబ్బు తీసుకొంటున్నారో, ఏ విధమైన పద్ధతులను అవలంభిస్తున్నారో చూస్తున్నాం. అలాకకాకండా కంప్యూటరైజ్ చేస్తే కామన్‌మన్ అప్లికేషన్ పెట్టి ఏ సర్టిఫికేట్ అడిగినా ఐదు నిమిషాలలో ఇచ్చేటట్లు చేస్తున్నాం.

నేను చాలా విషయాలు ఆలోచించుకొనే ముందుకుపోతున్నాను కాబట్టి చాలా మంది బయటి నుంచి ఇక్కడికి రావడానికి ముందుకు వచ్చారు. ఇది నేను చెప్పడం కాదు, రతన్ టాటా ఒక ఎగ్జాంపుల్. ఆయన ఇటీవల బెంగుళూరులో ఏం చెప్పారో మీకు తెలుసు. ఆయన కంపెనీకి చెందిన కాంప్లెక్స్‌ను బెంగుళూరులో కడితే 30 పర్సెంటే ఆక్యుపెన్సీ వచ్చింది. అక్కడ 30 పర్సెంటే ఆక్యుపెన్సీ వచ్చింది, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కేపిటల్‌గా హైదరాబాదు మారిపోయింది, అందరూ అక్కడికి వెళ్ళిపోతున్నారు, ఇంక్లూడింగ్ బిల్‌గేట్ కూడా అక్కడికి పోతున్నారు కాబట్టి బెంగుళూరుకు ఎవరూ రావడంలేదు అన్నారు. ఆయన ఎగ్జాక్ట్‌గా ఏమన్నారంటే "వాటీజ్ దేర్ టు కం టు బెంగుళూర్" అని మాట్లాడే పరిస్థితికి వచ్చారు. కాబట్టి మంచి హృదయంతో ఆలోచించుకొమ్మని మిమ్మల్ని కోరుతున్నాను. ఇక ఇతర అభివృద్ధి కార్యక్రమాల గురించి మనం బడ్జెట్ సమయంలో డిస్కస్ చేసుకొంటున్నాం, అర్బైజాన్స్ గురించి, ఇతర అనేక అంశాల గురించి మాట్లాడుకొంటున్నాం. ఇరిగేషన్, ఇతర శాఖలకు సంబంధించి మనం ఏ విధంగా రీ ఎడ్జస్ట్‌మెంట్ చేసుకోవచ్చో ఆ విధంగా చేసుకోవచ్చు. వాటి గురించి మాట్లాడుకొనే అవకాశాలు ఉన్నాయి. ఇక ఓవైసీగారు మాట్లాడినప్పుడు ఇక్కడ ఒక సెంటర్‌ను ఏర్పాటు చేసి స్టేట్ గవర్నమెంట్ కొంత ఫైనాన్స్ ఇస్తే బాగుంటుందన్నారు. అన్ని పాసిబిలిటీస్‌ను ఎగ్జామిన్ చేస్తున్నాం. ఒక్క హైదరాబాదే కాదు, ఆంధ్రప్రదేశ్ మొత్తం లేటెస్ట్ టెక్నాలజీతో ముందుకు పోవడానికి ఎన్ని చర్యలు తీసుకోవాలో అన్ని చర్యలు తీసుకొంటామని మీకు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరు కూడా ఇది మన రాష్ట్రానికి రావాలని మనస్ఫూర్తిగా సహకరించాలని, ఇది రాష్ట్రానికి శుభ పరిణామమని తెలియజేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

ఛైర్‌పర్సన్:— సభను రేపు ఉదయం 9.00 గంటలకు వాయిదా వేస్తున్నాను.

(తిరిగి బుధవారం, 25.3.1998 న ఉదయం 9.00 గంటలకు సమావేశమవుటకుగాను సభ మధ్యాహ్నం 1.55కు వాయిదా పడింది)

---

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."